సంపుటి 5, సంచిక 12

డిసెంబరు 16-31, 2024

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



# ప్రతి పిలుపు ప్రజా ఉద్యమమై

దశాబ్ది కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ప్రతి పిలుపు దేశ ప్రజల దృష్టిని ఆకర్షించడంతో పాటు విప్లవాత్మక మార్పుల దిశగా చోదక శక్తిగా పని చేశాయి.



# వికసిత్ భారత్ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకం

**''మన్ కీ బాత్'' అంటే దేశంలో సమస్యల పరిష్కారానికి చేపడుతున్న సంఘటిత కృషి గురించి మాట్లాడటం; దేశం సాధించిన విజయాలు, ప్రజాబలం, యువత కలలు, పౌరుల ఆకాంక్షల ప్రస్తావన. ప్రతీ నెలా ఆకాశవాణిలో ప్రసారం అయ్యే ఈ ''మన్ కీ బాత్'' కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రధాని ప్రత్యక్షంగా మాట్లాడుతూ ఉంటారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకం గనుక ''మన్ కీ బాత్'' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సమాజం కోసం నిస్వార్థంగా పని చేస్తున్న యువత సాధించిన విజయాల గురించి తరచు ప్రస్తావిస్తూ ఉంటారు. 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రధానాంశాలు ఇక్కడ ఇస్తున్నాం.**

- **ఎన్‌సిసి పటిష్టత:** ఎన్‌సిసి గురించిన ప్రస్తావన వచ్చినప్పుడల్లా మనకి పాఠశాల, కళాశాల రోజులు గుర్తుకువస్తూ ఉంటాయి. నేను స్వయంగా ఎన్‌సిసి క్యాడెట్‌ని. ఎన్‌సిసిని పటిష్టం చేయడానికి నేడు దేశవ్యాప్తంగా నిరంతర కృషి జరుగుతోంది. 2014 నాటికి దేశంలో ఎన్‌సిసితో అనుబంధం కలిగిన యువత 14 లక్షల మంది ఉంటే నేడు వారి సంఖ్య 20 లక్షలు దాటింది.

- **యువత ఆలోచనలతో మహా కుంభ్:** వచ్చే ఏడాది స్వామి వివేకానంద 162వ జయంతి. ఈ సారి ఆ వేడుకను అత్యంత ప్రత్యేకంగా నిర్వహించుకోబోతున్నాం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జనవరి 11-12 తేదీల్లో యువత ఆలోచనలతో మహా కుంభ్ నిర్వహిస్తున్నాం. దీనికి "వికసిత్ భారత్ యువ నాయకుల చర్చా వేదిక" అని నామకరణం చేయడం జరిగింది. మన దేశానికి చెందిన కోట్లాది మంది యువత ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

- **రాజకీయాల్లోకి యువతరం:** కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా లేదా కుటుంబం యావత్తుకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని యువతను రాజకీయాల్లో చేరాల్సిందిగా నేను కోరుతున్నాను. అలాంటి యువత లక్ష మందితో అనుసంధానమై వారిని రాజకీయాల్లోకి ఆహ్వానించడం కోసం దేశంలో అనేక ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. "వికసిత్ భారత్ యువ నాయకుల చర్చా వేదిక" కూడా ఆ ప్రయత్నాల్లో ఒకటి.

- **డిజిటల్ విప్లవం:** ఇప్పుడు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పొందే విధానం అత్యంత సరళంగా మారింది. వయో వృద్ధులు లైఫ్ సర్టిఫికెట్ కోసం బ్యాంకుకు వెళ్లాల్సిన పని లేదు. ఇలాంటి వినూత్న ప్రయత్నాలతో నేడు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు పొందుతున్న వారి సంఖ్య 80 లక్షలు దాటింది. వారిలో 2 లక్షల మందికి పైగా 80 సంవత్సరాల వయసు పైబడిన వారున్నారు. అనేక నగరాల్లో వయోవృద్ధులను డిజిటల్ విప్లవంలో భాగస్వాములను చేయడానికి యువత ముందుకు వస్తున్నారు.

- **ప్రకృత్ అరివాగం:** పుస్తకాలు మనిషికి మంచి స్నేహితులు అని చెబుతూ ఉంటారు. ఈ స్నేహాన్ని బలపరచుకోవడానికి గ్రంథాలయాన్ని మించిన ప్రదేశం ఏముంటుంది? బాలల కోసం ఏర్పాటు చేసిన అలాంటి గ్రంథాలయం సృజనాత్మకత, అభ్యాస కేంద్రంగా మారింది. అదే ప్రకృత్ అరివాగం.

- **అద్భుతమైన గ్రంథాలయాలు:** ఫుడ్ ఫర్ థాట్ ఫౌండేషన్ కూడా హైదరాబాద్‌లో అలాంటి ఎన్నో అద్భుతమైన గ్రంథాలయాలు ఏర్పాటు చేసింది. వీలైనన్ని ఎక్కువ అంశాలపై చక్కని సమాచారంతో కూడి పుస్తకాలు చదువుకునేందుకు బాలలకు అందుబాటులో ఉంచాలన్నది వారి ఆకాంక్ష, ప్రయత్నం. బిహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చెందిన నమూనా గ్రంథాలయం గురించి అనేక నగరాల్లో మాట్లాడుకుంటూ ఉంటారు.

- **'మినీ ఇండియా' :** భారతదేశానికి వేలాది కిలోమీటర్ల దూరంలో గయానాలో "మినీ ఇండియా" వెలిసింది. సుమారు 180 సంవత్సరాల క్రితం భారతదేశం నుంచి ప్రజలను గయానాకు తీసుకెళ్లారు. నేడు భారతీయ సంతతికి చెందిన ప్రజలు గయానాలో రాజకీయాలు, వ్యాపారం, విద్య, సాంస్కృతిక రంగాలన్నింటిలోనూ నాయకత్వ స్థానాల్లో ఉన్నారు.

- **అతి భారీ మ్యూజియం:** లోథాల్‌లో అతి పెద్దదైన మ్యూజియం నిర్మిస్తున్నారు. దీనికి తోడు మీకు ఏదైనా రాత ప్రతి గురించి గానీ, చారిత్రక పత్రం గురించి గానీ, చేతిరాతతో ఉన్న ఏ ఇతర కాపీ గురించి గానీ తెలిసి ఉన్నట్లయితే నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా సహకారంతో దాన్ని సంరక్షించవచ్చు.

- **ఏక్ పేడ్ మా కే నామ్:** కొద్ది నెలల క్రితం మేం "ఏక్ పేడ్ మా కే నామ్" ('అమ్మ పేరిట ఒక మొక్క') అనే ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించాం. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ఎంతో ఉత్సాహంతో భారీ సంఖ్యలో ఈ ప్రచారోద్యమంలో పాల్గొన్నారు. ఈ ప్రచారోద్యమం 100 కోట్ల మొక్కలు నాటిన మైలురాయి దాటిందని తెలియచేయడానికి నేనెంతో సంతోషిస్తున్నాను.

- **సమాజానికి పిచ్చుకల సేవ:** పిచ్చుకలను తమిళ, మలయాళ భాషల్లో కురువి అని, తెలుగులో పిచ్చుక అని, కన్నడంలో గుబ్బి అని వ్యవహరిస్తారు. పిచ్చుకలను గురించిన కథలు ప్రతీ భాష, సంస్కృతిలోనూ చెప్పారు. జీవవైవిధ్య పరిరక్షణలో పిచ్చుకలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ అందమైన పక్షిని సంరక్షించి మళ్లీ వెలుగులోకి తెచ్చే ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయి.

'మన్ కీ బాత్' కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 5, సంచిక 12 | డిసెంబర్ 16-31,2024

**సంపాదకులు**
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

**సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్**
సంతోష్ కుమార్

**సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్**
పవన్ కుమార్

**అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్**
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

**లాంగ్వేజ్ ఎడిటర్లు**
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

**సీనియర్ డిజైనర్**
ఫూల్ చంద్ తివారి
రాజీవ్ భార్గవ

**డిజైనర్స్**
అభయ్ గుప్తా
ఫిరోజ్ అహ్మద్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింద లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింద లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

# లోపలి పేజీల్లో

## ప్రతి పిలుపు ప్రజా ఉద్యమమై...

సంవత్సరాంతపు సమీక్ష-2024



**ముఖపత్ర కథనం**

విధానాలు కావచ్చు లేదా పథకాలు కావచ్చు లేదా ప్రజా భాగస్వామ్యం కావచ్చు గత దశాబ్ది కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఇలాంటి ఎన్నో ప్రేరణాత్మక పిలుపులు, ప్రచారోద్యమాలు చూసింది. ఈ పిలుపులు జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించడమే కాదు, ప్రజా ఉద్యమాల రూపం కూడా తీసుకున్నాయి. 2024 సంవత్సరం ముగింపు దశకి వచ్చింది. కానీ, 2014 సంవత్సరంలో ప్రారంభమైన అభివృద్ధి ప్రయాణంలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మనం గత 10 సంవత్సరాల కాలంలో ప్రజా ఉద్యమాలుగా మారిన 10 పిలుపుల గురించి తెలుసుకుందాం. | 10-30

**రాజ్యాంగ దినోత్సవం:**
**వర్తమానానికి, భవిష్యత్తుకి మార్గదర్శి మన రాజ్యాంగం**



గత 10 సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, రాజ్యాంగబద్ధత పునరుద్ధరణతో రాజ్యాంగ దినోత్సవం ఒక ప్రజావేడుకగా మారింది. | 6-9


**సంక్షిప్త సమాచారం** | 4-5

**ప్రపంచ సహకారతకు సరికొత్త శక్తిని అందిస్తున్న సహకార రంగం**
ఐసిఏ అంతర్జాతీయ సహకార సమావేశాన్ని ప్రారంభించిన ప్రధాని | 31-33

**అసాధారణ ఆకాంక్షల నిలయం నేటి భారతం**
హెచ్‌టి లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని ప్రసంగం | 34-35

**భారత్-జర్మనీ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం**
జర్మనీలో జరిగిన న్యూస్9 గ్లోబల్ సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ | 36-37

**కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు**
రైల్వే, విద్యుత్తు ప్రాజెక్టులకు, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి మంత్రిమండలి ఆమోదం | 38-39

**ఒడిశా పర్వ్: 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తి శక్తిమంతం**
పైకా క్రాంతిపై స్మారక తపాలా స్టాంపును, నాణేన్ని విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ | 42-43

**ప్రత్యేక కథనం: భవిష్యత్ ప్రపంచ విప్లవానికి భారత 'జిసిసి'ల సారథ్యం యాదృచ్ఛికం కాదు.**
అది సమర్థ వ్యూహంతో దక్కిన విస్తృత ఫలితం. | 44-47

**వ్యక్తిత్వం-జమునా తుడు**
కలప మాఫియా, నక్సలైట్లపై పోరాటానికి నాయకత్వం | 52


**బోడోలాండ్ తొలి ఐక్యతా మహోత్సవం:**
**కొత్త భవిష్యత్ రచన**




అస్సాం సహా మొత్తం ఈశాన్య ప్రాంతాన్ని దౌర్జన్యకాండ, దిగ్బంధ రహితంగా మార్చేందుకు, సాయుధ తిరుగుబాటుదార్లను ప్రధాన జీవన స్రవంతిలోకి తెచ్చేందుకు సుమారు 12 శాంతి ఒప్పందాలపై కేంద్ర ప్రభుత్వం సంతకాలు చేసింది. | 40-41




**జి-20: ఆకలి, పేదరిక వ్యతిరేకంగా ప్రపంచ కూటమి**

ఐదు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ బ్రెజిల్‌లో జరిగిన జి-20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు నైజీరియా, గయానా దేశాలు సందర్శించారు. | 48-51


**Published & Printed By:** Yogesh Kumar Baweja, Director General, on behalf of Central Bureau Of Communication.
**Printed At:** Kaveri Print Process Pvt. Ltd. A-104, Sec-65, Noida-201301 U.P.
**Communication Address:** Room No–316, National Media Centre, Raisina Road, New Delhi-110001.
**e-mail:** response-nis@pib.gov.in, **RNI No.:** DELTEL/2020/78829

## సంపాదకీయం..

# 2024 'వికసిత్ భారత్' సంకల్పానికి పునాది

నమస్కారం,

ఈ అమృతకాల దశాబ్ది పలు ప్రతికూలతల నడుమ కూడా మన మార్గంలో వెలుగులు విరజిమ్ముతోంది. వాస్తవిక దృక్పథంలో లక్ష్యంపై గురితో ముందుకు సాగుతోంది. సంవత్సరాంతంలో దాని ప్రభావాన్ని సమీక్షించడం సంకల్పం తీసుకున్న నాటి స్థితికి సమానమే అనడంలో సందేహం లేదు. 2014 సంవత్సరంలో దేశం ఒక సంకల్పం తీసుకుంది; 2024వ సంవత్సరం ముగింపు అమృతయాత్రకు పునాదిగా మారుతోంది. భారతదేశం శతాబ్దాల పోరాటాలను ఎదుర్కొంటూనే శూన్యం నుంచి శిఖర స్థాయికి చేరగల అంతులేని అవకాశాలు సృష్టించుకుంది. 21వ శతాబ్ది భారతదేశం ఇప్పుడు 'వికసిత్ భారత్'గా ఆవిర్భవించే దిశగా అడుగులు వేస్తోంది. 2024 సంవత్సరం దానికి బలమైన పునాదిగా మారింది.

గడిచిపోయిన దశాబ్ది అలాంటి ఎన్నో విజయాలకు ఆలవాలమై దేశంలోను, ప్రపంచంలోనూ కూడా భారతదేశం పట్ల గౌరవం ఇనుమడింపచేసింది. గత 10 సంవత్సరాలుగా భారతదేశం ప్రగతిశీలత, సమ్మిళిత, స్వయం-సమృద్ధ అభివృద్ధి విజన్‌తో ఇతరులకు ఒక అనుసరణీయమైన ఉదాహరణగా మారింది. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్", మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్ అభియాన్, డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ప్రధాని నరేంద్ర మోదీ భారత పరివర్తనకు, పౌరుల సాధికారతకు ఒక స్పష్టమైన బాట వేశారు.

ఆయన చేసిన ప్రకటనలన్నీ దేశాభివృద్ధికి మేల్కొలుపుగానే కాకుండా ప్రజా ఉద్యమాలుగా మారాయి. పౌరులకు ఆయన ఇచ్చిన పిలుపులు వారిని ఐక్యం చేయడమే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా సానుకూల ప్రభావం సృష్టించాయి. గత దశాబ్ది కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపులు ఏ విధంగా ప్రజా ఉద్యమాలుగా మారాయన్నదే ఈ సంవత్సరాంతపు సమీక్షా సంచికలో మా ముఖపత్ర కథనంగా వస్తోంది.

పద్మశ్రీ అవార్డు గ్రహీత జమునా తుడు స్ఫూర్తిదాయకమైన కథ గురించి వ్యక్తిత్వ విభాగంలోను; రాజ్యాంగ దినోత్సవం, తొలి బోడో మహోత్సవం, జర్మనీలో న్యూస్ 9 గ్లోబల్ సదస్సు, డిసెంబరు 16-20 తేదీల మధ్యన ప్రధాని నరేంద్ర మోదీ బ్రెజిల్‌లో జి-20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు జరిపిన విదేశీ పర్యటన వివరాల కథనాలన్నీ ఈ సంచికలో చదవండి.

ఒడిశా పర్వ్, ప్రపంచ సహకార సదస్సు 2024, ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న ఇతర కార్యక్రమాలకు సంబంధించిన కథనాలు ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు. వీటితో పాటుగా కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు, కవర్ పేజీ లోపలి భాగంలో 'మన్ కీ బాత్', వెనుక కవర్ పేజీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందుకున్న అంతర్జాతీయ అవార్డుల కథనం ఈ సంచికలోని ఇతర ప్రత్యేక కథనాలు.

మీ అమూల్యమైన సలహాలు అందిస్తూ ఉండండి.

(ధీరేంద్ర ఓఝా)

హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ డౌన్ లోడ్ చేసుకోండి.
https://newindiasamachar.pib.gov.in/

# మెయిల్ బాక్స్




## పౌరులు, ప్రభుత్వం మధ్య వారధి న్యూ ఇండియా సమాచార్ పత్రిక

న్యూ ఇండియా సమాచార్ పత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య చక్కని వారధి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, వాటి ప్రభావంపై ఈ పత్రిక ద్వారా మనం చక్కని అవగాహన ఏర్పరచుకోవచ్చు.

**prasadpagadala631@gmail.com**

## నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదువుతాను

న్యూ ఇండియా  సమాచార్ పత్రికను నేను క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను. దేశంలో చోటు చేసుకుంటున్న వివిధ కార్యకలాపాల వివరాలు ఈ పత్రిక ద్వారా నా కుటుంబ సభ్యులందరూ తెలుసుకోగలుగుతున్నారు. విభిన్న  రాష్ట్రాల్లో మాట్లాడే భాషలకు సంబంధించిన ఈ పత్రిక ప్రతులను ప్రతీ నెలా ప్రతీ పాఠశాలకు పంపాలి. అలాగే భారతీయ సైనిక దళం, పారామిలిటరీ దళాల శిక్షణ కేంద్రాలకు కూడా ఈ పత్రిక ప్రతులను పంపాలి. దీనివల్ల మన సైనికులు సైతం దేశం ఎంత వేగంగా పురోగమిస్తోందో తెలుసుకోగలుగుతారు.

**subhashzingade@gmail.com**

## న్యూ ఇండియా సమాచార్ పత్రిక అద్భుతం, ప్రత్యేకం

ఈ పత్రిక అద్భుతం, ప్రత్యేకమైనదిగా నేను పిలుస్తాను. సమకాలీన సమస్యలన్నింటి గురించి తేలిగ్గా తెలుసుకునేందుకు మనకి వీలు కల్పించే ప్రత్యేక పత్రిక ఇది. ఎడిటోరియల్ బృందం అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

**sanjaykaswan68@gmail.com**

## కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉపయోగకరమైన సమాచారం అందిస్తున్న పత్రిక

న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదివే అవకాశం ఇటీవల నాకు కలిగింది. కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలకు చెందిన ఎంతో ఉపయోగకరమైన సమాచారం ఈ పత్రిక అందిస్తోంది. పోటీ పరీక్షలకు తయారయ్యే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరం. ఈ పత్రికను ఎంతో చక్కగా డిజైన్  చేస్తున్నారు. సాహిత్యాన్ని, వాస్తవాలను ఏకకాలంలో ఏ విధంగా ప్రజలకు వివరించవచ్చునేది న్యూ ఇండియా సమాచార్ పత్రిక సంచికల ద్వారా నేర్చుకోవచ్చు.
ఎస్.శరవణన్

**svpsaravanan@gmail.com**

## న్యూ ఇండియా సమాచార్‌లో విలువైన, తాజా సమాచారం లభ్యం

న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదివే అవకాశం ఇటీవల నాకు లభించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశానికి చెందిన విలువైన, అత్యంత తాజా సమాచారం ఈ పత్రిక ద్వారా అందుతోంది. నా దేశానికి చెందిన భవిష్యత్ ప్రణాళికలు, సామాజికాభివృద్ధి పథకాల గురించి నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదవడం ద్వారా మాత్రమే అది సాధ్యం.

**mkoteswarar@gmail.com**


ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్-316, నేషనల్ మీడియా సెంటర్, రైసీనా రోడ్, న్యూఢిల్లీ - 110001
e-Mail: response-nis@pib.gov.in


ఆల్ ఇండియా రేడియోలో న్యూ ఇండియా సమాచార్ వినడానికి ఈ QR కోడ్‌ని స్కాన్ చేయండి

# గత ఏడాది70 శాతం తగ్గిన రైలు ప్రమాదాలు



భారతీయ రైల్వేలో భద్రతకు అగ్రప్రాధాన్యం ఇస్తున్నారు. టెక్నాలజీ నుంచి ఇతర చర్యల వరకు ఏ పని జరిగినా అన్నింటిలోనూ భద్రతకే అగ్రప్రాధాన్యం ఇచ్చారు. ఫలితంగా గత 10 సంవత్సరాల కాలంలో రైలు ప్రమాదాల సంఖ్య 70 శాతం మేరకు తగ్గింది. 2014-15 సంవత్సరంలో 135 రైలు ప్రమాదాలు జరగ్గా 2023-24లో వాటి సంఖ్య 40కి తగ్గింది. ట్రాక్ లోపాలు, లోకో/కోచ్ లోపాలు, పరికరాల వైఫల్యం, మానవ తప్పిదాలు ప్రమాదాలన్నింటికీ స్థూల కారణంగా గుర్తించారు. 2004-14 సంవత్సరాల మధ్య కాలంలో 1711 రైలు ప్రమాదాలు జరిగాయి. అంటే ఏడాదికి సగటున 171 ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. 2014-24 మధ్య కాలానికి అవి 678 (సగటున ఏడాదికి 68) తగ్గాయి.




## "బాల వివాహ ముక్త్ భారత్'' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ




కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ "బాల వివాహ్ ముక్త్ భారత్" పేరిట జాతీయ స్థాయి ప్రచారోద్యమం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాల దురాచారాన్ని నిర్మూలించడం, బాలికల సాధికారత దిశగా ఒక ముందడుగు వేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ ప్రచారోద్యమంలో భాగంగా "బాల వివాహ్ ముక్త్ భారత్" పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. పౌరులు తమ దృష్టికి వచ్చిన బాల్య వివాహాల సంఘటనలు ఫిర్యాదు చేయడానికి, దేశవ్యాప్తంగా పని చేస్తున్న బాల్య వివాహ నిషేధ అధికారుల (సిఎంపిఓ) సమాచారం అందుకునేందుకు సహాయపడే ఆన్‌లైన్ వేదిక ఇది. పౌరుల సాధికారత, బాల్య వివాహ నిషేధ చట్టం-2006 అమలు దిశలో ఇది ఒక ముందడుగు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా గత ఏడాది దేశంలో ఒక లక్షకు పైగా బాల్య వివాహాలను నిలువరించగలిగారు. ప్రపంచ స్థాయిలో బాల్య వివాహాల సంఖ్య తగ్గుదల రేటులో భారతదేశం వాటాపరంగా కూడా ఒక కొత్త రికార్డు నమోదయింది.

## దేశంలో పెరిగిన పులుల సంతతి

దేశంలో పులుల సంఖ్య పెరిగిందని అఖిల భారత పులుల అంచనా సర్వే 2022లో తేలింది. అప్పటికి దేశంలో పులుల సంఖ్య 3,682 ఉన్నట్టు అంచనా వేశారు. అంతకు ముందు 2018 సర్వే ప్రకారం పులుల సంఖ్య 2,967 కాగా 2014 నాటికి 2,226. దేశంలో పులుల సంఖ్య ఏటా ఆరు శాతం పెరుగుతున్నట్టు ఆ సర్వేలో తేలింది. పులుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా పులుల జనాభా పెరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని గురు ఘాసీదాస్ తమోర్ పింగ్లాను 56వ పులుల సంరక్షణా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ గురు ఘాసీదాస్-తమోర్ పింగ్లా 2829 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.



# ఐఎమ్ఎస్-బిహెచ్‌యు, విద్యా మంత్రిత్వ శాఖతో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒప్పందం




బిహెచ్‌యులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు (ఐఎమ్ఎస్) మెరుగ్గా నిధులు, సాంకేతిక మద్దతు అందించడం లక్ష్యంగా బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖల మధ్య త్రైపాక్షిక అవగాహనా ఒప్పందం కుదిరింది. ఆరోగ్య సంరక్షణ, విద్య, పరిశోధన రంగాల భవిష్యత్తును పునర్ నిర్వచించే దిశలో ఈ సహకారం ఒక విశేషమైన ముందడుగు. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్‌వై) కింద కొత్తగా ఏర్పాటవుతున్న అఖిల భారత వైద్య శాస్త్ర అధ్యయనాల సంస్థలకు (ఎయిమ్స్) నిధులందిస్తున్న తరహాలోనే ఐఎమ్ఎస్, బిహెచ్‌యుకు కూడా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గ్రాంట్-ఇన్-ఎయిడ్ అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. దీనివల్ల ఆ ప్రాంతంలోని ప్రజలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక ద్వితీయ, అత్యున్నత శ్రేణి వైద్య సేవల లభ్యత పెరుగుతుంది. చికిత్స తేలిగ్గా అందుబాటులో ఉండడంతో పాటు రోగుల సిఫార్సులు తగ్గుతాయి.

## 'ద టీచర్‌యాప్'తో ఉపాధ్యాయులకు భవిష్యత్ నైపుణ్యాలు




కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 'ద టీచర్‌యాప్' పేరిట ఒక యాప్‌ను ప్రారంభించింది. ఇది 21వ శతాబ్ది తరగతి గదుల డిమాండును తీర్చగల భవిష్యత్ నైపుణ్యాలు ఉపాధ్యాయులకు అందించేందుకు దోహదపడుతుంది. ఇది దేశంలో విద్యా రంగంలో విప్లవం తీసుకురావడానికి నవ్య దృక్పథంతో రూపొందించిన డిజిటల్ వేదిక. భారతీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ధార్మిక సంస్థ భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ ఈ యాప్‌ను రూపొందించింది. నిరంతర సామర్థ్యాల నిర్మాణం, నవ్య దృక్పథంతో కూడిన పాఠ్యాంశాలు, టెక్నాలజీ, కమ్యూనిటీ నిర్మాణ లక్షణాలతో ఈ యాప్ ఉపాధ్యాయులను విశేషంగా సాధికారతకు చేరువ చేస్తుంది. ఇందులో టీచింగ్ కిట్ పేరిట ఒక ప్రత్యేక విభాగం ఉంది. ఇందులో 9 గంటల కంటెంట్ అందుబాటులో ఉంటుంది. పాఠశాలలను సురక్షితమైన, ఆనందకరమైన అభ్యాస సంస్థలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో నిర్మించిన ఈ 'టీచర్ యాప్' ఉపాధ్యాయుల అభివృద్ధికే కాకుండా పాఠశాలలకు నాయకత్వ స్థానంలో ఉన్న వారిని, పాఠశాలల పాలకులను కూడా సాధికారం చేస్తుంది.

## నెట్‌వర్క్ సంసిద్ధత సూచీ 2024లో భారతదేశం మరిన్ని స్థానాలు ముందుకు.. మొదటి 50 దేశాలలో స్థానం

భారతదేశం టెక్నాలజీ రంగంలో పురోగమించడమే కాదు..ప్రపంచ స్థాయిలో కృత్రిమ మేధ, మొబైల్ నెట్‌వర్క్‌లు, బ్రాండ్‌బ్యాండ్ విభాగాల్లో నూతన పరిశోధన పరిధిని విస్తరించుకుంటోంది. జీవన సౌలభ్యానికి దోహదపడుతోంది. ఈ కారణంగానే నెట్‌వర్క్ రెడీనెస్ సూచీ 2024లో (ఎన్ఆర్ఐ 2024) 11 స్థానాలు ముందుకు కదిలి 49వ స్థానానికి చేరింది. వాషింగ్టన్ డీసీకి చెందిన స్వతంత్ర లాభాపేక్ష రహిత సంస్థ పోర్చులాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఈ సూచీని రూపొందిస్తుంది. ఈ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ, పౌరులు, పాలన, ప్రభావ రంగాల పురోగతిని పర్యవేక్షిస్తుంది. 2023 నెట్‌వర్క్ రెడీనెస్ సూచీలో భారత్ 60వ స్థానం లో ఉంది. భారతదేశం ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకోవడమే కాదు... స్కోర్‌ను కూడా 2023లో నిలిచిన 49.93 పాయింట్ల నుంచి 2024 నాటికి 53.63 పాయింట్లకు పెంచుకుంది. ఆ నివేదిక ప్రకారం "ఏఐ సైంటిఫిక్ ప్రచురణలు", "ఏఐ టాలెంట్ కాన్సంట్రేషన్", "ఐసిటి సర్వీస్ ఎగుమతుల" విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది.





# మన రాజ్యాంగం వర్తమానానికి, భవిష్యత్తుకి మార్గదర్శి

మన రాజ్యాంగం కేవలం చట్టపరమైన నియమ నిబంధనల గ్రంథం కాదు; నిరంతర, సజీవ ప్రవంతి. గత 10 సంవత్సరాల కాలంలో సమాజం పట్ల బాధ్యతాయుత వైఖరితో చేపట్టిన అభివృద్ధి పనులు, రాజ్యాంగబద్ధత పునరుద్ధరణతో రాజ్యాంగ దినోత్సవం ఒక ప్రజావేడుకగా మారింది. దేశ రాజ్యాంగం వర్తమానానికి, భవిష్యత్తుకు మార్గదర్శి. ఈ ఏడాది 10వ రాజ్యాంగ దినోత్సవంతో పాటు భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భం కావడంవల్ల పార్లమెంట్ సెంట్రల్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎందరో ప్రముఖులు పాల్గొన్నారు.



గణతంత్రంగా భారత భవిష్యత్తు అనే అంశంపై రాజ్యాంగ సభలో లోతైన, సుదీర్ఘ చర్చ జరిగింది. "రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం కాదు... దాని అంతరాత్మ ఎప్పుడూ సంబంధిత కాలానికి చెందిన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అని బాబా సాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్ ఆ చర్చ సందర్భంగా అన్నారు. బాబా సాహెబ్ ప్రస్తావించిన ఆ స్ఫూర్తి అత్యంత కీలకమైనది. దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తగు నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా రాజ్యాంగంలోని అంశాలకు కాలానుగుణంగా అభిభాషించుకునే వెసులుబాటు రాజ్యాంగ నిర్మాతలు కల్పించారు. రాజ్యాంగానికి ఆమోద ముద్ర వేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ మన రాజ్యాంగం సజీవ, ప్రగతిశీల పత్రమని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన ఆలోచనలు కూడా అందులో పొందుపరిచేందుకు అనుకూలమైన వ్యవస్థను దార్శనికతతో కూడిన రాజ్యాంగ నిర్మాతలు కల్పించారు. సామాజిక న్యాయం, సమ్మిళిత వృద్ధికి సంబంధించిన ఆశావహమైన లక్ష్యాలను మన రాజ్యాంగం సాధించింది. నవ్య ఆలోచనా దృక్పథంతో ప్రపంచ యవనికపై భారతదేశానికి కొత్త గుర్తింపును కల్పించింది. అంతర్గత శాంతి, భద్రతలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆదేశించారు. ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా నిలవడంతో పాటు మన దేశం "విశ్వబంధు"గా కీలక పాత్ర పోషిస్తోంది.

2015 సంవత్సరం నుంచి మనం ఏటా "రాజ్యాంగ దినోత్సవం" నిర్వహించుకుంటున్నాం. యువతలో రాజ్యాంగం పట్ల చైతన్యం పెంచడానికి ఇది సహాయకారిగా ఉంది. గత 75 సంవత్సరాల నుంచి దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ప్రతీ సవాలును దీటుగా అధిగమించేందుకు సరైన బాటను రాజ్యాంగం మనకు చూపింది. ప్రతీ అవసరంలోనూ రాజ్యాంగం మనకు అండగా నిలిచింది. ప్రతీ అంచనాను చేరగలిగే శక్తిని ఇచ్చింది.

## రాజ్యాంగం అసలు ప్రతిలో భగవాన్ శ్రీరాముడు, సీతామాత, హనుమాన్ చిత్రాలు

భారత రాజ్యాంగం అసలు ప్రతిలో భగవాన్ శ్రీరాముడు, సీతామాత, హనుమాన్, భగవాన్ బుద్ధ, భగవాన్ మహావీర్, గురుగోవింద్ సింగ్‌ల చిత్రాలున్నాయి. భారతీయ సంస్కృతికి చిహ్నమైన ఈ చిత్రాలను రాజ్యాంగంలో ముద్రించడం మానవతా విలువల పట్ల మనందరం నిత్యం చైతన్యంగా ఉండేందుకు దోహదపడుతుంది. నేటి భారతదేశంలో రూపొందించే విధానాలు, తీసుకునే నిర్ణయాలకు మూలాధారం ఈ మానవతా విలువలే. దేశంలో సత్వర న్యాయం అందించడం లక్ష్యంగా నూతన న్యాయ స్మృతిని కూడా అమలుపరుస్తున్నారు. శిక్షలే ప్రధానంగా నడిచిన వ్యవస్థ నుంచి దేశం న్యాయ ఆధారిత వ్యవస్థలోకి మారింది. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెంచడం లక్ష్యంగా నారీ శక్తి వందన్ చట్టం చేయాలన్న చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.

బాబా సాహెబ్ రచించిన ఈ రాజ్యాంగం అందించిన శక్తితో మాత్రమే నేడు జమ్ము, కశ్మీర్‌లో రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు పరచడం సాధ్యమయింది. నేడు విప్లవాత్మకమైన మార్పు చోటు చేసుకుంటున్న దశలో కీలకమైన ఘట్టంలో కూడా భారత రాజ్యాంగం మనకు బాటను చూపిస్తోంది. భారీ కలలు, భారీ సంకల్పాలు సాకారం చేసుకునే బాటలోనే భారతదేశం నడవాల్సి ఉంది, అదే మన భవిష్యత్ గమ్యం అని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధానమంత్రినరేంద్ర మోదీ అన్నారు.

నేడు ప్రతీ ఒక్క పౌరుని ముందున్న ఏకైక లక్ష్యం 'వికసిత్ భారత్' (అభివృద్ధిచెందిన భారతదేశం) నిర్మాణం. 'వికసిత్






భారత్' అంటే ప్రతీ ఒక్క పౌరుడు నాణ్యమైన, గౌరవనీయమైన జీవితం గడపగల వాతావరణం నెలకొనడమే. సామాజిక న్యాయానికి కూడా ఇది వారధిగా నిలుస్తుంది. గత కొద్ది సంవత్సరాల కాలంలో దేశంలోని పౌరులందరికీ ఆర్థిక, సామాజిక సమానత్వం అందించేందుకు దోహదపడే అనేక చర్యలు తీసుకున్నారు.

రాజ్యాంగం ప్రజలందరికీ ఎనలేని శక్తిని ఇస్తుంది. ఫలితంగానే నేడు పౌరులందరికీ జీవన సౌలభ్యం కల్పించడంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తోంది. ఈ జీవన సౌలభ్యం ప్రభావం వల్లనే నేడు వయోవృద్ధులు ఇంట్లో కూర్చుని డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు పొందగలుగుతున్నారు. ప్రతీ పేద కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్సా సదుపాయం, 70 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులందరికీ ఉచిత ఆరోగ్య సంరక్షణ సదుపాయం కల్పిస్తున్న దేశంగా భారత్ నిలిచింది. దేశవ్యాప్తంగా పని చేస్తున్న జన్ ఔషధి కేంద్రాల ద్వారా 80 శాతం తక్కువ ధరకే ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. గతంలో దేశంలో ఇమ్యునైజేషన్ కవరేజి 60 శాతం కన్నా తక్కువగానే ఉండేది. కాని నేడు మిషన్ ఇంద్రధనుష్‌తో అది నూరు శాతానికి చేరువలో ఉంది. బ్యాంకింగ్ వసతి అందుబాటులోలేని 53 కోట్ల మంది పైగా భారతీయుల పేరిట గత 10 సంవత్సరాల కాలంలో బ్యాంకు ఖాతాలు తెరవడం జరిగిందని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అలాగే, ఎన్నో తరాలుగా ఇల్లు లేని 4 కోట్ల మంది పైగా భారతీయులు గత 10 సంవత్సరాల కాలంలో శాశ్వత గృహాలు పొందగలిగారు. అంతే కాదు, ఎన్నో సంవత్సరాలుగా గ్యాస్ కనెక్షన్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసిన 10 కోట్ల మందికి పైగా మహిళలు గత 10 సంవత్సరాల కాలంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందగలిగారు.

1949 నవంబరు 26వ తేదీన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభలో ముగింపు ఉపన్యాసం ఇస్తూ "భారతదేశానికి నేడు కావలసింది స్వప్రయోజనాలను పక్కన పెట్టి దేశ ప్రయోజనాలే ప్రధానంగా పనిచేసే కొంతమంది నిజాయతీపరులైన వ్యక్తులు" అన్నారు. 'దేశమే ప్రథమం' అనే స్ఫూర్తి ఒక్కటే రాబోయే కొన్ని శతాబ్దాల పాటు రాజ్యాంగాన్ని సజీవంగా నిలుపుతుంది అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

**భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రత్యేకమైనది: ఉప రాష్ట్రపతి శ్రీ జగ్‌దీప్ ధన్‌ఖడ్**

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకత సంతరించుకున్నదని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంటులో నిర్వహించిన కార్యక్రమంలో పేర్కొన్నారు. 5,000 సంవత్సరాలకు పైబడిన మన నాగరికతను చిత్రాల రూపంలో ప్రదర్శించిన సుదీర్ఘమైన గ్రంథం కావడమే దాని ప్రత్యేకత అని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్య మూలస్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, న్యాయ వ్యవస్థ మూడింటికీ గల కీలక ప్రాధాన్యతను మన రాజ్యాంగం ఎంతో తెలివైన రీతిలో ప్రదర్శిస్తోంది. ప్రతీ ఒక్క

## రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏడాదిపాటు వేడుకలు

భారత రాజ్యాంగానికి ఆమోదముద్ర పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏడాది పాటు చారిత్రక వేడుకలు ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. "హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్" పేరిట ఈ వేడుకలు జరుగుతాయి. రాజ్యాంగంలోని కీలక విలువలకు పునరంకితమవుతూ దేశానికి రాజ్యాంగ నిర్మాతలు చేసిన సేవలను గౌరవించడం ఈ వేడుకల ప్రధాన లక్ష్యం. రాజ్యాంగ సభ 1949 నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం భారతదేశ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచే ప్రపంచంలోనే అతి సుదీర్ఘమైన లిఖితపూర్వక రాజ్యాంగానికి ఆమోదముద్ర పడిన రోజు కావడమే ఈ రోజు ప్రాధాన్యత. గత 75 సంవత్సరాలుగా జాతి పురోగతిని తీర్చి దిద్దిన మార్గదర్శక వ్యవస్థగా రాజ్యాంగం నిలిచింది.

2024 నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగానికి ఆమోదముద్ర పడిన 75వ వార్షికోత్సవంగా నిర్వహించడం కూడా ఒక చారిత్రక ఘట్టమే. 1949లో రాజ్యాంగానికి ఆమోదం ప్రకటించిన పవిత్ర దినాన్ని పురస్కరించుకుని నవంబరు 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా 2015 సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతీ ఏడాది ఆ రోజున జాతి రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటోంది. 75వ సంవత్సరం పూర్తయ్యే వరకు ఏడాది పాటు ఈ వేడుకలు జరుగుతాయి.

## కార్యక్రమ ముఖ్య విశేషాలు

- భారత రాజ్యాంగ వైభవం, నిర్మాణం, చారిత్రక ప్రయాణంపై లఘు చిత్ర ప్రదర్శన
- భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన 75 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని ఒక స్మారక నాణెం, తపాలా బిళ్ళ విడుదల
- "భారత రాజ్యాంగ రచన: ఒక వీక్షణం"; "భారత రాజ్యాంగ రచన, అద్భుతమైన ప్రయాణం" పేరిట పుస్తకాలు ఆవిష్కరణ
- భారత రాజ్యాంగ కళపై ఒక చిన్న పుస్తకం విడుదల
- మైథిలి, సంస్కృత భాషల్లో భారత రాజ్యాంగం విడుదల
- రాష్ట్రపతి నాయకత్వంలో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం.

## రాజ్యాంగ దినోత్సవం నాడు రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం

**2024 నవంబరు 26వ తేదీన** రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం

**2024 నవంబరు 26వ తేదీన** పాఠశాలల నుంచి కార్యాలయాల వరకు, నగరాల నుంచి గ్రామాల వరకు దేశవ్యాప్తంగా ప్రజలందరూ రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించారు.

పౌరులందరూ ఈ కార్యక్రమం సెల్ఫీలు, వీడియోలు తీసుకుని వెబ్‌సైట్‌లోను (constitution75.com), సామాజిక మాధ్యమాల్లోను గర్వంగా అప్‌లోడ్ చేశారు

**2024 నవంబరు 26వ తేదీన** పార్లమెంటు సెంట్రల్ హాలులో వేడుకల నిర్వహణ.

రాష్ట్రపతి నేతృత్వంలో పార్లమెంటు సెంట్రల్ హాలులో ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, ఇతరుల సమక్షంలో అద్భుతమైన కార్యక్రమం నిర్వహణ.

వ్యవస్థ పాత్రను చక్కగా నిర్వచించింది. రాజ్యాంగ వ్యవస్థలు తమ తమ పరిధిలో సంపూర్ణ సామరస్యంతో, ఐక్యంగా పని చేసినప్పుడే ప్రజాస్వామ్యం అత్యుత్తమంగా వర్ధిల్లుతుంది.

మన రాజ్యాంగం ప్రాథమిక హక్కులు కల్పిస్తూనే ప్రాథమిక విధులను కూడా నిర్దేశిస్తోంది. పౌరులు సమాచారం తెలుసుకోగలిగే వ్యవస్థ వారికి అందుబాటులో ఉండాలని తేల్చి చెబుతోంది. వెలుపలి ముప్పుల కన్నా అంతర్గత సంఘర్షణలే ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పు అని డాక్టర్ అంబేద్కర్ హెచ్చరికను అందరికీ తెలిసేలా చేస్తోంది. జాతి సార్వభౌమత్వాన్ని కాపాడడం, ఐక్యతను ప్రోత్సహించడం, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం అనే ప్రాథమిక విధులకు మనమందరం సంపూర్ణంగా కట్టుబడాల్సిన సమయం వచ్చిందని ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ అన్నారు. మనం ఎల్లప్పుడూ మన దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలి. గతంలో ఎప్పటికన్నా ఇప్పుడు మనందరం మరింత అప్రమత్తంగా ఉండాలి●



# ప్రతి పిలుపు ప్రజా ఉద్యమమై...

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వాన గత దశాబ్దంలో ప్రభుత్వ విధానాలు లేదా పథకాలు లేదా ప్రజా భాగస్వామ్యంపై ఆయన ఇచ్చిన ప్రతి పిలుపు, చేపట్టిన ప్రతి కార్యక్రమం యావద్దేశం దృష్టిని ఆకర్షించి జాతీయ స్థాయిలో ప్రజా ఉద్యమాలుగా మారాయి.దేశం మరింత శక్తిమంతం కావడం, ప్రగతిశీల మార్పు తేవడమే సమాజంలోని విభిన్న వర్గాలతో ముడిపడిన ప్రతి పిలుపు, ప్రతి కార్యక్రమ లక్ష్యం. ప్రజలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రతి విజ్ఞప్తి ప్రభుత్వ కృషికి దిశానిర్దేశం చేస్తూ సామాజికంగా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పుడు 2024 ముగుస్తున్న సందర్భంగా 2014 నుంచి మొదలైన ప్రగతి పయనానికి ఈ సంవత్సరాన్ని ఓ కీలక మలుపుగా పరిగణించవచ్చు. ఈ నేపథ్యంలో గత 10 సంవత్సరాల్లో ప్రజా ఉద్యమాలుగా మారిన 10 పిలుపులను అవలోకిద్దాం.

ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా నేను 'అమ్మ పేరిట ఓ మొక్క' (#EkPedMaaKeNaam) కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకెంతో సంతోషాన్నిస్తోంది. ఈ సందర్భంగా దేశ ప్రజలతోపాటు యావత్ ప్రపంచ మానవాళికి ఇదే నా పిలుపు! మీ తల్లికి నివాళిగా రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటండి... ఆ ఫొటోను #Plant4Mother లేదా #EkPedMaaKeNaam ద్వారా పంచుకోండి.

**ఈయనేం ప్రధానమంత్రి! ఎర్రకోట పైనుంచి పరిశుభ్రత గురించి, మరుగుదొడ్ల గురించి మాట్లాడటం ఏమిటి? అని మీరు అనుకోవచ్చు. అలాగే నన్నెంతగా విమర్శిస్తారో తెలియదుగానీ, నేనొక పేద కుటుంబం నుంచి వచ్చాను. పేదలకు గౌరవం దక్కాలన్నది మాత్రమే నా ప్రగాఢ వాంఛ... ఆ కృషి ఇక్కడి నుంచే మొదలవుతుంది.**

**మీనుంచి నేనివాళ ఒక వాగ్దానం కోరుతున్నాను. ఈ దేశ ప్రధానినే అయినప్పటికీ ఒక భిక్షువులా మీ ముంగిట నిలిచి, మీ కుమార్తెల ప్రాణరక్షణకు హామీ ఇవ్వాల్సిందిగా యాచిస్తున్నాను. కుమార్తెలను మీ కుటుంబానికి గర్వకారణంగా, దేశ గౌరవానికి ప్రతీకగా పరిగణించండి. స్త్రీ-పురుష నిష్పత్తిలో నేటి అసమతౌల్యం నుంచి మనం వేగంగా విముక్తులం కావాలంటే ఇదొక్కటే మార్గం. కొడుకైనా, కూతురైనా... జీవితంలో మనను ఉన్నత శిఖరాలకు చేర్చేది వారే. ఉన్నతస్థాయికి ఎదగాలనే మన కలలకు రెక్కలయ్యేది వారే. కాబట్టి కొడుకే కాదు... కూతురు కూడా కావాలి. మన స్వప్న సాకారానికి సారథులు వారేగనుక సోదర సోదరీమణులారా! మనమంతా బాధ్యతతో మెలగడం ఎంతో అవసరం.**

**రండి.. "గివ్ ఇట్ అప్" ఉద్యమంలో భాగస్వాములు కండి! మీరు స్వచ్ఛందంగా వదులుకునే వంటగ్యాస్ సబ్సిడీని పేదల సంక్షేమానికి సద్వినియోగం చేస్తానని హామీ ఇస్తున్నాను. నిరుపేదలకు ప్రయోజనం కలుగుతుంది కాబట్టి, సబ్సిడీల ఆదాతో ఖజానా నింపాలన్నది ప్రభుత్వం ఉద్దేశం కాదని స్పష్టమవుతుంది. మీరే చెప్పండి... ఇది ప్రజా సేవ కాదంటారా?**

**మహాత్మా గాంధీ ప్రస్తావన వచ్చినపుడు మనకు ఖాదీ గుర్తుకు రావడం అత్యంత సహజం. మీ కుటుంబంలో అనేక రకరకాల వస్త్రాలు, దుస్తులు, అనేక కంపెనీల ఉత్పత్తులు వాడుతూంటారు. వాటిలో ఖాదీకి కూడా స్థానం ఉండాలా.. వద్దా? అలాగని ఖాదీ మాత్రమే ధరించాల్సిందిగా నేను మిమ్మల్ని కోరడంలేదు.. ఖాదీ ధరిస్తామని ప్రతిజ్ఞ చేయమనడమూ లేదు. కనీసం ఒక రుమాలు, టవల్, దుప్పటి, దిండు గలీబు, కర్టెన్ వంటిది ఏదో ఒకదాన్ని వాటిలో భాగం చేసుకోమని అభ్యర్థిస్తున్నాను. కుటుంబంలో అందరికీ అన్ని రకాల వస్త్రాలు, దుస్తులు ఇష్టమైనపుడు ఖాదీని కూడా క్రమం తప్పకుండా వాటిలో చేర్చాలి. మొత్తం మీద చెప్పేదేమిటంటే- మీరు ఖాదీ వస్త్రాలు కొంటే పేదల ఇంట దీపావళి వెలుగులు పూస్తాయి.**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివిధ సందర్భాల్లో ఇచ్చిన ప్రతి కీలక పిలుపు చురుకైన ప్రజా ఉద్యమ మేల్కొలుపు కాగా, అనతికాలంలోనే పౌరులు ప్రతిదాన్నీ జాతీయ ఉద్యమంగా మలుస్తూ వచ్చారు. అందుకే, నేటి భారత్ నవోదయానికి సాక్షిగా నిలవడమేగాక ప్రస్తుత 21వ శతాబ్దపు కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. దేశంలో ప్రభుత్వం 2014లో మారటమే కాకుండా ప్రజానీకం మనోభావాల్లోనూ స్పష్టమైన మార్పు రావడమే ఇందుకు కారణం. ఇలా 140 కోట్ల మంది పౌరుల ఆలోచనల్లో వచ్చిన మార్పు నవ భారత పునాదికి దోహదపడింది. పదేళ్ల కిందట వ్యవస్థ మొత్తం స్తంభించి, దేశవ్యాప్తంగా ప్రతికూలత తారస్థాయికి ఎగసింది. అవినీతి, అంతర్గత భద్రత, ఉగ్రవాదం, రైతుల ఇక్కట్లు వంటివన్నీ అంతులేని సమస్యలుగా పరిణమించాయి. ఆ పరిస్థితులలో 2014నాటి సార్వత్రిక ఎన్నికలు ఆశా–నిరాశావాదాల మధ్య పోరుకు ప్రతీక కాగా, దేశ ప్రజలు నవోదయాన్ని ఆకాంక్షించారు. ఆ మేరకు 'లోక తంత్రం' లోతైన అర్థాన్ని 'లోకులు' తెలుసుకుని విస్పష్ట తీర్పునిచ్చారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ అధికార యంత్రాంగాన్ని వాస్తవ ప్రజాసేవక వ్యవస్థగా మార్చడమేగాక తననుతాను 'ప్రధాన సేవకుడు'గా మలచుకున్నారు. "అవినీతికి పాల్పడను, ఎవరినీ పాల్పడనివ్వను" (న ఖౌవూంగా... న ఖానే దూంగా) అంటూ, ఆ నినాదాన్ని తన పాలనకు తారకమంత్రంగా మార్చుకున్నాను. అలాగే మాటలతో సరిపెట్టకుండా రోజుకు 16 నుంచి 18 గంటలు పనిచేయడం ద్వారా చేతల్లోనూ అనుసరణీయ ప్రమాణం నెలకొల్పారు. అంత్యోదయ లక్ష్య సాధన దిశగా సమాజంలోని చివరి పంక్తిలోని వ్యక్తికీ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ప్రయోజనం చేరువయ్యేలా తన పనివేగం, స్థాయిని పెంచారు. 'సూర్యోదయం నిత్యసత్యం, చీకట్లు తొలగడం తథ్యం" అని సుమారు నాలుగు దశాబ్దాల కిందట భారత్ రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాని హోదాలో చేసిన ప్రకటనే ఈ 21వ శతాబ్దపు నవ భారత సంకల్పంగా మారి.. ఇప్పుడు సాకారం అవుతోంది.

భారతీయులుగా దేశంలో పదేళ్ల నుంచీ నవోదయానికి మనమంతా సాక్షులమయాయం. ఈ నేపథ్యంలో 21వ శతాబ్దపు సరికొత్త ఆకాంక్షలు






నెరవేరే దిశగా ప్రజల్లోనూ దృఢ సంకల్పం అవశ్యం. గత పదేళ్లలో దేశం ఓ కీలక దశను అధిగమించినా... మన వాస్తవ గమ్యం వైపు ఇంకా ఎంతో దూరం పయనించాల్సి ఉంది. నవ భారత్ స్వప్న సాకార లక్ష్యం మన ముందుంది. ఈనాటిదాకా సాధించిన ప్రతి విజయం ప్రతి భారతీయుడిలో గర్వం నింపుతుంది. ఎందుకంటే- భారత పురోగమనంపై ప్రజానీకంలో ఆశలు నింపేది ఈ విజయాలే. అమృత కాల సంకల్పం వైపు దేశం నూతనోత్తేజంతో పయనించగలదనే విశ్వాసం కలిగించేవి ఇవే. ఇది స్వాతంత్ర అమృత మహోత్సవ సమయం. నేటి దేశ పౌరుల కృషి నవ భారత భవిష్యత్తును నిర్ణయించి, దేశ ప్రజలకు దిశానిర్దేశం చేస్తుంది.

**'సమష్టి కృషితో సమష్టి ప్రగతి' లక్ష్యంగా పిలుపు**

ప్రభావశీల ప్రకటనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పెట్టింది పేరు.

> **ఈ పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రజలు నరేంద్ర మోదీ కార్యక్రమంగా పరిగణిస్తున్నారు. కానీ, పరిశుభ్రత అనేది ఒక్క రోజుతో సాకారమయ్యేది కాదన్నది వాస్తవం. అలాగే పరిశుభ్రత ఒక వ్యక్తి లేదా ఓ కుటుంబం కృషితో సాధ్యమయ్యేది కాదు. ఇది 365 రోజులూ, ఏళ్ల తరబడి, జీవితాంతం నిత్యం చేయాల్సిన పని. ఈ దిశగా మన ఆలోచనలను సానుకూలం చేసే మంత్రం ఒకటి కావాలి. అదే- "నేను చెత్త వేయను.. దీన్నో అలవాటుగా మార్చుకుంటాను."**
>
> **- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ఆనాడు దేశ విముక్తి పోరాటంలో స్వాతంత్ర్య సమరయోధుల పిలుపు విప్లవ స్ఫూర్తిని మేల్కొల్పింది. భారత్‌ను సుసంపన్నంగా, శక్తిమంతంగా, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుదామన్న ప్రధాని పిలుపు ఈనాడు ప్రజా ఉద్యమంగా రూపుదాల్చింది. రాజకీయ-సామాజికాంశాలేగాక ఆర్థికపరమైన అంశాలు కూడా ప్రజా ఉద్యమంగా మారటం విశేషం. అంతేగాక ఆ ఉద్యమంతో ముడిపడిన అనుభూతి ప్రతి పౌరుడిలోనూ కనిపించడం ప్రధాని నరేంద్ర మోదీ విశిష్ట కృషి ఫలితమే. ఆదినుంచీ 'సమష్టి కృషితో సమష్టి ప్రగతి' (సబ్‌కా సాథ్- సబ్‌కా వికాస్) నినాదాన్ని ఆయన తారకమంత్రంగా మలచుకున్నారు. ఎలాంటి వివక్షకు తావివ్వకుండా ప్రగతి పయనంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామిని చేశారు. తద్వారా ప్రతి పౌరుడూ ముందడుగు వేసే సమాన అవకాశం లభిస్తుంది. పదేళ్ల కిందట పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఇచ్చిన పిలుపు మేరకు 'మేక్ ఇన్ ఇండియా' ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నేడు దేశాన్ని ప్రపంచ తయారీ కూడలిగా మారుస్తోంది. స్వదేశీ ఉత్పాదనతో స్వావలంబన, ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యాల సాధన ప్రాముఖ్యాన్ని ఈ నినాదం ప్రస్ఫుటం చేస్తుంది.

ఇదొక్కటే కాదు, పరిశుభ్రత లేదా సానిటరీ ప్యాడ్ల అంశం సహా సామాజిక దురాచారాల గురించి కూడా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట నుంచి ఇదేవిధంగా పిలుపునిచ్చారు. ఫలితంగా పరిశుభ్రత ఒక ప్రజా ఉద్యమమై జన జీవనశైలిలో అంతర్భాగంగా మారింది. 'డిజిటల్ ఇండియా' వంటి కార్యక్రమాలు గ్రామీణ-పట్టణ అంతరాన్ని తగ్గించాయి.

దేశవ్యాప్తంగా డిజిటల్ అవగాహనకు ప్రోత్సాహంతోపాటు అంతరాలను రూపుమాపుతూ, డిజిటల్ సేవలను విస్తరించడం ఈ కార్యక్రమ లక్ష్యం. తదనుగుణంగా పౌరులకు సాధికారత, పాలనలో మెరుగుదల, సేవా ప్రదానం కోసం 'డిజిటల్ ఇండియా' ద్వారా

ప్రధాని నరేంద్ర మోదీ సాంకేతికతను సద్వినియోగం చేస్తున్నారు. డిజిటల్ సాధికారతగల సమాజ సృష్టితోపాటు దేశాన్ని విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ దిశగా నడిపించడం దీని ధ్యేయం. ఈ కార్యక్రమ సహజ ప్రభావాన్ని నేడు మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. అలాగే 'బేటీ బచావో-బేటీ పఢావో' అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు అందరికీ అనుసరణీయం కాగా, దాని ప్రభావంతో బాలురతో పోలిస్తే బాలికల నిష్పత్తి 1,020కి చేరింది.

అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మరో పిలుపు ప్రగతిశీల, సార్వజనీన, స్వయం సమృద్ధ భారత దేశంపై ఆయన దార్శనికతను ప్రతిఫలిస్తుంది. 'సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్', 'మేక్ ఇన్ ఇండియా', 'స్వచ్ఛ భారత్ అభియాన్', 'డిజిటల్ ఇండియా' స్వయం సమృద్ధ భారత్' వంటి కార్యక్రమాలు ఇందుకు నిదర్శనం. తద్వారా దేశాన్ని ప్రగతిశీల మార్పువైపు నడిపిస్తూ, పౌరులకు సాధికారత కల్పించే మార్గ ప్రణాళికను ప్రధాని నరేంద్ర మోదీ రూపొందించారు. దేశాభివృద్ధిపై మేల్కొలుపు ద్వారా నవ భారత్ ఆశలు-ఆకాంక్షలకు నిర్దిష్ట రూపమిచ్చారు.

### అవగాహన-ఆలోచనల్లో మార్పు

గత పదేళ్లలో సేవను ఒక సంకల్పంగా స్వీకరించి, పాత ధోరణులను రూపుమాపుతూ కర్తవ్య పథంలో సాగడం ప్రగతికి కొత్త బాటలు పరచిందనడం వాస్తవం. ఈ పదేళ్లుగా సమాజంలో చివరి పంక్తిలోగల వ్యక్తికీ ప్రయోజనం చేకూర్చడం, వాస్తవ స్వాతంత్ర్య అనుభూతినివ్వడం లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వాన ప్రభుత్వం నిర్దిష్ట పథంలో సాగింది. స్వాతంత్ర్య అమృత కాలం నుంచి స్వర్ణశకం వరకూ నవ భారతానికి కొత్త గమ్యాన్ని నిర్దేశించేది ఇదే. మనది కేవలం రాజకీయ వ్యవస్థల నిర్మిత దేశం కాదని భారత సుసంపన్న సంస్కృతి చాటిచెబుతుంది. ఈ దేశం శతాబ్దాలుగా, సహస్రబ్దాలుగా జన బలంతో ముందడుగు వేసే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. గత పదేళ్లలో దేశం సాధించినదంతా ఈ ప్రజా భాగస్వామ్యం, జన బలం ఫలితమే. ఈ సమయంలో అనేక విశిష్ట కార్యక్రమాలు అమలయ్యాయి. ప్రవర్తనాత్మక మార్పు వల్లనే వీటిలో అధికశాతం విజయవంతమయ్యాయి. ఇలాంటి ప్రయత్నం చేసేందుకు రాజకీయ నాయకులు సాధారణంగా సాహసించరు. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, ఆయన ఆలోచనల్లో రాజకీయాలకన్నా ప్రజాహితానికే ప్రాధాన్యం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు, విధానాల ద్వారా సామాజికంగా ప్రాథమిక అలవాట్లలో మార్పు దిశగా అవిరళ కృషిలో భాగంగా ప్రజలకు జీవన భద్రత కల్పించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే అమలు కావాల్సిన అనేక కార్యక్రమాల గురించి ఎర్రకోట పైనుంచే కాకుండా అనేక వేదికల మీద కూడా ప్రధాని నరేంద్ర మోదీ తరచూ ప్రస్తావించేవారు. కానీ, ఆనాడు సమస్యలకు దీర్ఘకాలిక, శాశ్వత పరిష్కారంపై ఆలోచించిన దాఖలాల్లేవు. అలాంటి పరిస్థితుల నడుమ ఏడు దశాబ్దాలుగా స్తంభించిన ప్రగతి ప్రస్తుత నాయకత్వాన నేడు సాకారం కావడాన్ని దేశం ప్రత్యక్షంగా గమనిస్తోంది. ఇప్పుడు దేశం విధిరాతను తలపోసుకుంటూ దిగులు పడటంలేదు. సుస్పష్ట ఆలోచనలు, దీర్ఘకాలిక



విధానాలు, శాశ్వత పరిష్కారాల ద్వారా సరికొత్త ప్రగతి సంప్రదాయాలు నెలకొల్పుతూ నవ భారతం నానాటికీ వర్ధిల్లుతోంది. దేశ జనాభాలో నేడు 65 శాతం 35 ఏళ్ల లోపువారే. అందువల్ల అనేక ఆకాంక్షలతోపాటు దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలనే తపన కూడా వారిలో సహజం. యువతరంలోని ఈ దృక్కోణాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సురక్షిత, సుసంపన్న, ప్రగతిశీల భారతావనికి రూపమివ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పించారు. ఆయన ప్రబోధించిన 'నవ భారతం-ఘన భారతం' (న్యూ ఇండియా-గ్రేట్ ఇండియా) దార్శనికత ఇదే. ఆ సంకల్ప సాకారం కోసం ఇవాళ ప్రతి భారతీయుడూ శ్రమిస్తున్నాడు. గతకాలపు దుస్థితి నుంచి మెరుగైన భవిష్యత్తు వైపు మన ప్రయాణాన్ని కొన్ని ఉదాహరణలతో అర్థం చేసుకుందాం.

డిజిటల్ లావాదేవీల పరంగా 'ఏకీకృత చెల్లింపుల వేదిక' (యుపిఐ) ప్రజల్లో నేడొక సంస్కృతిగా మారింది. అయితే, దీన్ని ప్రవేశపెట్టినపుడు భారత్ వంటి దేశంలో ఇది విజయవంతం కాబోదని, ప్రజలు పరిమిత సంఖ్యలో మాత్రమే దీన్ని ఉపయోగించగలరనే నిరాశావాద ప్రచారం సాగింది. కానీ, ఇవాళ ''ఇ-నామ్, భూసార కార్డు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు'' సహా వ్యవసాయం-వ్యవసాయ మార్కెట్ దిశగా ''ఒకే దేశం-ఒకే ఎరువులు'' వంటి కార్యక్రమాలు వ్యవసాయ రంగంలో శాశ్వత పరిష్కారానికి దోహదం చేస్తున్నాయి. మునుపటి రోజుల్లో ఇలాంటి చర్యలేవీ తీసుకున్న ఉదాహరణలు లేవు. ఇక ''డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆయుష్మాన్ భారత్, పిఎం డిజిటల్ హెల్త్ మిషన్, ఎన్-95 మాస్క్, ఆక్సిజన్, పిపిఇ కిట్, జనౌషధి కేంద్రాలు'' వంటి కార్యక్రమాల అమలుతో ఆరోగ్య రంగం శాశ్వత పరిష్కారాల వైపు పయనిస్తోంది.



ఫలితంగా ఆరోగ్య వ్యయభారంతో ఏటా 8 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువకు జారిపోయే ఒకనాటి దుస్థితి తొలగింది. మరోవైపు ''ముమ్మారు తలాక్ రద్దు, రామమందిర నిర్మాణం, బోడో ఒప్పందం, ఆర్టికల్ 370 రద్దు'' వంటి అనేకానేక నిర్ణయాలు ప్రజానీకానికి ఎంతో ఉపశమనమిచ్చాయి.

దశాబ్దాలుగా స్తంభించి, శాశ్వత సమస్యలుగా మారిపోయిన అనేక అంశాలు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వాన నిర్దిష్ట నిర్ణయాలతో పూర్తిగా పరిష్కారమవుతూ నవ భారతం ఆవిర్భవిస్తోంది. దేశంలోని ప్రతి పౌరుడికీ ఇవాళ పరిశుభ్రత ఒక అలవాటుగా మారింది. జనం అలవాట్లలో మార్పువైపు తన కృషిలో భాగంగా ప్రధాని స్వయంగా చీపురుపట్టి ఒక ఉదాహరణగా నిలిచారు. స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంతో పిల్లలను అనుసంధానించడం ద్వారా వారు చురుగ్గా పాలుపంచుకున్నారు. దేశవ్యాప్తంగా 12 కోట్ల ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాగా, నగరాలు, గ్రామీణ ప్రాంతాలను కూడా దీనికిందికి తెచ్చారు.

**ప్రజా భాగస్వామ్య శకం ప్రారంభం**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా పారదర్శకతలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోని నగరాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో నేడు ఇంటర్నెట్ వినియోగం అధికంగా ఉంది. కోవిడ్ కాలంలో 'యుపిఐ' వంటి వేదికలిచ్చిన ఊపుతో డిజిటల్ లావాదేవీలు ప్రజల్లో ఒక సంస్కృతిగా మారిపోయాయి. ఇప్పుడు 'భీమ్' యాప్ ద్వారా గ్రామాలు-నగరాల్లో డిజిటల్ లావాదేవీల సంఖ్య బాగా పెరిగింది. 'ఇ-కామర్స్' (ఆన్‌లైన్ వ్యాపారం) ద్వారా విస్తృత మార్కెట్ సౌలభ్యం కలిగింది. సాంకేతిక పరిజ్ఞానం వల్ల లబ్ధిదారులకు 100 శాతం ప్రయోజనాలు చేరువకాగా, గతంలో రూపాయికి 15 పైసల ప్రయోజనం మాత్రమే గ్రామాలకు చేరేదని పాలకులే చెప్పేవారు. సాంకేతికత వినియోగంతో పథకాల అమలుతోపాటు పర్యవేక్షణ పరంగా గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయగల సామర్థ్యం సమకూరింది.

ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాల వెనుక విస్పష్ట దృక్పథం ఉంది. అందుకే- ''ప్రజలకు కొత్తగా హక్కులు కల్పిస్తున్నట్లు ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకుంటాయి. కానీ, మన రాజ్యాంగం ఇప్పటికే మనకెన్నో హక్కులిచ్చింది. ఇప్పుడు కావాల్సిందల్లా కార్యాచరణే తప్ప మరిన్ని చట్టాలు కాదు'' అన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం. ప్రధాని నరేంద్ర మోదీ ఇలాంటి విధానాలను ప్రవేశపెట్టిన ఫలితంగానే ప్రభుత్వ పనితీరులో, సంస్కృతిలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. పనుల స్తంభన, సాగదీత, పక్కదోవ పట్టించడం వంటివి ఇప్పుడెక్కడా కానరావు... ఫైళ్లను తొక్కిపట్టే సంస్కృతికి పూర్తిగా తెరపడింది. ప్రభుత్వం ప్రతి కార్యక్రమాన్ని, ప్రతి నిర్ణయాన్ని ప్రజల సహకారంతో అమలు చేస్తోంది. ప్రజలతో అనుసంధానానికి కృషి చేసే ప్రభుత్వం ఉంది కాబట్టి, 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' గురించి, భారత్‌ను ఏకం చేయడం గురించి ఇది యోచిస్తుంది. ప్రజల భాగస్వామ్యం... అంటే- 'సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్-సబ్‌కా విశ్వాస్-సబ్‌కా ప్రయాస్' అన్నది ప్రభుత్వం అనుసరిస్తున్న సూత్రం. దీని ఫలితంగా స్వచ్ఛ భారత్‌తో ప్రారంభమైన ప్రభుత్వ కార్యక్రమాలు ''స్వయం సమృద్ధ భారత్, స్థానికం కోసం నినాదం, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా'' వంటివాటికి దారితీశాయి. వీటిని ప్రవేశపెట్టింది ప్రభుత్వమే అయినా, ప్రజలు వాటిని భారీ ఉద్యమాల స్థాయికి తీసుకెళ్లారు. వాస్తవానికి జనం అవసరాలను అర్థం చేసుకోవడమన్నది ప్రధాని నరేంద్ర మోదీ పనితీరులో అత్యంత కీలకాంశం. ప్రభుత్వ పరంగా లేదా రాజకీయాల్లో ఏదైనా నిర్ణయం తీసుకోవడానికి ముందు ప్రజల ఆలోచనలను ప్రత్యక్షంగా అంచనా వేసేందుకు ఆయన ప్రయత్నిస్తారు. ఈ అధ్యయనం పూర్తయ్యాకే వాస్తవ వ్యూహంపై దృష్టి సారించి దాన్ని సాకారం చేస్తారు. ఇటీవలి కొన్ని ఉదాహరణలను పరిశీలిస్తే- కరోనా సమయంలో ప్రజల హృదయాలను, ఆలోచనలను ఆకట్టుకునే రీతిలో స్వావలంబన కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఆనాడు దేశవ్యాప్త దిగ్బంధం ఫలితంగా ప్రజలు స్వీయ నిర్బంధంతో ఇంట్లోనే కాలం గడపాల్సి వచ్చింది. అప్పట్లో ప్రతి ఒక్కరూ పరిమిత వనరులతో జీవనం సాగించడంతోపాటు కరోనాపై పోరాడారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తుల వల్ల ప్రభుత్వ పథకాలు విజయవంతం కావడమేగాక వాటికి ప్రజల విస్తృత మద్దతు కూడా లభించింది. ఇప్పుడవన్నీ పథకాలకే పరిమితం కాకుండా ప్రతి సామాజిక వర్గంలో ఒక ప్రజా ఉద్యమంగా రూపొందాయి. తద్వారా సామాజిక అవగాహన పెరగడంతోపాటు వివిధ రంగాల్లో సానుకూల మార్పులు వచ్చాయనడంలో సందేహం లేదు.

ఈ దశాబ్దపు మార్పులకు మూలమైన ఆ 10 ప్రధాని పిలుపుల గురించి మరింత తెలుసుకుందాం...

# అమ్మ పేరిట ఓ మొక్క

**ప్రారంభం: 5 జూన్ 2024**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 2024 జూన్ 5న "అమ్మ పేరిట ఓ మొక్క" కార్యక్రమం ప్రారంభమైంది. దీనికింద ఇప్పటిదాకా 100 కోట్ల మొక్కలు నాటగా, 2025 మార్చి నాటికి దేశ జనాభాతో సమానంగా 140 కోట్ల మొక్కలు నాటాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వ్యక్తులు, వ్యవస్థలు, సామాజిక సంస్థలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, స్థానిక పరిపాలన సంస్థల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా కొనసాగుతోంది.

## పిలుపు

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం... ఈ సందర్భంగా "అమ్మ పేరిట ఓ మొక్క' కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకెంతో సంతోషాన్నిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ తల్లికి నివాళిగా ఒక మొక్కను నాటి, 'ప్లాంట్ ఫర్ మదర్' లేదా 'ఏక్ పేడ్ మా కే నామ్' (#Plant4Mother/ #Ek_Ped_Maa_Ke_Naam) ద్వారా ఆ ఫొటోను పంచుకోవాలని దేశప్రజలకే కాకుండా ప్రపంచ మానవాళికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రకృతి మాత పరిరక్షణతోపాటు సుస్థిర జీవనశైలి అనుసరణపై నిబద్ధతకు అనుగుణంగా నేనొక మొక్కను నాటాను. మన భూగోళాన్ని మరింత మెరుగుపరచడంలో మీ అందరి సహకారం కూడా కోరుతున్నాను.

గడచిన దశాబ్దంలో సమష్టి కృషికి భారత్ అనేక విధాలుగా ప్రాధాన్యమిచ్చింది. దీనివల్ల దేశంలో అటవీ విస్తీర్ణం పెరిగిందని తెలిస్తే మీరెంతో సంతోషిస్తారు. సుస్థిర ప్రగతి వైపు మన కృషికి ఇదెంతో అవశ్యం. ఇందులో భాగంగా స్థానిక ప్రజాసంఘాలు ముందుకొచ్చి కీలక పాత్ర పోషించడం అభినందనీయం.

*(నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి)*



## ప్రజా ఉద్యమం

**ఈ భారీ ప్రజా ఉద్యమంలో భాగంగా దేశవ్యాప్తంగా నాటిన మొక్కల సంఖ్య 100 కోట్లు దాటింది.**

- దేశంలోని పలు ప్రాంతాల్లో 'అమ్మ పేరిట ఓ మొక్క' కార్యక్రమం జోరుగా సాగుతున్న నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ కొత్త రికార్డును సృష్టించింది. ఈ నగర పరిధిలో 24 గంటల్లోనే 12 లక్షలకు పైగా మొక్కలు నాటారు. దీంతో రేవతి హిల్స్ పరిసర నిర్మానుష్య ప్రాంతాలు ఇప్పుడు పచ్చదనం సంతరించుకుంటున్నాయి.
- ఈ కార్యక్రమం కింద రాజస్థాన్‌లోని జైసల్మేర్ ప్రత్యేక రికార్డు నెలకొల్పింది. ఇక్కడి ఒక మహిళా బృందం కేవలం ఓ గంటలో 25 వేల మొక్కలు నాటింది.
- బీహార్‌లో 'జీవిక స్వయం సహాయ బృందం' మహిళలు పండ్ల మొక్కలకు ప్రాధాన్యంతో మొత్తం 75 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
- 'అమ్మ పేరిట ఓ మొక్క-భూమాత, మా తల్లి కోసం ఓ ముందడుగు' (ఏక్ పేడ్ మా కే నామ్-హమారీ మా ఔర్ ధర్తీ మా కే లియే ఏక్ కదమ్) నినాదంతో 2024 సెప్టెంబరు 30 నాటికి 80 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం 5 రోజులు ముందుగానే.. అంటే- సెప్టెంబర్ 25న నెరవేరింది.
- ఒక్క గంటలో 5 లక్షలకు పైగా మొక్కలు నాటిన రికార్డు- కేంద్ర పర్యావరణ-అటవీ-వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పరిధిలోని 'టెరిటోరియల్ ఆర్మీ'కి చెందిన '128 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్', 'ఇకాలజీ టాస్క్ ఫోర్స్ యూనిట్' ఒకే ఒక గంటలో ఈ ఘనతను సాధించాయి.
- టెరిటోరియల్ ఆర్మీ యూనిట్ సాధించిన ఘనతను లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించింది. ఈ మేరకు 'ఒక గంటలో అత్యధికంగా మొక్కలు నాటిన బృందం', 'ఒక గంటలో అత్యధికంగా మొక్కలు నాటిన మహిళల బృందం', 'ఒకే ప్రదేశంలో ఒకే సమయాన ప్రజలు అత్యధికంగా మొక్కలు నాటడం' వంటి రికార్డులు నమోదు చేసింది.
- ఈ కార్యక్రమం కింద మొక్కలు నాటడంలో వివిధ మంత్రిత్వ శాఖలు సమష్టిగా కృషి చేశాయి.
- ఈ కార్యక్రమానికి సాంకేతిక తోడ్పాటు కింద 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరిట ఒక యాప్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. ఫోటోల అప్‌లోడ్, ప్రదేశం ట్యాగింగ్, తమ తల్లి గౌరవార్థం ఒక మొక్క నాటడం లేదా అంకితం చేయడం కోసం 'కార్బన్ క్రెడిట్ ట్రాకింగ్' వంటి సదుపాయాల కల్పన ఈ యాప్ లక్ష్యం. ఈ యాప్ ద్వారా ప్రజలు తాము నాటిన మొక్కలు చక్కగా పెరిగేలా చూడటంతోపాటు పర్యావరణ పరిరక్షణతో అనుసంధానించవచ్చు.
- 'ఆరోగ్యకర భవిష్యత్తు' అనే దార్శనిక సూత్రమే ఈ కార్యక్రమానికి ప్రాతిపదిక. పర్యావరణ పరిరక్షణ, తల్లిపై గౌరవంతోపాటు పచ్చని భూగోళం లక్ష్యంగా ప్రతి ఒక్కరి సహకారానికి ఈ పిలుపు ప్రేరణనిచ్చింది.

అమ్మను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా ఒక మొక్కను నాటేలా ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ విజయానికి కారణం. ప్రకృతి, మాతృత్వ పోషణ శక్తిని గౌరవించడంతోపాటు భవిష్యత్తరాలకు ఆరోగ్యకర, సుస్థిర భూగోళాన్ని వారసత్వంగా అందించడంపై ఈ కార్యక్రమం హామీ ఇస్తుంది.









# బేటీ బచావో - బేటీ పఢావో

## హర్యానాలోని పానిపట్‌లో
## ప్రారంభం: 22 జనవరి 2015

కుమార్తె- దైవమిచ్చిన అమూల్య కానుక... సమాజాన్ని రూపుదిద్దడం, వివిధ రంగాల ప్రగతికి సహకారం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు తదితరాల్లో వారిదే కీలక పాత్ర. కానీ, 1961 నుంచి 2011 వరకూ దేశవ్యాప్తంగా కుమారుల సంఖ్యతో పోలిస్తే కుమార్తెల సంఖ్య తక్కువగా ఉండటం దురదృష్టకరం. ఇలాంటి పరిస్థితుల నడుమ గర్భస్థశిశువు లింగ గుర్తింపు-ఎంపిక నిరోధంపై దేశవ్యాప్త చైతన్యం, దృఢ సంకల్పం లక్ష్యంగా బాలికా సంక్షేమం-విద్య-భద్రతలకు భరోసా ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ 2015 జనవరి 22న ఓ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు 'బేటీ బచావో-బేటీ పఢావో' అనుబంధ నినాదంతో మొదలైన ఈ కార్యక్రమం ప్రజాదరణ పొందడంతోపాటు జాతీయ చైతన్యాన్ని పెంచుతూ రాజకీయంగానూ నాయకుల దృష్టిని ఆకర్షించింది. ఫలితంగా ప్రతి 1,000 మంది పురుషులకు 1,020 మంది మహిళల వంతున లింగ నిష్పత్తి మెరుగుపడింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపే ఈ విజయానికి మూలం.

## పిలుపు

ఈ దేశ ప్రధాని ఒక భిక్షువులా మీ కుమార్తెల ప్రాణరక్షణకు హామీ ఇవ్వాలని యాచిస్తున్నాడు. కుమార్తెలను మీ కుటుంబానికి గర్వకారణంగా, దేశ గౌరవానికి ప్రతీకగా పరిగణించండి. తద్వారా మాత్రమే స్త్రీ-పురుష జన సంఖ్యలో అసమతౌల్యం నుంచి మనం వేగంగా విముక్తులం కాగలం. కొడుకైనా, కూతురైనా... జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే మన కలలకు రెక్కలు కాగలరు. కాబట్టి కొడుకు, కూతురు ఇద్దరూ మన స్వప్న సాకారానికి సారథులు. యావద్దేశం ఈ సందేశాన్ని అవగతం చేసుకుంటేనే భవిష్యత్ సంక్షోభాల నుంచి మనను మనం సమష్టిగా రక్షించుకోగలం.

*(కార్యక్రమ ఆరంభంలో ప్రధాని నరేంద్ర మోదీ)*



## ప్రజా ఉద్యమం

**100**
**కోట్ల రూపాయల**

**ప్రారంభ నిధితో మొదలైన ఈ కార్యక్రమం ప్రధానంగా లింగ అసమతౌల్యత అధికంగాగల ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఉత్తరాఖండ్, పంజాబ్, బీహార్ రాష్ట్రాలపై తొలుత దృష్టి సారించింది. అయితే, నేడు పశ్చిమ బెంగాల్ మినహా దేశమంతటా ఈ పథకం అమలవుతోంది.**



- 'బేటీ బచావో-బేటీ పఢావో' అనే అనుబంధ నినాదం ఎంతో ప్రజాదరణ పొందింది. ఇప్పుడది ప్రభుత్వ ప్రాంగణాల్లోనే కాకుండా ప్రైవేట్ వాహనాలపైనా దర్శనమిస్తోంది. ఈ కార్యక్రమం ఇంటింటా ఉదయం తేనీటి వేళ, రాత్రి భోజనాల సమయంలో చర్చనీయాంశంగా మారింది.
- దేశంలో పిల్లల దత్తత గణాంకాలను పరిశీలిస్తే- దరఖాస్తుదారులు నేడు బాలికల దత్తత కోసం ఎదురుచూస్తున్నారు. అంటే- ఆడపిల్లలను దత్తత తీసుకునే వారి సంఖ్య పెరిగింది.
- ప్రతి అడుగులో, ప్రతి నిర్ణయంలో, ప్రతి దశలోనూ సవాళ్లను అధిగమించడంలో మహిళా ప్రాధాన్యంతో విధానాలు రూపొందుతున్నాయి. పుట్టుక నుంచి పోషకాహారం, పాఠశాల, ఉన్నత విద్య, ఉద్యోగం సహా చివరకు సైన్యంలో వారికి ప్రవేశం దాకా దేశ సేవ, వ్యవస్థాపన, కుటుంబ భద్రతకు హామీ లభించింది.
- ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ ప్రకారం- నవజాత శిశుదశలో లింగ నిష్పత్తి మెరుగవుతోంది. ఈ నేపథ్యంలో 2014-15 నాటికి 1000 మంది బాలురకు 918 మంది బాలికలు ఉండగా, 2023-24 నాటికి బాలికల సంఖ్య 930కి పెరిగింది.
- మాధ్యమిక పాఠశాల స్థాయిలో బాలికల నమోదు 2014-15లో 75.51 శాతం కాగా, 2021-22కల్లా 79.4 శాతానికి పెరిగింది.
- కుమార్తెల అభ్యున్నతి కోసం 2015 జనవరిలో ప్రారంభించిన 'సుకన్య సమృద్ధి' ఖాతాల సంఖ్య నేడు 4 కోట్లకు చేరగా, రూ.1.5 లక్షల కోట్లకు పైగా సొమ్ము జమ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ డిపాజిట్లపై వడ్డీ 8.2 శాతంగా ఉంది.
- బేటీ బచావో-బేటీ పఢావో పథకం అమలు తర్వాత 10 సంవత్సరాలు అంతకన్నా ఎక్కువ వయసుగల విద్యావంతులైన బాలికల సంఖ్య 15 శాతానికి పైగా పెరిగింది
- కేంద్రం అమలు చేసే 'దీనదయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవనోపాధి' పథకం కింద 90 లక్షలకు పైగా స్వయం సహాయ సంఘాలలో 10 కోట్ల మందికి పైగా మహిళా సభ్యులున్నారు. దీంతో గ్రామీణ స్థాయిలో ఉపాధి-స్వయం ఉపాధి నేపథ్యం పూర్తిగా మారింది. ప్రభుత్వం వీరిలో 2.47 కోట్ల మందిని 'లక్షాధికారి సోదరీమణులు' కాగలరని గుర్తించి, మద్దతిస్తోంది.
- మహిళా ప్రాధాన్య ప్రగతికి ప్రోత్సాహంతోపాటు బాలికలకు, మహిళలకు లబ్ధి చేకూర్చే పథకాల కోసం కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో రూ.3 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించింది.
- ఈ చర్యలన్నిటి ఫలితంగా 'ఎన్ఎఫ్‌హెచ్ఎస్'-5 ప్రకారం ఆస్పత్రులలో ప్రసవాలు 88.6 శాతానికి పెరిగాయి.
- దేశంలో 1876నాటి తొలి జాతీయ జనగణన తర్వాత నేడు తొలిసారిగా ప్రతి 1,000 మంది పురుషులకు మహిళల సంఖ్య అధికంగా నమోదైంది. ఈ మేరకు 1,000 మంది పురుషులకు 1,020 మంది మహిళలు ఉన్నట్లు 'ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5' తేల్చింది.
- అంతరిక్షంలోనూ నారీశక్తి తన ఉనికిని చాటుతోంది. ఇక దేశంలోని పైలట్లలో మహిళలు 15 శాతం కాగా, ప్రపంచంలోనే ఇది అత్యధికం కావడం విశేషం.
- నారీశక్తి వందన్ చట్టం ద్వారా లోక్‌సభ, శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ హక్కు లభించింది.
- సైనిక్ పాఠశాలలు, నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డిఎ)లలో బాలికలకు నేడు ప్రవేశం లభిస్తోంది.





# స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బిఎమ్)

**ప్రారంభం: 2 అక్టోబరు 2014; న్యూఢిల్లీ**

**"స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బిఎమ్) విజయం నాది కాదు... నేనెప్పుడూ ఆ విధంగా చెప్పను కూడా... ఇది పౌరులందరి భాగస్వామ్యంతోనే సాధ్యమైంది. దేశంలో 100 మంది మహాత్మా గాంధీలు లేదా 1,000 మంది నరేంద్ర మోదీలు ఏకమైనా ఈ స్వప్న సాకారం అసాధ్యమే. దేశ పౌరులందరూ భాగస్వాములైన కారణంగానే ఈ కల వాస్తవ రూపందాల్చింది. పరిశుభ్రత అనేది నేడొక పదంగా కాకుండా.. ఓ జీవన విధానంగా మారింది. ఒక ప్రధానమంత్రి ఎర్రకోట పైనుంచి 'పరిశుభ్రత-మరుగుదొడ్డి' అనే పద ప్రయోగం చేస్తారని, ఆ కృషిలో ప్రజా భాగస్వామ్యానికి పిలుపునిస్తారని ఆనాడు ఎవరూ ఊహించి ఉండరు.**

## పిలుపు

సోదర సోదరీమణులారా! పరిశుభ్రతకు మహాత్మా గాంధీ ఎంతో ప్రాధాన్యమిచ్చేవారు. అందుకే, 2019లో మహాత్ముని 150వ జయంతి వేడుకల సమయాన మన ఊరు, నగరం, వీధి-తాలూకా, పాఠశాల, ఆలయం, ఆస్పత్రి తదితరాల్లో అపరిశుభ్రతకు చోటివ్వరాదని మనం ప్రతిన చేద్దామా? ఇందులో ప్రభుత్వం ఒక్కటే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా తప్పనిసరి కాబట్టి, మనమంతా సమష్టిగా కృషి చేయాలి. మనం 21 ఒకటవ శతాబ్దంలో జీవిస్తున్నాం. కానీ, ఇప్పుడు కూడా మన తల్లులు, సోదరీమణులు బహిర్భూమికి వెళ్లాలంటే చీకటయ్యేదాకా ఎదురుచూసే దుస్థితి మనకు మనోవేదన కలిగించదా? మహిళల గౌరవం మనందరి బాధ్యత కాదా? గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన తల్లులు, సోదరీమణులు బహిర్భూమికి వెళ్లేదాకా పంటి బిగువున ఎంతటి నరకం అనుభవిస్తారో తెలుసా? దీనివల్ల ఎన్ని రకాలుగా వారు అనారోగ్యం బారిన పడుతున్నారో మనం ఎన్నడైనా ఆలోచించామా! మన తల్లులు, సోదరీమణుల ఆత్మగౌరవం కోసం మనం మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయలేమా?

*(ఎర్రకోట నుంచి 2014 ఆగస్టు 15న ప్రధాని నరేంద్ర మోదీ)*



## ప్రజా ఉద్యమం

**దేశంలో 4.5 లక్షలకు పైగా**

**అంటే- 75 శాతం గ్రామాలు 'స్వచ్ఛ భారత్ మిషన్-గ్రామీణ' కార్యక్రమం రెండో దశలో తమకుతాము 'ఒడిఎఫ్ ప్లస్ (+)'గా ప్రకటించుకున్నాయి. రెండోదశ కింద 2024-25 నాటికి సాధించాల్సిన లక్ష్యాల దిశగా ఇదొక కీలక ముందడుగు.**



- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతోపాటు ప్రజలతో అనుసంధానం ద్వారా 'స్వచ్ఛ భారత్ మిషన్' దేశం నలుమూలలా విస్తరించింది. ప్రస్తుత 21వ శతాబ్దంలో ప్రవర్తన మార్పు దిశగా ఇలాంటి మరో ఉద్యమం ప్రపంచంలోని ఏ దేశంలోనూ రాలేదు.
- ప్రపంచంలో అతిపెద్ద, అత్యంత విజయవంతమైన సమష్టి భాగస్వామ్యానికి ప్రతీక స్వచ్ఛ భారత్. ఇది ఈ శతాబ్దపు ప్రజా ఉద్యమం... ప్రస్తుత 21వ శతాబ్దపు భారత్‌పై అధ్యయనం నిర్వహిస్తే 'ఎస్‌బిఎం' కచ్చితంగా ఒక చిరస్మరణీయ కార్యక్రమంగా నిలిచిపోతుంది.
- ఈ ఏడాది (2024) 'పరిశుభ్రతే సేవ పక్షోత్సవాల కింద నిర్వహించిన 27 లక్షలకు పైగా కార్యక్రమాల్లో 28 కోట్ల మంది ప్రజలు పాల్గొన్నారు.
- ప్రవర్తన మార్పుపై 'ఎస్‌బిఎం' ప్రభావం స్పష్టంగా కనిపించింది. లోగడ రోడ్లపై చెత్త విసిరేయడం పరిపాటి కాగా, నేడు ఇంటింటా చెత్త సేకరణ సాగుతుంటే- ప్రజలు తమ ఇళ్లలో తడి, పొడి చెత్తకు వేర్వేరు చెత్తకుండీలు కూడా ఏర్పాటు చేసుకున్నారు.
- ఎక్కడంటే అక్కడ చెత్త వేయవద్దని పిల్లలు నేడు తమ పెద్దలకు- తాత, అవ్వలకు చెబుతున్నారు.
- నగర యువత కూడా ఈ కార్యక్రమానికి వివిధ రూపాల్లో తమవంతు సహకరిస్తున్నారు. కొందరు వ్యర్థం నుంచి అర్థం సృష్టిస్తుంటే, మరికొందరు పరిశుభ్రతపై అవగాహన కల్పనలో నిమగ్నమయ్యారు.
- ఏక వినియోగ ప్లాస్టిక్ నిర్మూలనకు పిలుపుతో కోట్లాది ప్రజలు నేడు జనపనార సంచులు వాడుతున్నారు.
- పదేళ్ల కిందట మన జనాభాలో 60 శాతానికిపైగా బహిరంగ మలవిసర్జన చేసే దుస్థితి ఉండేది. కానీ, గత దశాబ్దంలో 12.28 కోట్లకుపైగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో 40 శాతంకన్నా దిగువనగల ఈ సదుపాయం ఇప్పుడు 100 శాతానికి విస్తరించింది. 'ఇజ్జత్ ఘర్' అంటే- మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు వినియోగంపై సామాన్యులలో అవగాహన కూడా పెరిగింది.
- దేశంలోని 2.95 లక్షలు గ్రామాలు.. అంటే- దాదాపు 50 శాతం 'ఒడిఎఫ్ + ఆదర్శ గ్రామాలు'గా ప్రకటించుకున్నాయి. ఈ మేరకు 14 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని గ్రామాలన్నీ 'ఒడిఎఫ్ +' స్థాయిని సాధించగా, 4 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని గ్రామాలన్నీ 'ఒడిఎఫ్ + ఆదర్శ గ్రామాల' హోదా పొందాయి.
- స్వచ్ఛ భారత్ మిషన్-గ్రామీణ కార్యక్రమం రెండో దశలో 2025కల్లా అన్ని గ్రామాలనూ 'ఒడిఎఫ్ +'గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యనిర్దేశం చేసుకుంది.
- పరిశుభ్రత నేడు జీవనశైలిలో అంతర్భాగం కావడంతో అపరిశుభ్రత సంబంధిత వ్యాధుల వ్యాప్తి చాలావరకూ తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రశంసించాయి.
- మరుగుదొడ్ల నిర్మాణంతో భారత్‌లో 90 శాతానికి పైగా మహిళలు సురక్షితంగా ఉన్నారని 'యునిసెఫ్' నివేదిక పేర్కొంది.
- పరిశుభ్ర సాంకేతికతకు సంబంధించి 5,000కు పైగా అంకుర సంస్థలు నమోదైన నేపథ్యంలో ఈ దశాబ్దం చివరికల్లా ఈ రంగంలో 65 లక్షల ఉద్యోగాల సృష్టి సాధ్యమవుతుంది. ఇందులో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రధాన పాత్ర పోషిస్తుందనడంలో సందేహం లేదు.





# భారత్ సొంత డిజిటల్ లావాదేవీల ఏకీకృత చెల్లింపు వేదిక (యుపిఐ)

**ప్రారంభం: 11 ఏప్రిల్ 2016**

'యుపిఐ' 2016దాకా మన దేశ పౌరులకు తెలియని పదం. కానీ, అదే ఏడాది ఏప్రిల్ 11న ఇది ప్రారంభమయ్యాక దీని వినియోగం క్రమంగా పెరుగుతూ వచ్చింది. అటుపైన 2016 నవంబరులో పెద్ద నోట్ల రద్దు తర్వాత డిజిటల్ లావాదేవీల వ్యవస్థ ప్రజలకు ఎంతో ఉపశమనం కల్పించింది. ప్రభుత్వం దీన్ని ప్రోత్సహించడంతో వ్యాపార వర్గాలు కూడా ప్రతి స్థాయిలోనూ దీనికి తోడ్పాటుగా వివిధ పథకాలు ప్రవేశపెట్టాయి. ఇందులో భాగంగా తొలుత ప్రతి లావాదేవీపై వినియోగదారుకు కొంత నగదు ప్రోత్సాహకం (క్యాష్‌బ్యాక్) ఇవ్వడం ప్రారంభించాయి. ఆ తర్వాత 2016 డిసెంబరులో 'భీమ్'-యూపిఐ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాలక్రమంలో డిజిటల్ చెల్లింపులపై ప్రజల్లో నమ్మకం ఇనుమడించింది. నాటినుంచీ కేవలం ఎనిమిదేళ్లలో ఇది ఎంత విస్తృతమైందంటే- ప్రపంచ డిజిటల్ చెల్లింపుల్లో 46 శాతం మన దేశంలోనే నమోదయ్యే స్థాయికి చేరింది. డిజిటల్ చెల్లింపులపై ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేయడంతో నేడు ఆటో డ్రైవర్లు, కూరగాయల విక్రేతలు, భవన నిర్మాణ కార్మికులు కూడా ఈ సదుపాయాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారు....




## పిలుపు

దీనికి సంబంధించి విస్తృత ఏర్పాట్లతోపాటు ఈ విధానాన్ని భారీ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై భాగస్వాములంతా కృషి చేయాలన్నది నా అభ్యర్థన. వీలైనంత ఎక్కువ సంఖ్యలో ఖాతాదారులను డిజిటల్ విధానంతో అనుసంధానించేలా దేశంలోని బ్యాంకులన్నీ లక్ష్యనిర్దేశం చేసుకోవాలి.

ఈ నేపథ్యంలో బ్యాంకు అనుసంధానంగల గ్రామాల్లోని చిన్న వ్యాపారులు, చిరు వర్తకులకు నాదొక విజ్ఞప్తి. మీరంతా సమష్టిగా దీన్ని ఆచరణలో పెడతారని ఆశిస్తున్నాను. ప్రతి నగరం లేదా గ్రామంలోని బ్యాంకు శాఖలు తమ పరిధిలోగల కనీసం 100 మంది వ్యాపారులతో సంయుక్తంగా 100 శాతం డిజిటల్ లావాదేవీలు నిర్వహించే వ్యవస్థను రూపొందించాలి. ఈ చిన్న ప్రయత్నంతో ఎంతటి పెను విప్లవానికి మనం పునాది వేయగలమో మీరే ఊహించుకోండి.

దీనికోసం ఏదో ఒక చట్టం, నిబంధన రూపొందించాల్సిన అవసరం లేదని చెప్పగలను. ఎందుకంటే మీరు దాని ప్రయోజనాలను గమనించాక 100 నుంచి 200 శాతానికి లావాదేవీలను పెంచాల్సిందిగా నేను మళ్లీ ఎవరినీ ఒప్పించాల్సిన అవసరం ఉండదు.

*(నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి)*

## ప్రజా ఉద్యమం

- సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలు (డిపిఐ) దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. ఇప్పుడు చిన్నచిన్న గ్రామాల్లోని చిరు వర్తకులు కూడా డిజిటల్ లావాదేవీలు నిర్వహిస్తున్నారు. సౌలభ్యంతోపాటు లావాదేవీల్లో వేగం కూడా ఇందుకు కారణం.
- 'యుపిఐ' ప్రవేశంతో ప్లాస్టిక్ కార్డులు, 'పాయింట్-ఆఫ్-సేల్' (పిఒఎస్) యంత్రాల పాత్ర కనిష్ఠ స్థాయికి తగ్గింది. ఇప్పుడు వీధివీధినా 'యుపిఐ' చెల్లింపులు సర్వసాధారణమయ్యాయి.
- దేశంలోని 1,73,060కి పైగా పంచాయతీలకు 'యుపిఐ' ద్వారా వసూళ్లు నిర్వహించే సామర్థ్యం ఉంది. మరోవైపు 5 లక్షలకు పైగా సార్వత్రిక సేవా కేంద్రాలు కూడా డిజిటల్ సేవలు, చెల్లింపుల సౌలభ్యం కల్పిస్తున్నాయి.
- దేశవ్యాప్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో 'యుపిఐ' లావాదేవీల సంఖ్య 8,566 కోట్లు. కాగా, 2022-23లో 8,371 కోట్లు నమోదైతే... 2017-18లో కేవలం 92 కోట్లు మాత్రమే కావడం గమనార్హం.
- అలాగే 2024-25 తొలి 6 నెలల్లో లావాదేవీల విలువ రూ.122 లక్షల కోట్లు కాగా, 2022-23లో రూ.139 లక్షల కోట్లు. అయితే, 2017-18లో ఈ లావాదేవీల విలువ రూ. ఒక లక్ష కోట్లు మాత్రమే.
- ఇక 2017-18లో డిజిటల్ చెల్లింపు లావాదేవీల సంఖ్య 2,071 కోట్లు కాగా, 2023-24లో 44 శాతం 'సిఎజిఆర్'తో 18,737 కోట్లకు పెరిగాయి.
- ఇక 2017-18లో రూ.1,962 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదు కాగా, 2023-24లో 11 శాతం 'సిఎజిఆర్'తో రూ.3,659 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.
- 'ఎసిఐ' వరల్డ్ వైడ్ రిపోర్ట్-2024 ప్రకారం- 2023లో ప్రపంచవ్యాప్త ప్రత్యక్ష డిజిటల్ లావాదేవీల్లో దాదాపు 49 శాతం భారత్‌లోనే నమోదయ్యాయి.
- భారత రిజర్వు బ్యాంకు తన చెల్లింపు విజన్ డాక్యుమెంట్-2025లో అంతర్జాతీయీకరణ మూల స్తంభాల సంబంధిత ప్రధాన లక్ష్యాల్లో 'యుపిఐ', 'రూపే' కార్డుల ప్రపంచ స్థాయి విస్తరణకు అగ్రస్థానం ఇచ్చింది.
- 'యుపిఐ' పరిధి విస్తరణలో భాగంగా ఇతర దేశాల వేగవంతమైన చెల్లింపు వ్యవస్థలతో అంతర సంధానంతోపాటు విదేశాల్లోని వ్యాపార ప్రాంగణాల్లో 'క్యుఆర్' కోడ్‌లతో 'యుపిఐ' యాప్‌లకు ఆమోదం పెంపు, ఇతర దేశాల్లోని ఇదే తరహా మౌలిక సదుపాయాలతో 'యుపిఐ' సంధానం వగైరాలకు రిజర్వు బ్యాంకు వీలు కల్పించింది.
- భారత్ 'యుపిఐ' ప్రస్తుతం భూటాన్, సింగపూర్, 'యుఎఇ', ఫ్రాన్స్, మారిషస్, శ్రీలంక, నేపాల్ దేశాల్లోనూ అమలవుతోంది.
- జన్‌ధన్ బ్యాంకు ఖాతా, ఆధార్, మొబైల్ ఫోన్ (జామ్ త్రయం) ద్వారా దేశంలో చిట్టచివరి అంచెదాకా సేవా ప్రదానం సాధ్యమైంది. ఈ విధానం ద్వారా ఇప్పటిదాకా రూ.34 లక్షల కోట్లు, అంటే 400 బిలియన్ డాలర్లకు పైగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమయ్యాయి.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 జూలై 1న 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించడంతో దేశంలో డిజిటలీకరణ పయనం ఊపందుకుంది.
- ఈ కార్యక్రమం ఇప్పుడు దేశంలోని మెట్రో నగరాలను దాటి 2, 3 అంచెల నగరాల్లోనూ ప్రభావం చూపుతోంది.
- ఆధార్, 'యుపిఐ', డిజిలాకర్, ఉమంగ్, జీవన్ ప్రమాణ్ తదితర సార్వజనీన డిజిటల్ వేదికల విజయం అసాధారణం.
- కోవిడ్ కాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద టీకాల కార్యక్రమాన్ని 'కోవిన్' వేదిక ద్వారా భారత్ నిర్వహించింది. మరోవైపు సాంకేతికత వినియోగంతో పారదర్శకత పెరుగుతోంది; అవినీతి అంతమవుతోంది; ప్రభుత్వంపై ప్రజల నమ్మకం ఇనుమడిస్తోంది.








# అంతర్జాతీయ యోగ దినోత్సవం

**ప్రారంభం: 21 జూన్ 2015**

మనోశరీరాల సమన్వయానికి, శారీరక-మానసిక-ఆధ్యాత్మిక కార్యకలాపాల సమ్మేళనానికి సాధనమే యోగ. ఇది 5,000 ఏళ్లనాటి ప్రాచీన భారత సంప్రదాయం. అయితే, స్వాతంత్ర్యానంతరం యోగ విధానం, సంప్రదాయాల అభివృద్ధిపై సముచిత శ్రద్ధ చూపలేదు. అవగాహన లోపం, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల యోగ వెనుకబడింది. భారత్ నుంచి అందిన ఈ కానుకను ప్రపంచం నేడు భారీ స్థాయిలో స్వీకరిస్తోంది. యోగపై ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదనకు రికార్డు స్థాయిలో మద్దతు లభించడమే ఇందుకు నిదర్శనం. తదనుగుణంగా ప్రపంచమంతటా 'అంతర్జాతీయ యోగ దినోత్సవం' (ఐడివై) నిర్వహణ మొదలైంది. ప్రజలందరితోపాటు యోగ ప్రాధాన్యం తెలిసిన వారు వేగంగా దానితో మమేకమవుతున్నారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాల్లో యోగ బోధకులతోపాటు యోగ తరగతుల సౌలభ్యం పెరిగింది. అనేక సందర్భాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు ఈ విధంగా ప్రపంచాన్ని ప్రభావితం చేసింది....

## పిలుపు

మన ప్రాచీన సంప్రదాయం ప్రపంచానికిచ్చిన అమూల్య కానుక యోగ. మనస్సు, శరీరం, ఆలోచన, కార్యాచరణల మధ్య సమతౌల్యానికి ఇది ప్రతీక. మన ఆరోగ్యం-శ్రేయస్సుకు ఇదొక విలువైన సమగ్ర విధానం. యోగ అంటే- కేవలం వ్యాయామం కాదు... ప్రపంచంతో, ప్రకృతితోనే కాకుండా మనతోమనం మమేకమయ్యే మార్గం. అందువల్ల వ్యక్తులకే కాకుండా యావత్ మానవాళికి ఆరోగ్యకర విధానాలు సహా మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ఈ జీవనశైలిని ఎంచుకోవడం అత్యంత అవశ్యం.

*2014 సెప్టెంబరులో ఐక్యరాజ్య సమితి 69వ సర్వసభ్య సమావేశం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం*



## ప్రజా ఉద్యమం

- 'మన కోసం-సమాజం కోసం యోగ' ఇతివృత్తంగా 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని 2024 జూన్ 21న నిర్వహించుకోగా, జమ్ము, కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ప్రధాన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహించారు.
- ఆరోగ్య ప్రాధాన్యాన్ని నొక్కిచెప్పే సమగ్ర ఉద్యమంగా యోగను రూపుదిద్దడమే 'ఐడివై' లక్ష్యం. ఇది సరిహద్దులు, సంస్కృతులకు అతీతంగా ప్రపంచ ఆరోగ్యాన్ని, శాంతిని ప్రోత్సహిస్తుంది. శాంతి-శ్రేయస్సు నిండిన ప్రపంచానికి మనల్ని చేరువ చేస్తుంది.
- అంతర్జాతీయ యోగ దినోత్సవంపై ఐక్యరాజ్య సమితిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదనకు రికార్డు స్థాయిలో 193 సభ్య దేశాలు మద్దతు ప్రకటించాయి.
- గడచిన పదేళ్లలో అంతర్జాతీయ యోగ దినోత్సవం 4 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్' రికార్డులు సృష్టించింది. యోగ ప్రజా ఉద్యమంగా మారడాన్ని, దానికి గల విశేష ప్రజాదరణను ఇది స్పష్టం చేస్తోంది.
- ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో 2015 నాటి తొలి 'ఐడివై' సందర్భంగా 35,985 మంది భారతీయులు ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి యోగాభ్యాసంలో పాల్గొన్నారు. అప్పటినుంచీ ప్రపంచం నలుచెరగులా యోగలో పాల్గొనేవారి సంఖ్య ఏటా పెరుగుతూ 2023లో ఏకంగా 23.4 కోట్ల మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.
- 'ఐడివై'తోపాటు యోగకు ప్రాచుర్యం కల్పించే దిశగా "భువన్, నమస్తే యోగ, వై బ్రేక్" వంటి యాప్‌లు ప్రారంభమయ్యాయి. ప్రపంచవ్యాప్త యోగ ప్రియుల అవసరాల దృష్ట్యా 'వై బ్రేక్' (Y Break App) రూపొందింది.
- జాతీయ ఆయుష్ మిషన్ కింద దేశవ్యాప్తంగా ఇప్పటికే 10 వేల ఆయుష్ ఆరోగ్య-శ్రేయో కేంద్రాలు పనిచేస్తుండగా మరో 12,500 కేంద్రాల ప్రారంభానికి సన్నాహాలు సాగుతున్నాయి.
- దేశంలోని అన్ని వైద్య కళాశాలల్లో యోగ విభాగాల ఏర్పాటుసహా శిక్షకుల నియామకానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.
- విద్యార్థులను స్వీయ-నిర్దేశిత విద్యవైపు ప్రోత్సహించేలా 'గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్-2023'లో ప్రభుత్వం యోగను చేర్చింది. విద్యార్థులకు 10 రోజుల యోగ మాడ్యూల్‌ను తప్పనిసరి చేయడమేగాక 'ఎంబిబిఎస్' కోర్సు ప్రారంభంలో దీన్ని ప్రాథమిక పాఠ్యాంశంగా చేర్చింది.
- గత 9 సంవత్సరాల్లో దేశ సంప్రదాయ వైద్య రంగంలో 8 రెట్లు వృద్ధి నమోదైంది.
- ఆయుష్, యోగ ప్రభావాన్ని యావత్ ప్రపంచం గుర్తించింది. కాబట్టే భారత్ వంటి వర్ధమాన దేశంలో తొలి 'సంప్రదాయ వైద్యవిధానాల అంతర్జాతీయ కేంద్రం' గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఏర్పాటైంది.
- ప్రపంచ ఆరోగ్య సంస్థలోని 157 సభ్య దేశాల్లో 97 సంప్రదాయ వైద్య జాతీయ విధానాలను అమలు చేస్తుండగా, వాటిపై భారత్ ప్రభావం క్రమంగా పెరుగుతోంది.
- యోగ, ఆయుష్ రంగాల్లో మన పరిశోధనల సంఖ్య పెరిగింది. 'ఆయుష్ రీసెర్చ్ పోర్టల్'లో యోగ, ప్రకృతి వైద్యంపై దాదాపు 1,426 పరిశోధనలు నమోదు కావడం ఇందుకు నిదర్శనం.

### విస్తరిస్తున్న యోగ మార్కెట్

**దేశంలో 'రిటైల్ ఫిట్‌నెస్ సర్వీస్ మార్కెట్' విలువ 2.6 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే యోగ మార్కెట్ విలువ 80 బిలియన్లుగా ఉందని అంచనా. కోవిడ్-19 సమయంలో యోగ సంబంధ పరికరాల మార్కెట్‌లో 154 శాతం వృద్ధి నమోదైంది.**







# వైకల్య పీడితులకు 'దివ్యాంగులు'గా గుర్తింపు

**ప్రారంభం: 27 డిసెంబరు 2015**

వివిధ ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయే వారెందరో ఉంటారు. మరికొందరు పుట్టుకతో వైకల్య పీడితులవుతారు. వీరిని ప్రపంచవ్యాప్తంగా రకరకాల పదాలతో సంబోధిస్తుంటారు. అయితే, ఈ పద ప్రయోగంపై సదా ఒక ఆలోచన సాగుతూ వస్తోంది. వారిని సంబోధించే మంచి పదాలు లేవని, వాడుకలోగల 'వికలాంగులు' అనే పదం గౌరవప్రదమైనదిగా అనిపించడం లేదనే భావన ఉంది. అందుకే ఆకాశవాణి ద్వారా ప్రతి నెలా ప్రసారమయ్యే తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో- ఇకపై వారిని 'దివ్యాంగులు'గా పిలుద్దామంటూ ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా ఉద్యమం

- దివ్యాంగ హక్కుల చట్టం-2016 (ఆర్‌పిడబ్ల్యుడి)కు ఆమోదం. వారికోసం ప్రత్యేక క్యూలైన్లు, ఇంటి వద్దనుంచే ఓటు హక్కు వినియోగం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై బ్రెయిలీ లిపి వంటి సౌకర్యాలు సహా ఇతరత్రా అనేక చర్యలను మన ఎన్నికల ప్రక్రియలో జోడించారు.
- ఈ వర్గంవారికి విద్యాపరమైన రిజర్వేషన్ 3 నుంచి 5 శాతానికి పెరిగింది.
- భారతీయ సంకేత భాష పరిశోధన-శిక్షణ కేంద్రం, జాతీయ మానసిక ఆరోగ్య పునరావాస సంస్థ సానుకూల కార్యక్రమాలు చేపట్టాయి.
- దివ్యాంగుల కోసం గ్వాలియర్‌లో దివ్యాంగ క్రీడా కేంద్రం నిర్మిస్తున్నారు.
- ప్రభుత్వం 2015లో ప్రారంభించిన 'సుగమ్య భారత్ అభియాన్' అన్ని సంస్థాగత మౌలిక సదుపాయాలు దివ్యాంగహితంగా ఉండేలా చూస్తుంది. దివ్యాంగులకు సౌలభ్యం ఇకపై కరుణాపూరితమో, సంక్షేమ పథకమో కాదు... అది వారి హక్కు.
- సుగమ్య భారత్ కార్యక్రమం కింద దివ్యాంగుల సౌలభ్యం దిశగా భౌతిక-వర్చువల్ మౌలిక సదుపాయాలను ప్రభుత్వం మెరుగుపరుస్తోంది. వారి సౌలభ్య హక్కును సామాన్య ప్రజలు కూడా ఇప్పుడు గౌరవిస్తున్నారు.
- పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో ర్యాంప్‌లు, సులభ పార్కింగ్, సౌలభ్య లిఫ్టులు లేదా బ్రెయిలీ లిపి వంటివి ఏవైనప్పటికీ అనేక రకాలుగా ప్రభుత్వం వారికి జీవన సౌలభ్యం కల్పిస్తోంది. ఇవన్నీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలంటే ఆవిష్కరణలు, సాంకేతిక ప్రగతి, సదుపాయాలు అవశ్యం.. అన్నిటికీ మించి అవగాహన పెరగాలి... కాబట్టే, కేంద్ర ప్రభుత్వం ఈ కార్యాచరణను స్వీకరించి, సవాళ్ల పరిష్కారానికి సిద్ధమైంది.

## పిలుపు

దైవ సృష్టిలో శారీరకంగా ఏదైనా లోపంగల, పాక్షిక వైకల్యం లేదా ఒకటిరెండు అవయవాలు సరిగా పనిచేయని స్థితిలో ఉన్నవారిని మనం 'వికలాంగులు'గా గుర్తించి, సంబోధిస్తుంటాం. కానీ, మన దృష్టికి వికలాంగులుగా అనిపించినా, వారిలో ఏదో ఒక అదనపు శక్తి కనిపించడం మనకు అనుభవమే. అందుకే... మన దేశంలో 'వికలాంగులు' అని కాకుండా 'దివ్యాంగులు'గా వారినెందుకు సంబోధించరాదనే ఆలోచన నా మదిలో మెదిలింది.

ఆ వ్యక్తులలో దివ్యత్వం గల ఒకటి లేదా అంతకన్న ఎక్కువ అవయవాలు ఉండవచ్చు... వారిలోని దైవిక శక్తి మనలాంటి సాధారణ వ్యక్తులలో ఉండదు. అందుకే ఈ పదం నాకెంతో ప్రియమైనది... నా దేశ పౌరులు ఇకపై "దివ్యాంగులు" అనే పదానికి ఎందుకు ప్రాచుర్యం కల్పించకూడదు? అందుకే, ప్రజానీకం దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని ఆశిస్తున్నాను.

*(నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి)*



## మార్కెట్ ధరకు గ్యాస్ కొనుగోలు దిశగా 'గివ్ ఇట్ అప్' ఉద్యమం

**ప్రారంభం: 27 డిసెంబరు 2015**

ఏ రాజకీయ పార్టీ ఏడాదికి ఎన్ని గ్యాస్ సిలిండర్లు ఇస్తుందనే చర్చ ఒకప్పుడు అత్యంత కీలక ఎన్నికల అంశంగా ఉండేది. ఎవరి ఆలోచనలైనా ఇంతకుమించి ముందుకు సాగేవి కావు. అయితే, ప్రధాని నరేంద్ర మోదీ విభిన్న మార్గం ఎంచుకున్నారు... అది ప్రజలను విశ్వసించడమే! ఆ మేరకు ఏటా రూ.1,500 లేదా 2,000 భారం మోయగలిగేవారు వంటగ్యాస్ రాయితీని స్వచ్ఛందంగా ఎందుకు వదులుకోరాదు? అని ఆయన ప్రశ్నించారు. తద్వారా కొందరు పేదలకు సాయం అందుతుందని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ వినతిపై స్పందించిన కోటి మందికి పైగా వినియోగదారులు గ్యాస్ రాయితీని స్వచ్ఛందంగా వదులుకున్నారు.

### పిలుపు

ఆర్థిక స్థోమతగల వారికి రాయితీలు ఎందుకని గత పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించాం. ఈ అంశంపై క్లుప్తంగా చర్చించాం... అయితే, ఈ సంక్షిప్త ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా 2.80 లక్షల మంది సానుకూల స్పందన వెలిబుచ్చారు. వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ... స్థోమతగల వారు వంటగ్యాస్ రాయితీ వదులుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మరొకరికి ఇవ్వడంలో ఎంతో ఆనందం, సంతృప్తి ఉన్నాయి. మీరు గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ వదులుకుంటే ఆదా అయ్యే సొమ్ముతో కొందరు పేదలకు ప్రయోజనం కలుగుతుంది. మీ జీవితంలో అదెంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇస్తుంది. ఆ మేరకు "గివ్ ఇట్ అప్" ఉద్యమంలో భాగస్వాములై హుందాగా ముందుకొచ్చి గ్యాస్ రాయితీని వదులుకుందాం. తద్వారా కొత్త లక్ష్యాల సాధనతో కొత్త రికార్డులు నెలకొల్పడానికి సహకరించాలని ప్రజలందరికీ నా అభ్యర్థన. మీరు వదులుకునే రాయితీతో పేదలకు సిలిండర్లు అందజేస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

*(నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి)*

### ప్రజా ఉద్యమం



**1.13 కోట్ల** మంది గ్యాస్ వినియోగదారులు 'గివ్ ఇట్ అప్' పథకం కింద సబ్సిడీ వదులుకున్నారు.

- **సబ్సిడీ త్యాగం:** వంటగ్యాస్ రాయితీని అధికారికంగా రద్దు చేసే బదులు ప్రజలే స్వచ్ఛందంగా వదులుకునేలా ప్రధాని ప్రోత్సహించారు. దీనిపై విస్తృత ప్రచారం చేపట్టడంతో లక్షల మంది సబ్సిడీని త్యజించారు. ఇలా ఆదా అయ్యే నిధులను వంటగ్యాస్ పొందడంలో నిజంగా సాయం అవసరమైన వారికోసం మళ్లించడం సాధ్యమైంది.
- ఈ పథకం వల్ల దేశంలో నేడు ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) లబ్ధిదారుల సంఖ్య 10.35 కోట్లకు చేరింది. మరో మూడేళ్లలో 75 లక్షల కనెక్షన్లు ఇచ్చేవిధంగా పథకం విస్తరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.
- ఈ పథకం మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసింది. వంటగ్యాస్ సౌలభ్యంతో ఇకపై కట్టెలు లేదా ఇతర సంప్రదాయ ఇంధన వనరుల సేకరణ భారం వారికి ఉండదు.
- 'పిఎంయువై'తో దేశంలో వంటగ్యాస్ సదుపాయం 100 శాతం సంతృప్త స్థాయికి విస్తరించింది. దీంతో మహిళల సమయం ఆదాసహా సంప్రదాయ ఇంధనాల వల్ల సోకే వ్యాధులు తగ్గుముఖం పట్టాయి.

# చిరుధాన్యాలు

**ప్రారంభం: ఐక్యరాజ్య సమితి 2023ను 'అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరం'గా ప్రకటించింది.**

భారత ప్రభుత్వ విజ్ఞప్తితో చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐక్యరాజ్య సమితి 2023ను 'అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరం'గా ప్రకటించింది. వీటికి జాతీయ, అంతర్జాతీయ డిమాండ్ సృష్టించడంతోపాటు చిరుధాన్యాల ఉత్పత్తి సహా పౌష్టికాహారం అందించడంపై ఇలా తనవంతు పాత్ర పోషించింది. చిరుధాన్యాలంటే- 'శ్రీ అన్న'... పేరిట లభించే ప్రోటీన్ సహిత, గ్లూటెన్ రహిత, తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జిఐ), సూక్ష్మపోషక- పీచు, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ తదితరాలు సహా ఫైటోకెమికల్స్ సమృద్ధ ఆహారధాన్యాలు. అందుకే, ఇది సంపూర్ణ పోషకాహారం కాగలదని నరేంద్ర మోదీ తన విజ్ఞప్తి ద్వారా స్పష్టం చేశారు..



భారత ప్రభుత్వ విజ్ఞప్తితో చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐక్యరాజ్య సమితి 2023ను 'అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరం'గా ప్రకటించింది. వీటికి జాతీయ, అంతర్జాతీయ డిమాండ్ సృష్టించడంతోపాటు చిరుధాన్యాల ఉత్పత్తి సహా పౌష్టికాహారం అందించడంపై ఇలా తనవంతు పాత్ర పోషించింది. చిరుధాన్యాలంటే- 'శ్రీ అన్న'... పేరిట లభించే ప్రోటీన్ సహిత, గ్లూటెన్ రహిత, తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జిఐ), సూక్ష్మపోషక- పీచు, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ తదితరాలు సహా ఫైటోకెమికల్స్ సమృద్ధ ఆహారధాన్యాలు. అందుకే, ఇది సంపూర్ణ పోషకాహారం కాగలదని నరేంద్ర మోదీ తన విజ్ఞప్తి ద్వారా స్పష్టం చేశారు..

## పిలుపు

ప్రపంచవ్యాప్త, సార్వత్రిక బ్రాండింగ్ దృష్ట్యా చిరుధాన్యాలు లేదా ముతక ధాన్యాలకు 'శ్రీ అన్న' పేరిట భారత్ గుర్తింపునిచ్చింది. మన దేశంలో 'శ్రీ' అనే పదానికి ఎంతో ప్రాధాన్యం ఉంది... 'శ్రీ' ఉన్నచోట శ్రేయస్సు, సంపూర్ణత కూడా ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశ సమగ్రాభివృద్ధికి 'శ్రీ అన్న' కూడా ఒక మాధ్యమంగా మారుతోంది. ఈ కృషిలో గ్రామాలతోపాటు పేదల భాగస్వామ్యం పెరుగుతోంది. ఈ రంగంలో మరింత ముందడుగు వేసేందుకు అపార అవకాశాలున్నాయి. భారత ఆహార సముదాయంలో 'శ్రీ అన్న' వాటా 5-6 శాతం మాత్రమే. కాబట్టి, దీన్ని మరింత పెంచేలా మన కృషి వేగం పుంజుకోవాలని దేశంలోని శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులను కోరుతున్నాను. దీనిపై సాధించగల వార్షిక లక్ష్యాలను మనం నిర్ణయించుకోవాల్సి ఉంది. ఇందులో భాగంగా ఆహార తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి దేశం 'పిఎల్ఐ' పథకాన్ని ప్రారంభించింది. ఈ కల నిజమయ్యేలా మనమంతా సమష్టిగా శ్రమించాలి. మధ్యాహ్న భోజనంలో 'శ్రీ అన్న'ను చేర్చడం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం సమకూర్చడంతోపాటు దానికో సరికొత్త రుచిని, వైవిధ్యాన్ని జోడించవచ్చు.

*(నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి)*

## ప్రజా ఉద్యమం

- అల్పాహారాలు, పానీయాలు, ఇడ్లీ-దోసె సమ్మేళనాలు, పిండి, బిస్కెట్లు, శిశువుల ఆహారం సహా 'శ్రీ అన్న' ఆధారిత ఉత్పత్తులను బహుళజాతి కంపెనీలు విస్తృత శ్రేణిలో ప్రవేశపెట్టాయి.
- దేశవ్యాప్తంగా 2023-24లో జొన్నలు, సజ్జలు, రాగులు, సామలు వంటి చిరుధాన్యాలు 174 లక్షల టన్నుల మేర ఉత్పత్తి కాగలవని అంచనా.
- 'శ్రీ అన్న' ఆధారిత ఆహార పదార్థాల కోసం హైదరాబాద్‌లోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ సంస్థ' "రెడీ టు ఈట్, రెడీ టు కుక్" తరహా విలువ జోడింపు సాంకేతికతలను రూపొందించింది. అలాగే 'ఈట్ రైట్' నినాదంతో 'శ్రీ అన్న' ఆహార పదార్థాల బ్రాండింగ్ కూడా చేసింది.
- చిరుధాన్య ఉత్పత్తులకు ప్రోత్సాహం దిశగా కేంద్ర ప్రభుత్వం 2022-23 నుంచి 2026-27దాకా 'పిఎల్ఐ' పథకానికి ఆమోదముద్ర వేసింది.
- చిరుధాన్యాలు సాగుచేసే 2.5 కోట్ల మంది రైతులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వినతితోపాటు ప్రజలలో పెరిగిన అవగాహన ఒక వరంగా మారింది. దేశంలో నెలవారీగా తలసరి 'శ్రీఅన్న' వినియోగం పెరిగింది.
- దేశీయాంగ-సహకార శాఖల మంత్రి అమిత్ షా పిలుపుతోపాటు అన్నిరకాల బలగాలతో లోతైన చర్చల అనంతరం కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఆహారంలో 30 శాతం మేర చిరుధాన్యాల (శ్రీఅన్న) ను చేర్చారు.
- భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలోని భారత చిరుధాన్య పరిశోధన సంస్థను ప్రభుత్వం ప్రపంచ నైపుణ్య కేంద్రంగా ప్రకటించింది.

# స్థానికం కోసం నినాదం

**ప్రారంభం: 12 మే 2020**

దేశం నలుమూలలా నేడు స్వావలంబనకు మూలమైన 'వికసిత భారత్' స్ఫూర్తి సహిత ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది. ప్రతి భారతీయుడు 'స్థానికం కోసం నినాదం' అనే తారకమంత్రానికి ప్రాధాన్యం ఇవ్వడంతో ఈ ఉద్యమం దేశమంతటా ఊపందుకుంది. ఒక బలమైన, సుస్థిర దేశానికి స్వావలంబన అత్యంత కీలకం. ఆ దిశగా ఈ ఉద్యమం ఎంతగానో దోహదం చేయగలదని రుజువైంది. ఈ సంకల్ప సాకారం లక్ష్యంగా స్థానికుల కోసం జాతి యావత్తూ గళమెత్తాలని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్బోధించారు.

## పిలుపు

మీరిప్పుడు చూస్తున్న అంతర్జాతీయ బ్రాండ్లు ఒకనాడు పూర్తిగా స్థానికమైనవే. కానీ, అక్కడి ప్రజలు వాటిని ఉపయోగిస్తూ, ప్రోత్సహించడమేగాక, తమ దేశ గర్వకారణంగా భావించడంతో ఆ ఉత్పత్తులు గ్రామాల నుంచి ప్రపంచ స్థాయికి చేరాయి. కాబట్టి, ఈ క్షణం నుంచే భారతీయులంతా స్థానిక ఉత్పత్తుల కొనుగోలుతోపాటు సగర్వంగా వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ 21వ శతాబ్దంలో ఆచార్యులు, సాధువులు, కథకులకు నాదొక వినతి. భక్తి ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి పునాదిగా మారి దానికెంతో బలాన్నిచ్చింది. అదేరీతిలో 'స్థానికం కోసం నినాదం' ద్వారా స్వావలంబనకు పునాది సిద్ధం చేసే బాధ్యత మీదే. ఆ మేరకు ఎటు ప్రయాణించినా, ఎక్కడేం మాట్లాడినా... మీ గళం ద్వారా ఈ నినాదమిచ్చే సందేశాన్ని నిరంతరం ప్రతి వ్యక్తికీ చేరవేయండి.

*(నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి)*

## ప్రజా ఉద్యమం

- ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబరు 3నాటి తన తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఖాదీని ఎక్కువగా వాడాలంటూ ప్రజలకు పిలుపునివ్వగా ఖాదీ ఓ జాతీయ ఫ్యాషన్‌గా మారింది. దీంతో 2023-24లో ఖాదీ-గ్రామీణ పరిశ్రమల వార్షిక వ్యాపార పరిమాణం రూ.1.55 లక్షల కోట్లు దాటింది. అంటే- 2014 నాటి రూ.31,000 కోట్లతో పోలిస్తే పెరుగుదల గణనీయ స్థాయిలో నమోదైంది.
- ఈ నేపథ్యంలో 2024 అక్టోబరు 2న 'గాంధీ జయంతి' సందర్భంగా న్యూఢిల్లీలోని 'ఖాదీ భవన్'లో తొలిసారి ఒకేరోజు రికార్డు స్థాయిలో రూ.2.14 లక్షల కోట్ల విలువైన ఖాదీ-గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు అమ్ముడయ్యాయి.
- ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన 'స్థానికం కోసం నినాదం', 'మేక్ ఇన్ ఇండియా', 'స్వయం సమృద్ధ భారత్' వంటి కార్యక్రమాలకు 'న్యూ ఇండియాస్ న్యూ ఖాదీ' పతాకధారిగా మారింది.
- ప్రపంచంలో దాదాపు 60 శాతం టీకాలు భారత్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయి. అంటే- నేడు ప్రపంచంలో ప్రతి రెండో వ్యాక్సిన్ 'మేడ్ ఇన్ ఇండియా'దే కావడం గమనార్హం.
- ప్రధాని నరేంద్ర మోదీ 2024 సెప్టెంబరు 29 నాటి 'మన్ కీ బాత్' కార్యక్రమం సందర్భంగా పండుగ సీజన్‌లో 'స్థానికం కోసం నినాదం', 'మేడ్ ఇన్ ఇండియా', స్థానిక ఉత్పత్తులు కొనాలని విజ్ఞప్తి చేశారు.

**ఏటా 40 కోట్ల** బొమ్మలు భారత్‌లో ఉత్పత్తి అవుతున్నాయి... అంటే- ప్రతి సెకనుకు 10 కొత్త బొమ్మతయారవుతోంది. దీంతో 2014 నాటికి రూ.224 కోట్లుగా ఉన్న బొమ్మల ఎగుమతి విలువ నేడు రూ.1,339 కోట్లకు పెరిగింది.

- 'స్థానికం కోసం నినాదం' మంత్రంతో భారత్ స్వదేశీ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తం చేసింది. ఇక దేశం నేడు ఏటా 100 మిలియన్ కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్‌ను తయారు చేస్తోంది. దీంతో యావత్ ప్రపంచాన్ని 2500 సార్లు చుట్టవచ్చు.
- రక్షణ ఉత్పాదనకు సంబంధించి భారత్ 2023-24లో రూ.1.27 లక్షల కోట్ల స్థాయికి చేరింది. నేడు 100కు పైగా దేశాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను, 90 దేశాలకు ఆయుధాలను కూడా భారత్ ఎగుమతి చేస్తోంది.
- భారత్ ఇప్పుడు ప్రపంచంలో రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా ఉంది. దేశంలో విక్రయించే ఫోన్లలో 99.2 శాతం నేడు 'మేడ్ ఇన్ ఇండియా' ముద్రతో ఉన్నవి కావడం విశేషం.



# అమృత్ సరోవర్ యోజన

**ప్రారంభం: 24 ఏప్రిల్ 2022**

**గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ 2022 ఏప్రిల్ 24న 'మిషన్ అమృత సరోవర్'కు శ్రీకారం చుట్టారు. మన 75వ స్వాతంత్ర్యం వార్షికోత్సవం నేపథ్యంలో ప్రతి జిల్లాలో 75 అమృత సరోవరాల నిర్మాణం ఈ జాతీయ కార్యక్రమ ధ్యేయం. దీంతో తొలి 6 నెలల్లోనే 25,000కు పైగా సరోవరాల నిర్మాణం పూర్తయింది. వర్షపు నీటి సమీకరణ ద్వారా భూగర్భ జలమట్టం మెరుగుపరచడం, నీటి మట్టాల నిర్వహణ ఈ పథకం ప్రధాన లక్ష్యాలు. జల సంరక్షణ దిశగా ఇదొక కీలక ముందడుగు.**



**68,863**

**అమృత సరోవరాల నిర్మాణం పూర్తి**

**85,531**

**అమృత సరోవరాలు (2023 నవంబరు 28నాటికి) ప్రారంభం**

## పిలుపు

**ఈ స్వాతంత్ర్య అమృత కాలం భారతదేశానికి స్వర్ణ శకం. అందరి కృషితో ఈ సంకల్పం నెరవేరగలదు. అయితే, ప్రజాస్వామ్య సోపానంలో క్షేత్రస్థాయిలోని పంచాయతీలు సహా ప్రజలందరి పాత్ర ఇందులో అత్యంత కీలకం. పంచాయితీలకుగల ఈ బృహత్తర పాత్రపై అవగాహన నేపథ్యంలో స్వాతంత్ర అమృత మహోత్సవాల సందర్భంగా అమృత సరోవర్ అభియాన్ ప్రారంభమైంది. ఏడాది కాలంలో... అంటే- ఆగస్టు 15 నాటికి ప్రతి జిల్లాలో కనీసం 75 అమృత సరోవరాల నిర్మాణం పూర్తికావాలి. వీటి చుట్టూ ఆయా ప్రాంతాల్లోని అమర వీరుల పేరిట వేప, రావి, మర్రి తదితర మొక్కలు నాటాలి. అమృత సరోవరాల నిర్మాణానికి శ్రీకారం చుట్టే సమయంలో కొందరు అమర వీరులతోపాటు స్వాతంత్ర్య యోధుల కుటుంబాల చేతిమీదుగా వాటికి శంకుస్థాపన చేయిస్తే బాగుంటుంది.**

***(నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి)***

## ప్రజా ఉద్యమం

- దేశవ్యాప్తంగా 2023 ఆగస్టు 15 నాటికి 50,000 అమృత సరోవరాల నిర్మాణం పూర్తి చేయాలన్నది లక్ష్యం. అయితే, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో గడువుకు ముందే... 2023 మే నెలలోనే పూర్తయ్యాయి.
- అమృత సరోవర్ అభియాన్ కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటైంది... 'మిషన్ అమృత సరోవర్'లో భాగంగా చేపట్టే కార్యకలాపాల ప్రగతిని ఇందులో చూడవచ్చు.
- ప్రతి గ్రామంలో అమృత సరోవరం నిర్మించే ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా జిల్లాకు 75 నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యనిర్దేశం చేసింది.
- ప్రస్తుతం 60,000కు పైగా సరోవరాల నిర్మాణం/పునరుద్ధరణ పూర్తయింది. భవిష్యత్తరాలకు సేవ చేసే బృహత్కార్యంలో ఇదొక భాగం.
- దీంతోపాటు ప్రభుత్వం ప్రారంభించిన 'వర్షాన్ని ఒడిసి పట్టండి' (క్యాచ్ ది రెయిన్) కార్యక్రమం కూడా ఆదర్శప్రాయ విజయం సాధించింది. ఇందులో భాగంగా ప్రతి నీటిబొట్టునూ ఆదా చేయడం సహా కుటుంబం, గ్రామం లేదా కాలనీల స్థాయిలో నీటి ఆదాపై ప్రజల్లో చైతన్యం పెంచే కృషి కొనసాగింది.
- గుజరాత్ సహా రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్ వంటి పలు రాష్ట్రాల్లో ప్రజా భాగస్వామ్యంతో వేలాది పునఃపూరక బావుల (రీచార్జి వెల్స్) నిర్మాణం మొదలైంది. ●

# ప్రపంచ సహకారతకు సరికొత్త శక్తిని అందిస్తున్న సహకార రంగం




**సహకార రంగం ప్రపంచానికి కేవలం ఆదర్శం వరకు మాత్రమే, కానీ భారత్ విషయంలో అది సంస్కృతికి ఆధారమైనది. అందుకే భారతదేశంలో సహకార సంఘాలు ఆలోచన నుంచి ఉద్యమానికి, ఉద్యమం నుంచి విప్లవానికి, విప్లవం నుంచి సాధికారత వైపు పయనించాయి. సహకార సంఘాన్ని బహుళార్థసాధక సంస్థగా మార్చే లక్ష్యంతో భారత ప్రభుత్వం దాని కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసి సహకార సంఘాల పరిధిని విస్తరించింది.**

**సహకార వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో ఢిల్లీ వేదికగా ఐసీఏ అంతర్జాతీయ సహకార సమావేశం 2024ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 25న ప్రారంభించి జాతీయ, అంతర్జాతీయ సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.**

శతాబ్దాలనాటి  పురాతన సంస్కృతిని కలిగిన మన దేశంలో సహకార సంఘాల స్థానం ప్రధానమైనది. సహకార సంఘాలు ప్రపంచానికి ఆదర్శం కావచ్చు, కానీ భారతదేశం విషయంలో ఇది సంస్కృతి, జీవన విధానానికి ఆధారమైనది. వేదాల్లో మనందరం కలిసికట్టుగా నడవాలని.., అందరిదీ ఒకే మాట ఉండాలని ఉంది. ఉపనిషత్తులలో ప్రశాంత జీవనం గురించి ప్రస్తావన ఉంది. వీటితోపాటు ఒకరికొకరి సహకార ప్రాముఖ్యతను కూడా పేర్కొంటాయి. సహకార సంఘాలకు మూలం కూడా ఇదే. దేశ రైతులు, పశుపోషకులు, మత్స్యకారులు, 8 లక్షలకు పైగా సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలతో సంబంధం ఉన్న 10 కోట్ల మంది మహిళలు, సహకార సంఘాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానించే యువత తరఫున ఐసీఏ గ్లోబల్ కోఆపరేటివ్ కాన్ఫరెన్స్‌కు వచ్చిన అతిథులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాగతం పలికారు. 2025 ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితికి కృతజ్ఞతలు తెలిపారు.will get అంతర్జాతీయ

## సహకార రంగంలో 60 శాతం మహిళలే

**ఈ శతాబ్దపు ప్రపంచ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యం ఒక ప్రధాన అంశంగా ఉండబోతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు. ఒక దేశం లేదా సమాజం మహిళలకు ఎంత ఎక్కువ భాగస్వామ్యాన్ని కల్పిస్తే, అది అంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. నేడు భారతదేశంలో మహిళల నేతృత్వంలోని అభివృద్ధి శకం నడుస్తోంది. దేశంలో సహకార రంగంలో మహిళల భాగస్వామ్యం ప్రస్తుతం 60 శాతానికి పైగా ఉంది. అనేక మహిళా సహకార సంఘాలు భారత సహకార రంగానికి బలంగా మారాయి. సహకార సంఘాల నిర్వహణలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలనేది కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం. ఈ దిశలో భాగంగా మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ చట్టాన్ని ప్రభుత్వం సవరించింది. అలాగే, బహుళ రాష్ట్ర సహకార సంఘాల బోర్డులో మహిళా సంచాలకులు ఉండటాన్ని తప్పనిసరి చేస్తూ చట్టం రూపొందించారు. అట్టడుగు వర్గాలు, ఆయా సమాజాల భాగస్వామ్యాన్ని మరింత సమ్మిళితం చేసేందుకు రిజర్వేషన్లు కల్పించారు. భారతదేశంలో 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. గత దశాబ్ద కాలంలో ఈ స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల చౌక రుణాలు అందించింది. స్వయం సహాయక సంఘాలు గ్రామాల్లో ఎంతో సంపదను సంపాదించాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో మహిళా సాధికారతకు ఇది ఒక గొప్ప ప్రతిరూపంగా స్వీకరించవచ్చు.**



**ఈ సదస్సులో భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, ఫిజీ ఉప ప్రధాని మనోవా కమికామికాతోపాటు 100 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధులు పాల్గొన్నారు.**

సహకార కూటమి (ఐసీఏ) 130 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఐసీఏ అంతర్జాతీయ సహకార సమావేశం, ఐసీఏ జనరల్ అసెంబ్లీని భారత్‌లో నిర్వహించింది. భారతదేశంలో సహకార ఉద్యమం విస్తరిస్తున్న సమయంలో ఈ సమావేశం జరగడం విశేషం. భారత్ సహకార సంస్థలు, సంఘాల అనుభవం నుండి, 21వ శతాబ్దపు కొత్త స్ఫూర్తిని తీసుకుని ప్రపంచ సహకార ఉద్యమం ముందుకు వెళ్తోంది. భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణ కూడా సహకార సంఘాల నుంచేనని, ఇది ఆర్థిక సాధికారతకు దారితీయడమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధులకు సామాజిక వేదికను అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మహాత్మాగాంధీ ప్రారంభించిన గ్రామ స్వరాజ్య ఉద్యమం, సమాజ భాగస్వామ్యానికి కొత్త ఉత్తేజాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ సహకార సంఘాలు కొత్త విప్లవానికి నాంది పలికాయి. నేడు, సహకార సంఘాలు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల విషయంలో పెద్ద బ్రాండ్లతో పోటీ పడేందుకు సహాయపడుతున్నాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్ పాల సహకార సంఘాలను ద్వారా రైతులను ఏకం చేసి స్వాతంత్ర్య పోరాటానికి సరికొత్త దిశానిర్దేశం చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉద్భవించిన అమూల్ ప్రస్తుతం అత్యుత్తమ ప్రపంచ ఆహార బ్రాండ్లలో ఒకటి. భారతదేశంలో సహకార సంఘాలు ఆలోచన నుండి ఉద్యమం, ఉద్యమం నుండి విప్లవం, విప్లవం నుండి సాధికారతకు పురోగమించాయి. నేడు కేంద్ర ప్రభుత్వం పాలనను సహకార సంఘాలతో అనుసంధానం చేయడం ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కృషి చేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నేడు భారతదేశంలో 8 లక్షల సహకార సంఘాలు ఉన్నాయి, అంటే ప్రపంచంలోని ప్రతి నాల్గవ సహకార సంఘం భారతదేశంలో ఉంది. వాటి సంఖ్య ఎంత విస్తృతంగా ఉందో... అంతే వైవిధ్యంగానూ ఉందని ప్రధాని పేర్కొన్నారు. సహకార సంఘాలు గ్రామీణ భారతంలో 98 శాతం ఉన్నాయని అన్నారు. ప్రపంచంలో సుమారు 30 కోట్ల మంది,



> **భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రభుత్వ, సహకార సంఘాలను కలిపేందుకు మేము కృషి చేస్తున్నాం. 'సహకార్ సే సమృద్ధి' అనే మంత్రాన్ని అనుసరిస్తున్నాం.**
>
> **– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

అంటే ప్రతి ఐదుగురు భారతీయుల్లో ఒకరు సహకార రంగంతో సంబంధం కలిగి ఉన్నారు. భారతదేశంలో పట్టణ, నివాస సహకార సంఘాలు చాలా విస్తరించాయి. చక్కెర, ఎరువులు, చేపల పెంపకం, పాల ఉత్పత్తి పరిశ్రమల్లో సహకార సంఘాల పాత్ర చాలా పెద్దది. భారతదేశ సహకార బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడానికి చాలా కృషి జరిగింది. దేశవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో ఇప్పుడు రూ.12 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు ఉండటాన్ని, ఈ సంస్థలపై పెరుగుతున్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. సహకార బ్యాంకింగ్ వ్యవస్థను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోకి తీసుకురావడం, డిపాజిటర్లకు రూ.5 లక్షలకు డిపాజిట్ ఇన్సూరెన్స్ కవరేజీని పెంచడం సహా పలు సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. ఈ ప్రయత్నాలు భారతీయ సహకార బ్యాంకులను మరింత సురక్షితమైన, సమర్థవంతమైన ఆర్థిక సంస్థగా స్థాపించడానికి సహాయపడ్డాయి. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం అనేక సంస్కరణల ద్వారా సహకార సంఘాల వ్యవస్థను సంపూర్ణంగా మార్చడానికి కృషి చేస్తోంది. సహకార సంఘాలను బహుళార్థసాధకాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పని చేస్తోంది. సహకార సంఘాలను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత వ్యవస్థలతో అనుసంధానం చేశారు. సహకార సంఘాలను జిల్లా, రాష్ట్ర స్థాయిలో సహకార బ్యాంకింగ్ సంస్థలతో అనుసంధానం చేశారు. గ్రామాల్లో సహకార సంఘాలు అనేక రకాల పనుల్లో నిమగ్నమయ్యాయి. భారతదేశంలోని రైతులకు స్థానిక పరిష్కారాలను అందించే కేంద్రాలను నిర్వహించడం, పెట్రోల్, డీజిల్, రిటైల్ దుకాణాలను నిర్వహించడం, నీటి నిర్వహణ, సోలార్ పలకలను ఏర్పాటు చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ పథకానికి భారతదేశం నేడు కృషి చేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సహకార సంఘాలు అమలు చేస్తున్న ఈ పథకం కింద, భారతదేశం అంతటా గిడ్డంగులను నిర్మిస్తున్నారు. వీటిలో రైతులు తమ పంటలను నిల్వ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం వల్ల చిన్న రైతులకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్‌పీఓ) ఏర్పాటు ద్వారా చిన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా ఇప్పటికే సుమారు 9వేల ఎఫ్‌పీఓలను నెలకొల్పడం జరిగింది. వ్యవసాయ క్షేత్రం నుండి వంటగదికి, మార్కెట్ వరకు వ్యవసాయ సహకార సంఘాలకు బలమైన సరఫరా, విలువ గొలుసును నిర్మించడమే వీటి లక్ష్యం.

21వ శతాబ్దంలో ప్రపంచ సహకార ఉద్యమ దిశను నిర్ణయించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సహకార సంస్థలకు సరళమైన పారదర్శక పెట్టుబడులను నిర్ధారించే లక్ష్యంతో సహకార ఆర్థిక నమూనాను ఆలోచించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. చిన్న, ఆర్థికంగా బలహీనంగా ఉన్న సహకార సంఘాలను ఆదుకునేందుకు ఆర్థిక వనరులను సేకరించాలని అన్నారు. ఇటువంటి భాగస్వామ్య ఆర్థిక వేదికలు పెద్ద ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడంలో, సహకార సంస్థలకు రుణాలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. ప్రపంచంలోని ప్రస్తుత పరిస్థితులు సహకార ఉద్యమానికి పెద్ద అవకాశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సహకార ఉద్యమం పట్ల భారతదేశ నిబద్ధతకు ప్రతీకగా నిలిచే స్మారక తపాలా బిళ్ళను ప్రధాని మోదీ విడుదల చేశారు. శాంతి, బలం, నమ్రత, అభివృద్ధికి చిహ్నంగా ఉండే తామర పువ్వును ఈ తపాలా బిళ్ళ కలిగి ఉంది, ఇది స్థిరత్వాన్ని, సమాజ అభివృద్ధి సహకార విలువలను ప్రతిబింబిస్తుంది. కమలం ఐదు రేకులు ఐదు అంశాలను సూచిస్తాయి. ప్రకృతి అంశాలు (పంచతత్వ) పర్యావరణ, సామాజిక, ఆర్థిక సుస్థిరత పట్ల సహకార సంఘాల నిబద్ధతను సూచిస్తాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య, వినియోగదారుల సహకార సంఘాలు, గృహనిర్మాణం వంటి రంగాలను కూడా ఈ తపాలా బిళ్ళలో చేర్చారు, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పాత్రకు ప్రతీకగా డ్రోన్లను సైతం చేర్చారు. ●




# ఆకాంక్షాభరిత భారత్

**బ్రిటిషువారు భారతదేశాన్ని విడిచిపెట్టే సందర్భంలో, దేశం విచ్ఛిన్నమయ్యే అవకాశం ఉందని చెప్పారు. అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు అది శాశ్వతంగా ఉంటుందని కొందరు భావించినా.. అది జరగలేదు. దేశం ఐక్యంగా ఉండి, భారత పౌరులు ఆ అత్యవసర పరిస్థితిని గద్దె దించారు. ఇందులో వార్తాపత్రికలు కీలక పాత్ర పోషించాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో వార్తాపత్రికలు కీలక పాత్ర పోషించాయి. హిందూస్థాన్ టైమ్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన హిందుస్థాన్ టైమ్స్ నాయకత్వ సదస్సు 2024లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు.**

హిందుస్థాన్ టైమ్స్ పత్రికను వందేళ్ల క్రితం మహాత్మాగాంధీ ప్రారంభించారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత పత్రికల్లో ప్రచురితమైన వార్తలను, చిత్రాలను ప్రధాని నరేంద్ర మోదీ చూసి ఆ సమయాన్ని గుర్తు చేసుకున్నారు. మార్టిన్ లూథర్ కింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారీ వాజ్‌పేయి, డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ వంటి ఎందరో మహానుభావులు హిందుస్థాన్ టైమ్స్ కోసం వ్యాసాలు రాశారు. అక్టోబర్ 1947లో కశ్మీర్ భారత్‌లో విలీనమైన వార్తను చదివిన తర్వాత ప్రతి పౌరుడు ఎంత ఉద్వేగానికి లోనయ్యాడో తాను కూడా అంతే ఉద్వేగానికి లోనయ్యానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా అన్నారు. ఏడు దశాబ్దాలుగా కశ్మీర్‌ను హింసలో ఎలా బంధించిందో కూడా ఆయన గ్రహించారు. జమ్ము, కశ్మీర్ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగినట్లు ఈ మధ్య పత్రికల్లో వార్తలు ప్రచురితం కావడం సంతోషించదగ్గ విషయమని ప్రధాని అన్నారు. పాఠకుల దృష్టిని ఆకర్షించే, ఆకట్టుకునే మరో వార్తాపత్రిక పేజీని చూసినట్లు సభికులను ఉద్దేశించి మోదీ చెప్పారు. అసోంను సమస్యాత్మక ప్రాంతంగా ప్రకటించారని ఒకవైపు ప్రచురించగా, మరోవైపు అటల్ బిహారీ వాజ్‌పేయి బీజేపీకి పునాది వార్తను వేశారని పేర్కొన్నారు. అసోంలో నేడు శాశ్వత శాంతిని తీసుకురావడంలో బిజెపి ప్రధాన పాత్ర పోషించడం యాదృచ్ఛికమని ప్రధాని తెలిపారు.

హిందుస్థాన్ టైమ్స్ సదస్సు ఎగ్జిబిషన్‌లో ముంబయిలో జరిగిన 26/11 ఉగ్రవాద దాడుల చిత్రాలను ప్రధాని నరేంద్ర మోదీ తిలకించారు. ఉగ్రవాదానికి పొరుగు దేశాలిస్తున్న మద్దతు కారణంగా ప్రజలు తమ సొంత ఇళ్లు, నగరాల్లో అభద్రతా భావానికి లోనైన సందర్భముందని అన్నారు. అయితే, ఇప్పుడు కాలం మారిందని, ఉగ్రవాదులు తమ ప్రదేశాల్లో సురక్షితంగా లేరని భావిస్తున్నారు. హిందుస్తాన్ టైమ్స్ తన వందేళ్ల

**"పదేళ్ల క్రితం భారత్ లో ఇంత పెద్ద మార్పులను ఎవరూ ఊహించలేదు. భారతదేశం సాధించిన విజయాలు గొప్ప కలలు కని, వాటిని నెరవేర్చడానికి మాకు స్ఫూర్తినిచ్చాయి. దీంతో ఆశలు చిగురించాయి. ఈ శతాబ్దం భారత్ శతాబ్దం అవుతుందని భావిస్తున్నారు.**

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ప్రయాణంలో, 25 సంవత్సరాల వలస పాలన, 75 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని చూసింది, అలాగే ఈ వందేళ్లలో భారతదేశ భవితవ్యాన్ని దిశానిర్దేశం చేసిన సామాన్య భారతీయుడి జ్ఞానాన్ని, సామర్థ్యాన్ని చూసిందని ఆయన పేర్కొన్నారు.1990 దశకంలో భారత్‌లో పదేళ్లలో 5 సార్లు ఎన్నికలు జరగడం దేశంలో అస్థిరతకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇదే పునరావృతం అవుతుందని వార్తాపత్రికల్లో నిపుణులు అంచనా వేస్తూ రాశారని ప్రధాని అన్నారు, కానీ భారత పౌరులు వాటిని తప్పని మరోసారి రుజువు చేశారని అన్నారు.

నేడు ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరతపై చర్చ జరుగుతోందని, ప్రపంచంలోని అనేక దేశాల్లో కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వస్తున్నాయని, భారత్‌లో ప్రజలు ఒకే ప్రభుత్వాన్ని మూడోసారి ఎన్నుకున్న సందర్భాన్ని ప్రధాని చెప్పారు. గత ప్రభుత్వాలకు ఇది దుష్పరిపాలన, అసమర్థతను కప్పిపుచ్చుకునే సాధనంగా మారింది. ఇది దేశంలో అసమతుల్య అభివృద్ధికి దారితీసింది, ఇది ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకాన్ని తగ్గించింది. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల పురోభివృద్ధి, ప్రగతి అనే మంత్రాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళి మళ్లీ ప్రజల నమ్మకాన్ని చూరగొంది. ప్రజలకు ప్రభుత్వం మీద ఉన్న విశ్వాసాన్ని కలిగించేందుకు 'వికసిత్ భారత్' సంకల్పంతో ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని అన్నారు.

ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగితే అది దేశాభివృద్ధిపై ప్రత్యేక ప్రభావం చూపుతుంది. కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత పదేళ్లలో భారతదేశంలో అభివృద్ధి, మార్పు కనిపిస్తోంది. ఇది భారతదేశ పౌరులలో తెగింపు తీసుకునే సంస్కృతికి కొత్త శక్తిని ఇచ్చింది. యువత వివిధ రంగాల్లో అవకాశాల కోసం వెతుకుతూ సాహసాలను తీసుకుంటున్నారని, భారత్‌లో 1.25 లక్షలకు పైగా అంకుర సంస్థలు నమోదు కావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఒకప్పుడు క్రీడలను వృత్తిగా తీసుకోవడం సాహసంతో కూడుకున్న పని. అయితే ఇప్పుడు చిన్న పట్టణాల్లోని యువత కూడా ఈ రిస్క్ తీసుకుని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు.

"నేడు భారత సమాజం అపూర్వమైన ఆకాంక్షలతో నిండి ఉందని ప్రధాని అన్నారు. ఈ ఆకాంక్షలను ప్రభుత్వ విధానాలకు ప్రాతిపదికగా చేసుకున్నామని అన్నారు. తమ ప్రభుత్వం పౌరులకు భిన్నమైన పెట్టుబడి అవకాశాలను అందించిందని, ఇది ఉపాధికి భరోసాను కల్పిస్తూ గౌరవాన్ని తీసుకువచ్చిందని" ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నేడు భారతదేశం ఏ అభివృద్ధి పథంలో పయనిస్తోందో అర్థం చేసుకోవడానికి, ప్రభుత్వం మరొక దార్శనికతను కూడా అర్థం చేసుకోవడం అవసరమని తెలిపారు. 'ప్రజల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేసి, ప్రజల కోసం పెద్దమొత్తంలో పొదుపు చేయడం' ఇది ప్రభుత్వ దార్శనికతగా ప్రధాని పేర్కొన్నారు. 2014లో రూ.16 లక్షల కోట్లుగా ఉన్న కేంద్ర బడ్జెట్ నేడు రూ.48 లక్షల కోట్లకు చేరిందన్నారు. 2013-14లో రూ.2.25 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయం నేడు రూ.11 లక్షల కోట్లకు పైగా ఉంది. ఈ మూలధన వ్యయాన్ని కొత్త ఆసుపత్రులు, పాఠశాలలు, రోడ్లు, రైల్వేలు, పరిశోధన సంస్థలు, ఇతర ప్రజా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ●

## ప్రభుత్వ విధానాలతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా

**ప్రభుత్వం మూలధన వ్యయాన్ని పెంచడంతో పాటు ప్రజల సొమ్మును కూడా ఆదా చేస్తోంది. డిబిటి లీకేజీలను ఆపడం ద్వారా దేశానికి రూ.3.5 లక్షల కోట్లు ఆదా చేయగా, ఆయుష్మాన్ భారత్ పథకం కింద పేదలకు ఉచిత చికిత్స అందిస్తూ రూ.1.10 లక్షల కోట్లు ఆదా చేసింది. జన ఔషధి కేంద్రాల్లో 80 శాతం రాయితీపై ఔషదాలు అందించి పౌరులకు రూ.30 వేల కోట్లు ఆదా చేయగా, స్టెంట్లు, మోకాలి ఇంప్లాంట్ల ధరలను నియంత్రించడం వల్ల ప్రజలకు వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి. ఉజాలా యోజన ద్వారా ప్రజల విద్యుత్ బిల్లుల్లో రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. స్వచ్ఛభారత్ మిషన్ జబ్బులను తగ్గించి, ప్రతి గ్రామీణ కుటుంబానికి సుమారు రూ.50వేలు ఆదా చేసింది. సొంత మరుగుదొడ్డి ఉన్న కుటుంబాలు ఏటా రూ.70 వేల వరకు ఆదా చేస్తున్నాయని యునిసెఫ్ నివేదికను ప్రధాని ఉటంకిస్తూ చెప్పారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారి నల్లా నీటిని పొందిన 12 కోట్ల కుటుంబాలపై నిర్వహించిన అధ్యయనం ఆధారంగా ఈ కుటుంబాలు స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉండటం వల్ల ఏటా రూ.80 వేలు ఆదా చేస్తున్నట్లు పేర్కొంది.**

# ఇండో-జర్మన్ భాగస్వామ్యంలో సరికొత్త అధ్యాయం



**2024లో భారత్- జర్మనీ దేశాలు తమ వ్యూహాత్మక భాగస్వామ్యానికి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ఒక చారిత్రాత్మక సందర్భం. భారత్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తిస్తోందని జర్మనీ రూపొందించిన 'ఫోకస్ ఆన్ ఇండియా' డాక్యుమెంట్ ప్రతిబింబిస్తోంది. ఇదంతా గత దశాబ్దంలో భారత్‌లో జరిగిన మార్పుల ఫలితమే. విధానాల్లో మార్పు, సంస్కరణల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. నవంబర్ 22న జర్మనీలోని స్టుట్‌గార్ట్‌లో జరిగిన న్యూస్9 ప్రపంచ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.**

భారతదేశానికి చెందిన న్యూస్9 సంస్థ, ఎఫ్‌ఎయు స్టుట్‌గార్ట్, బాడెన్-వుర్టెంబర్గ్ సంయుక్తాధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించింది. నేటి సమాచార యుగంలో, భారతదేశంలోని ఒక మీడియా బృందం జర్మన్ ప్రజలతో అనుసంధానమవడానికి ప్రయత్నిస్తోంది. ఇటువంటి సదస్సు భారత ప్రజలకు... జర్మనీని, ఆ దేశ ప్రజలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. భారత్- జర్మనీల మధ్య బాధ్యతాయుతమైన భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే 'భారత్-జర్మనీ: సుస్థిర వృద్ధికి రోడ్ మ్యాప్' అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరిగింది. ఆర్థిక సమస్యలతో పాటు క్రీడలు, వినోదానికి సంబంధించిన అంశాలపై సదస్సులో పాల్గొన్నవారు ఫలవంతమైన చర్చలు జరిపారు. ఇది ఇరు దేశాల మధ్య సహకారానికి ఉన్న విస్తృత అవకాశాలను తెలియజేస్తుంది.

భారతదేశానికి యూరప్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. భౌగోళిక రాజకీయ సంబంధాల దృష్ట్యా, వాణిజ్యం, పెట్టుబడుల పరంగా, జర్మనీ భారతదేశ కీలక భాగస్వాములలో ఒకటి. జర్మనీ చాన్స్‌లర్ షోల్జ్ మూడోసారి భారత పర్యటనకు రావడం, 12 ఏళ్ల తర్వాత దిల్లీలో జరిగిన ఆసియా-పసిఫిక్ జర్మన్ బిజినెసెస్ సదస్సు వంటి ముఖ్యమైన సంఘటనలను ప్రధాని నరేంద్ర మోదీ సమావేశంలో ప్రస్తావించారు. జర్మనీ 'ఫోకస్ ఆన్ ఇండియా' డాక్యుమెంట్‌ను, జర్మనీ ఒక దేశానికి చెందిన మొదటి నిర్దిష్ట 'స్కిల్డ్ లేబర్ స్ట్రాటజీ ఫర్ ఇండియా'ను కూడా విడుదల చేసిందని, ఇది ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యం 25 ఏళ్లుగా ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య సంబంధాలు శతాబ్దాల నాటివి. ఒక జర్మనీ వ్యక్తి

## మొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీలో అగ్రగామిగా భారత్

**జర్మనీ తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ముందడుగు వేస్తున్నట్లే భారత్ కూడా ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా'(భారత్‌లో తయారీ) కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉత్పత్తిదారులకు ఉత్పత్తి సంబంధిత ప్రోత్సాహకాలను అందిస్తోంది. మొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీలో అగ్రగామి దేశంగా, ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ కేంద్రంగా, ఉక్కు, సిమెంట్ ఉత్పత్తిలో రెండో అతిపెద్ద దేశంగా భారత్ అవతరించింది. నాలుగు చక్రాల వాహనాల తయారీలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. దేశ సెమీకండక్టర్ పరిశ్రమ విజయానికి సిద్ధంగా ఉంది. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రవాణా ఖర్చులను తగ్గించడం, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడం, స్థిరమైన పాలనను నిర్ధారించడం వంటి ఘనత కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితమే అని చెప్పవచ్చు.**





**" భౌగోళిక రాజకీయ సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడుల దృష్ట్యా యూరప్ భారతదేశానికి ప్రధాన వ్యూహాత్మక ప్రాంతం. భారతదేశ అత్యంత ముఖ్యమైన భాగస్వాములలో జర్మనీ ఒకటి. 2024 నాటికి ఇండో-జర్మన్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి 25 ఏళ్లు పూర్తవుతాయి. ఈ ఏడాది ఈ భాగస్వామ్యానికి చారిత్రాత్మకమైనది, ప్రత్యేకమైనది."**

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

## పెట్టుబడుల కోసం జర్మన్ సంస్థలకు ఆహ్వానం

**భారత్‌లో ఇప్పటికే స్థాపించిన జర్మన్ సంస్థలను తమ పెట్టుబడులను పెంచుకోవడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రోత్సహించారు. భారత మార్కెట్‌లోకి ఇప్పటివరకు ప్రవేశించని సంస్థలను కూడా పెట్టుబడులు పెట్టేందుకు ప్రధాని ఆహ్వానించారు. భారతదేశ వృద్ధిలో పాలుపంచుకునేందుకు ఇది సరైన సమయంగా పేర్కొన్నారు. భారతదేశ క్రియాశీలత, జర్మనీ సూక్ష్మత, ఇంజినీరింగ్, నవీకరణల్లో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి ఇది సరైన సమయమని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.**

యూరప్ యొక్క మొదటి సంస్కృత వ్యాకరణ గ్రంథాన్ని రచించాడు. జర్మన్ వర్తకులు తమిళం, తెలుగు ముద్రణను యూరప్కు పరిచయం చేశారు. ప్రస్తుతం జర్మనీలో సుమారు 3 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు, వీరిలో 50 వేల మంది భారతీయ విద్యార్థులు అక్కడ విద్యనభ్యసిస్తున్నారు. భారత్‌లో గత 3-4 ఏళ్లలో 1,800కు పైగా జర్మన్ సంస్థలు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయి. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 34 బిలియన్ డాలర్లుగా ఉంది, భాగస్వామ్యం బలోపేతం కావడం వల్ల రాబోయే కాలాల్లో ఈ వాణిజ్యం పెరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత్, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, అభివృద్ధికోసం భాగస్వామ్యం కావడానికి ప్రపంచం ఆసక్తి కనబరుస్తోందన్నారు. భారత్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తిస్తోందని... జర్మనీ 'ఫోకస్ ఆన్ ఇండియా' డాక్యుమెంట్ దీనిని దృఢపరుస్తోంది. గత దశాబ్ద కాలంలో భారతదేశం చేపట్టిన సంస్కరణలు వ్యాపార పరిస్థితులను మెరుగుపరచడం, ఉద్యోగిస్వామ్యాన్ని తగ్గించడం, అన్ని రంగాల్లో విధానాలను ఆధునీకరించడం ఈ మార్పుకు కారణం. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం వస్తు సేవా పన్ను వ్యవస్థను సరళతరం చేసింది, 30 వేలకు పైగా అంగీకారాలను తొలగించి సులభతరం చేసింది. ప్రధాన సంస్కరణలలో బ్యాంకింగ్ రంగాన్ని స్థిరీకరించింది. ఈ సంస్కరణ ప్రయత్నాలు భారతదేశ భవిష్యత్తు వృద్ధికి బలమైన పునాది వేశాయి.●





**మంత్రిమండలి నిర్ణయాలు**

# రైల్వే, విద్యుత్ ప్రాజెక్టులకు, ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి మంత్రిమండలి ఆమోదం

**ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశ ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు, భూసంరక్షణతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచడం కోసం ప్రకృతి వ్యవసాయాన్ని నిరంతరం ప్రోత్సహిస్తోంది. ప్రకృతి సేద్యంపై జాతీయ విధానం (ఎన్ఎంఎన్ఎఫ్)కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా కోటి మందికి పైగా రైతులు లబ్ధి పొందనున్నారు. పాన్ 2.0 (PAN 2.0) ప్రాజెక్టు, అటల్ ఇన్నోవేషన్ మిషన్ కొనసాగింపు, 'వన్ నేషన్, వన్ సబ్‌స్క్రిప్షన్' పథకం, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన మూడు ప్రాజెక్టులతో సహా ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్యమైన ప్రతిపాదనలకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.**

**నిర్ణయం: వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖలో ఆధ్వర్యంలో స్వతంత్రంగా పనిచేసే కేంద్ర ప్రాయోజిత పథకంగా నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్)ను ప్రారంభించడానికి ఆమోదం.**

**ప్రభావం:** ఈ పథకానికి 15వ ఆర్థిక సంఘం (2025-26) కాలం వరకు రూ.2,481 కోట్లు (కేంద్ర ప్రభుత్వ వాటా - రూ.1,584 కోట్లు, రాష్ట్రాల వాటా రూ.897 కోట్లు) ఖర్చు చేసే వెసులుబాటు ఉంది. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రాయోజిత పథకంగా ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్)ను ప్రారంభించింది.

- అందరికీ సురక్షితమైన, పోషకాహారాన్ని అందించడానికి సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రైతులకు వ్యవసాయ వ్యయాన్ని తగ్గించడం.. దిగుమతి చేసుకున్న వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడటం ఎన్ఎంఎన్ఎఫ్ లక్ష్యం. సహజ వ్యవసాయం ఆరోగ్యకరమైన నేలలను సృష్టిస్తుంది, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుంది. సేంద్రీయ వ్యవసాయం లాభదాయకమైన, స్థానిక సుస్థిర వ్యవసాయం కోసం వైవిధ్యమైన పంటలు పండించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది.
- రైతులు, వినియోగదారులకు సుస్థిరమైన, వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకునే శక్తితోపాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు శాస్త్రీయంగా వ్యవసాయ పద్ధతులను పునరుద్ధరించడానికి, బలోపేతం చేయడానికి ఎన్ఎమ్ఎన్ఎఫ్ ను ప్రారంభించారు.
- వచ్చే రెండేళ్లలో ఎన్ఎంఎన్ఎఫ్‌ను 15,000 గ్రామపంచాయతీల క్లస్టర్లలో అమలు చేసి కోటి మంది రైతులకు చేరువ చేయనున్నారు. 7.5 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ప్రకృతి సేద్యం చేపట్టనున్నారు.

**నిర్ణయం: దాదాపు రూ.7,927 కోట్ల వ్యయంతో రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన మూడు ప్రాజెక్టులకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది.**

**ప్రభావం:** ప్రతిపాదిత మల్టీ ట్రాక్ ప్రాజెక్టులు రైల్వే కార్యకలాపాలను సులభతరం చేస్తాయి, రద్దీని తగ్గిస్తాయి. ముంబయి - ప్రయాగ్‌రాజ్ మధ్య రద్దీగా ఉండే మార్గంలో అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు. సమగ్రాభివృద్ధి ద్వారా ఈ ప్రాంత ప్రజలను 'స్వావలంబన'దిశగా మార్చడానికి ప్రధాని నరేంద్ర మోదీ న్యూ ఇండియా దార్శనికతకు అనుగుణంగా ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. ఉద్యోగ/స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈ ప్రాజెక్టులు సమీకృత ప్రణాళిక ద్వారా మల్టీ మోడల్ కనెక్టివిటీ సాధించేందుకు ఉద్దేశించిన పీఎం-గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగం. ఈ ప్రాజెక్టులు ప్రజల రాకపోకలు, సరుకులు, సేవల విషయంలో అంతరాయంలేని రవాణా సౌకర్యాలను అందిస్తాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మూడు రాష్ట్రాల్లోని ఏడు జిల్లాల పరిధిలో ఈ మూడు ప్రాజెక్టులు ప్రస్తుతం ఉన్న రైల్వే మార్గాన్ని సుమారు 639 కిలోమీటర్లు విస్తరించనున్నాయి.

**నిర్ణయం: ఆదాయపు పన్ను శాఖ పాన్ 2.0 (PAN 2.0) ప్రాజెక్టుకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది.**

**ప్రభావం:** పాన్ 2.0 ప్రాజెక్టుపై రూ.1,435 కోట్లు ఖర్చు చేయనున్నారు. పాన్ 2.0 ప్రాజెక్టు పన్ను చెల్లింపుదారుల నమోదు సేవలకు సంబంధించి సాంకేతిక ఆధారిత పరివర్తనకు వీలు కల్పిస్తుంది. మెరుగైన నాణ్యతతోపాటు, వేగవంతమైన సేవల అందజేత.. ఆధారాలు, డేటా స్థిరత్వం విషయంలో ఏకైక మూలంతోపాటు ఖర్చు సర్దుబాటు, మరింత సమర్థత కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయటం వంటి ప్రయోజనాలు దీని వల్ల కలగనున్నాయి.

**నిర్ణయం: నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎమ్) 2028 మార్చి 31 వరకు రూ.2,750 కోట్ల వ్యయంతో విస్తృత పరిధితో కొనసాగించడానికి ఆమోదం తెలిపింది.**

**ప్రభావం:** వికసిత్ భారత్ దిశగా వేసిన మరో ముందడుగు ఏఐఎమ్ 2.0. ఇది దేశంలో ఇప్పటికే శక్తివంతంగా ఉన్న ఆవిష్కరణ, వ్యవస్థాపక వ్యవస్థను విస్తరించటం, బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయం భారతదేశంలో బలమైన ఆవిష్కరణ, వ్యవస్థాపకత వాతావరణాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

- గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ 39వ స్థానంలో ఉంది. ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థకు నిలయంగా ఉంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎమ్ 2.0) తదుపరి దశ భారత ప్రపంచ పోటీతత్వాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. ఏఐఎమ్ కొనసాగింపు అన్ని రంగాలలో మెరుగైన ఉద్యోగాలు, సృజనాత్మక ఉత్పత్తులు, అధిక ప్రభావ సేవలను అందించడానికి ఎంతగానో దోహదపడుతుంది.

**నిర్ణయం: అరుణాచల్ ప్రదేశ్‌లోని శి యోమీ జిల్లాలో రూ.1,750 కోట్ల వ్యయంతో తాతో-I జలవిద్యుత్ ప్రాజెక్టు (హెచ్ఈపీ) నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి 50 నెలల సమయం పడుతుందని అంచనా.**

**ప్రభావం:** 186 మెగావాట్ల (3×62 మెగావాట్లు) స్థాపిత సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు 802 మిలియన్ యూనిట్ల (ఎంయూ) విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాజెక్టు నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్ అరుణాచల్ ప్రదేశ్‌లో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాతీయ గ్రిడ్‌ను కూడా సమతుల్యం చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 10 కిలోమీటర్ల రహదారి, వంతెనలను నిర్మించనున్నారు. వీటితోపాటు ఇతర మౌలిక సదుపాయాలను గణనీయంగా అభివృద్ధి చేయనున్నారు. ఇవి ఎక్కువగా స్థానిక ఉపయోగం కోసం అందుబాటులో ఉండనున్నాయి. ఆసుపత్రులు, పాఠశాలలు, ఐటీఐ వంటి వృత్తిపరమైన శిక్షణా సంస్థలు, మార్కెట్లు, ఆటస్థలాలు వంటి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణం ద్వారా కూడా ఈ ప్రాంతం ప్రయోజనం పొందుతుంది. స్థానిక ప్రజలు వివిధ రకాల పరిహారం, ఉపాధి, సీఎస్ఆర్ కార్యకలాపాల నుంచి కూడా ప్రయోజనం పొందుతారు.



**నిర్ణయం: పరిశోధనా వ్యాసాలు, పత్రికా ప్రచురణలను దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వ కొత్త పథకం 'వన్ నేషన్, వన్ సబ్‌స్క్రిప్షన్'కు ఆమోదం తెలిపింది.**

**ప్రభావం:** ఈ కార్యక్రమం సుమారు 1.8 కోట్ల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు అత్యున్నత-నాణ్యత కలిగిన పరిశోధనా పత్రికలను అందుబాటులో ఉండేలా చూస్తుంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల విద్యార్థులు కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకోగలుగుతారు. తద్వారా దేశంలో కోర్, ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించవచ్చు.

- మొత్తం 30 ప్రముఖ అంతర్జాతీయ జర్నల్ పబ్లిషర్లను 'వన్ నేషన్, వన్ సబ్‌స్క్రిప్షన్'లో చేర్చారు. ఈ ప్రచురణకర్తలు ప్రచురించే సుమారు 13,000 ఈ-జర్నల్స్ ఇప్పుడు 6,300కి పైగా ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ ఆర్&డీ సంస్థలలో అందుబాటులో ఉంటాయి.
- యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కి చెందిన స్వయంప్రతిపత్తి కలిగిన ఇంటర్ యూనివర్సిటీ సెంటర్, ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్(INFLIBNET)ల ద్వారా జాతీయ సబ్‌స్క్రిప్షన్ విధానంలో జర్నల్స్ అందుబాటులో ఉండనున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకం అయిన 'వన్ నేషన్, వన్ సబ్‌స్క్రిప్షన్' పథకం 2025, 2026, 2027 సంవత్సరాలకు సుమారు రూ.6,000 కోట్లు కేటాయించారు.TAL
- వన్ నేషన్, వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం అనేది ప్రపంచ పరిశోధన వ్యవస్థలో భారతదేశం స్థానాన్ని పదిలం చేసేందుకు సకాలంలో వేసిన ఒక అడుగు. ఇది ప్రభుత్వ సంస్థల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులందరికీ పరిశోధన విషయంలో సహాయాన్ని అందిస్తుంది.

**నిర్ణయం: అరుణాచల్ ప్రదేశ్‌లోని శి యోమి జిల్లాలో హీయో హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు (హెచ్ఈపీ) నిర్మాణానికి రూ.1,939 కోట్ల కేటాయింపుకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి 50 నెలల సమయం పడుతుందని అంచనా**

**IMPACT:** 240 మెగావాట్ల (3×80 మెగావాట్లు) స్థాపిత సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు 1000 మిలియన్ యూనిట్ల (ఎంయూ) విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాజెక్టు నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా స్థితిని మెరుగుపరచడానికి, జాతీయ గ్రిడ్‌ను సమతుల్యం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. ●




**తొలి బోడోలాండ్ ఐక్యత మహోత్సవ్ వేడుకలు: ఉజ్వల భవిష్యత్తుకు తార్కాణం**

# శాంతి, శ్రేయస్సు విషయంలో నూతన ఉషోదయం

**ఒకప్పుడు హింసకు, వెనుకబాటుతనానికి పర్యాయపదంగా ఉన్న ఈశాన్య భారతం ఇప్పుడు అభివృద్ధి, పురోగతి పథంలో పయనిస్తోంది. గత దశాబ్ద కాలంలో అస్సాం సహా మొత్తం ఈశాన్య రాష్ట్రాలను హింస, దిగ్బంధం నుంచి విముక్తం చేయడానికి, సాయుధ బాట పట్టిన వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం డజను శాంతి ఒప్పందాలపై సంతకాలు చేసింది. వీటిలో ఒకటైన బోడో శాంతి ఒప్పందం దశాబ్దాల సంఘర్షణ, హింస నుంచి ఉపశమనం కలిగించింది. అనేక ఇతర ఒప్పందాలకు కొత్త ద్వారాలను తెరిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, శక్తివంతమైన బోడో సమాజాన్ని నిర్మించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో మొదటి బోడో మొహోత్సవ్‌ను ప్రారంభించారు.**

బోడో శాంతి ఒప్పందం ప్రయోజనాలు, బోడోల జీవితాలపై దాని ప్రభావం బోడోలాండ్‌లో స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఈ ఒప్పందం ఫలితంగా ఒక్క అస్సాంలోనే 10 వేల మందికి పైగా యువకులు ఆయుధాలు వదిలిపెట్టారు. వారు హింసామార్గాన్ని వీడి ప్రధాన అభివృద్ధి స్రవంతిలోకి వచ్చారు. 'అష్టలక్ష్మి' కోసం కుదుర్చుకున్న వివిధ ఒప్పందాలపై ప్రధాని మోదీ మాట్లాడుతూ, "కర్బీ ఆంగ్‌లాంగ్ ఒప్పందం, బ్రూ-రియాంగ్ ఒప్పందం, ఎన్ఎల్ఎఫ్‌టీ-త్రిపుర ఒప్పందం ఏదో ఒక రోజు సాకారమవుతాయని ఎవరూ ఊహించలేదు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉన్న పరస్పర నమ్మకాన్ని ఇద్దరూ గౌరవించారు" అని అన్నారు. శాంతిని కాపాడటానికి, శక్తివంతమైన బోడో సమాజాన్ని నిర్మించడానికి భాష, సాహిత్యం, సంస్కృతిపై దృష్టి సారించి నవంబర్ 15-16 మధ్య ఢిల్లీలో మొదటి బోడో మొహోత్సవ్ నిర్వహించారు. బోడోలాండ్‌లోనే కాకుండా అస్సాం, పశ్చిమ బెంగాల్, నేపాల్, ఈశాన్యంలోని ఇతర అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాలతో సహా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక బోడో ప్రజలను ఏకీకృతం

## ‘అష్టలక్ష్మి’లో శాంతి, అభివృద్ధి ఒప్పందాలు

- 2020 జనవరి 27న భారత ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం, బోడో గ్రూపు ప్రతినిధుల మధ్య ఒప్పందం.
- 2019 ఆగస్టు 10న త్రిపురలో ఎన్ఎల్ఎఫ్టీ(ఎస్డీ)తో ఒప్పందం కుదుర్చుకుని మిలిటెంట్లను తిరిగి సమాజంలో ప్రధాన స్రవంతిలోకి తీసుకొచ్చారు.
- 2020 జనవరి 16, 23 ఏళ్ల బ్రూ-రియాంగ్ శరణార్థుల సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఒప్పందం.
- 04 సెప్టెంబర్, 2021న కర్బీ-ఆంగ్లాంగ్ ఒప్పందం అస్సాంలోని కర్బీ ప్రాంత పురాతన వివాదాన్ని పరిష్కరించింది.
- 29 మార్చి, 2022, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల సరిహద్దుకు సంబంధించిన ఒప్పందం. దాదాపు 70 శాతం సరిహద్దు వివాదాలు సమసిపోయాయి.
- 2023 ఏప్రిల్ 20న అస్సాం-అరుణాచల్ ప్రదేశ్ అంతర్రాష్ట్ర సరిహద్దు ఒప్పందం.
- 2023 ఏప్రిల్ 27న కేంద్ర ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం, దిమాసా నేషనల్ లిబరేషన్ ఆర్మీ మధ్య త్రైపాక్షిక ఒప్పందం.
- 29 నవంబర్ 2023న మణిపూర్ పురాతన సాయుధ సమూహమైన యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌తో భారత ప్రభుత్వం, మణిపూర్ ప్రభుత్వం మధ్య శాంతి ఒప్పందం.
- 2023 డిసెంబర్ 29న భారత ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం, యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ఉల్ఫా) ప్రతినిధుల మధ్య ఒప్పందం.

చేయడం దీని లక్ష్యం. నవంబర్ 15న మహోత్సవాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. “శాంతి ఒప్పందం తర్వాత బోడోలాండ్ అభివృద్ధిలో కొత్త ఒరవడిని చవిచూసింది. బోడో శాంతి ఒప్పందం అనేక ఇతర ఒప్పందాలకు కొత్త మార్గాలను తెరిచింది”అని అన్నారు.బోడో ప్రాదేశిక ప్రాంతంలో బోడో కమ్యూనిటీ అవసరాలు, ఆకాంక్షలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇచ్చాయి. బోడోలాండ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.1,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వగా, అస్సాం ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇచ్చింది. బోడోల్యాండ్‌లో విద్య, ఆరోగ్యం, సంస్కృతికి సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.700 కోట్లకు పైగా ఖర్చు చేశారు. నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్‌కు చెందిన 4 వేల మందికి పైగా కార్యకర్తలకు పునరావాసం కల్పించగా, చాలా మంది యువతకు అస్సాం పోలీసు శాఖలో ఉద్యోగాలు కల్పించారు. బోడో ఘర్షణలో బాధిత కుటుంబానికి అస్సాం ప్రభుత్వం రూ.5 లక్షల సాయం అందించింది. బోడోలాండ్ అభివృద్ధి కోసం అస్సాం ప్రభుత్వం ఏటా రూ.800 కోట్లకు పైగా ఖర్చు చేస్తోంది. గత 4 సంవత్సరాలలో బోడోలాండ్ సాధించిన పురోగతి చాలా ముఖ్యమైనది. ఐదు దశాబ్దాల కల్లోలం తర్వాత బాంబులు, తుపాకులు వదిలేసి బోడో యువత దేశ రాజధాని దిల్లీలో బోడో సాంస్కృతిక మహోత్సవ్‌ను జరుపుకుంటున్నారు. బోడో శాంతి ఒప్పందం కారణంగా వీరి జీవితాలు మారిపోయాయి. భారతదేశ పర్యాటక రంగానికి అస్సాం గొప్ప బలం కాగా.. బోడోలాండ్ అస్సాం పర్యాటకానికి బలం. మానస్ జాతీయ పార్కు, రైమోనా నేషనల్ పార్కు, సిఖ్నా ఝులావ్ నేషనల్ పార్కులోని దట్టమైన అడవులు ఇప్పుడు యువత ఆశయాలను నెరవేర్చే మాధ్యమంగా మారుతున్నాయి. పర్యాటకం వల్ల అనేక కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మహోత్సవ్‌లో ప్రదర్శనను

> “
> **ఈశాన్య ప్రాంతాల శ్రేయస్సుకు బోడో శాంతి ఒప్పందం ఒక మార్గాన్ని చూపింది. గతంలో తుపాకులు పట్టుకున్న యువత ఇప్పుడు క్రీడారంగంలో ముందుకు సాగుతున్నారు. డ్యూరాండ్ కప్ రెండోసారి కోక్రాఝార్‌లో జరుగుతోంది. దీనిలో బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ జట్లు పాల్గొనడం చారిత్రాత్మకం.**
>
> **- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

సందర్శించిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, భౌగోళిక గుర్తింపు(జీఐ) ట్యాగ్ పొందిన అరోన్నయే, దోఖోనా, గంసా, కరై-దఖినీ, థోర్ఖా, జౌ గిషి, ఖామ్ వంటి గొప్ప బోడో కళ, హస్తకళల అనుభూతిని పొందానని అన్నారు. ఉత్పత్తుల గుర్తింపు విషయంలో జీఐ ట్యాగ్ ఉపయోగపడుతుంది. ఈ ఉత్పత్తులు ప్రపంచంలో ఏ ప్రాంతానికి వెళ్లినా.. వాటి గుర్తింపు బోడోలాండ్, బోడో సంస్కృతితో ముడిపడి ఉంటుంది.

అస్సాంతో సహా ఈశాన్య రాష్ట్రాలన్నీ భారత అష్టలక్ష్మి అని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఇప్పుడు తూర్పు భారత్ నుంచి అభివృద్ధి ఉదయిస్తుంది. ఇది వికసిత్ భారత్ సంకల్పానికి కొత్త శక్తిని ఇస్తుంది. అందువల్ల, ఈశాన్య రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నిస్తూ ఈశాన్యంలో శాశ్వత శాంతి కోసం ప్రభుత్వం నిరంతరం ప్రయత్నిస్తోంది. ●

# ఒడిశా సంస్కృతి 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని బలోపేతం చేసింది





**భారతదేశ సాంస్కృతిక శ్రేయస్సులో ఒడియా సాహిత్యం, వాస్తుశిల్పం, విజ్ఞాన శాస్త్రాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఒడిశాలోని ఈ సంస్కృతి 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని బలోపేతం చేసింది. దీనికి రాష్ట్ర ప్రజలు ఎంతో దోహదపడ్డారు. బలమైన సాంస్కృతిక, సాహిత్య వారసత్వంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమ అయినా.. ఉక్కు, అల్యూమినియం అయినా.. ఇంధన రంగం అయినా ఇక్కడ అభివృద్ధికి అపార అవకాశాలున్నాయి. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై శరవేగంగా పనిచేస్తోంది. ఈ బలమైన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఒడిశా పర్వ్ 2024 కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.**

**"ఒడిశా ఎప్పుడూ సాధువులు, పండితుల భూమిగా ఉంది."** సరళ మహాభారతం, ఒడియా భాగవత్ వంటి గొప్ప సాహిత్యాన్ని సామాన్య ప్రజలకు చేరువ చేయడం ద్వారా సాంస్కృతిక శ్రేయస్సును పెంపొందించడంలో సాధువులు, పండితులు గొప్ప పాత్ర పోషించారు. ఒడియా భాషలో మహాప్రభు జగన్నాథుడికి సంబంధించిన విస్తృతమైన సాహిత్యం ఉంది. జగన్నాథుని ప్రసిద్ధ గాథలు అనేకం ఉన్నాయి, వాటి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. అతి ముఖ్యమైన పాఠం ఏమిటంటే, మనం మంచి ఉద్దేశాలతో పనిచేస్తే, భగవంతుడే ఆ పనికి నాయకత్వం వహిస్తాడు. దేవుడు ఎల్లప్పుడూ మనతోనే ఉంటాడు, ఏ క్లిష్ట పరిస్థితిలోనైనా మనం ఒంటరిగా మిగిలిపోయామని ఎప్పుడూ భావించకూడదు. ఈ భావనతో ముందుకు సాగాలి.

నవంబర్ 24న జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన 'ఒడిశా పర్వ్ 202' కార్యక్రమానికి హాజరైన ప్రజలు ఈ భావనతో








## 2036లో ఒడిశా శతాబ్ది ఉత్సవాలు

**ఒడిశాను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి పదేళ్ల నిరంతర ప్రయత్నాల తరువాత, ఈ రోజు ఒడిశాకు కొత్త భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి. ప్రభుత్వానికి పెద్ద కలలు ఉన్నాయి. పెద్ద పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుంది. 2036లో ఒడిశా రాష్ట్రం శతాబ్ది ఉత్సవాన్ని జరుపుకోనుంది. ఒడిశాను దేశంలో బలమైన, సంపన్నమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఒకప్పుడు ఒడిశా వంటి రాష్ట్రాలతో సహా భారతదేశంలోని తూర్పు ప్రాంతాన్ని వెనుకబడినదిగా భావించేవారు. కానీ కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం భారత్‌లోని తూర్పు ప్రాంతాన్ని దేశ అభివృద్ధికి చోదక శక్తిగా భావిస్తోంది. తూర్పు భారతదేశ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. నేడు, మొత్తం తూర్పు భారతదేశంలో రవాణా అనుసంధానం, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అన్ని పనులు వేగవంతం చేశారు. పదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ కంటే ఒడిశాకు మూడు రెట్లు ఎక్కువ నిధులు అందుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఒడిశా అభివృద్ధికి 30 శాతం ఎక్కువ బడ్జెట్ కేటాయించారు.**

## ఒడిశాలో పోర్టు ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి అపార అవకాశాలు

**ఒడిశాలో పోర్టు ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి అపార అవకాశాలున్నాయి. ధమ్రా, గోపాల్‌పూర్, అస్తరంగ, పాలూరు, సుబర్నరేఖ వద్ద ఓడరేవులను అభివృద్ధి చేయడం ద్వారా వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. భారత మైనింగ్, మెటల్స్ హబ్‌గా ఒడిశాను అభివర్ణించిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఉక్కు, అల్యూమినియం, ఇంధన రంగాలలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుందని అన్నారు. ఈ రంగాలపై దృష్టి పెట్టడం ద్వారా ఒడిశాలో కొత్త మార్గాలను తెరవచ్చు. జీడిమామిడి, జనపనార, పత్తి, పసుపు, నూనెగింజలు ఒడిశాలో సమృద్ధిగా ఉత్పత్తి అవుతున్నాయి. ఈ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు చేర్చేలా చూడటం, వాటి వల్ల రైతులు ప్రయోజనం పొందేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రయత్నిస్తోంది. ఒడిశా సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ పరిశ్రమ విస్తరణకు కూడా చాలా అవకాశాలున్నాయి. ఒడిశా సముద్ర ఆహార ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో తగినంత డిమాండ్ ఉన్న బ్రాండ్‌గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.**

ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

ఒడియా కవి భీమా భోయి రాసిన ఒక వాక్యం.. 'ఎన్ని బాధలు భరించినా ప్రపంచాన్ని కాపాడాలి' అనేది ఒడిశా సంస్కృతి. పూరీ ధామ్ 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని బలపరిచింది. ధైర్యవంతులైన ఒడిశా బిడ్డలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశానికి దిశానిర్దేశం చేశారు. పైకా క్రాంతి అమరవీరుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేం. వారి ప్రాముఖ్యతను, కృషిని గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం పైకా క్రాంతిపై స్మారక తపాలా బిళ్ళ, నాణేన్ని విడుదల చేసింది. ఉత్కళ్ కేసరి హరేకృష్ణ మహతాబ్ 125వ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. గతం నుంచి ఇప్పటి వరకు ఒడిశా దేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించింది. గిరిజన సామాజిక వర్గానికి చెందిన ద్రౌపది ముర్ము భారత రాష్ట్రపతి కావడం అందరికీ గర్వకారణం. ఆమె స్ఫూర్తితో నేడు దేశంలో గిరిజన సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయల పథకాలు అమలవుతుండగా, ఈ పథకాల ఫలాలు ఒడిశాకు మాత్రమే కాకుండా యావత్ భారత్‌లోని గిరిజన సమాజానికి అందుతున్నాయి. ఒడిశాను నారీ శక్తి భూమిగా అభివర్ణించిన ప్రధాని నరేంద్ర మోదీ.. మాతా సుభద్ర రూపంలో దాని శక్తిని ప్రస్తావిస్తూ, ఒడిషా మహిళలు ముందుకు సాగితేనే ఒడిశా పురోగతి సాధిస్తుందని అన్నారు. కొద్ది రోజుల క్రితం ఒడిశాలోని మహిళలు, సోదరీమణుల కోసం సుభద్ర యోజనను ప్రారంభించారు.

భారత సముద్ర శక్తికి కొత్త కోణాన్ని అందించడంలో ఒడిశా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. గతంలో నావికుల ధైర్యసాహసాలను ప్రశంసించిన ప్రధాని మోదీ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినా సముద్రాన్ని దాటేంత ధైర్యం వారికి ఉందన్నారు. వ్యాపారులు ఇండోనేషియాలోని బాలి, సుమత్రా, జావా వంటి ప్రదేశాలకు నౌకలలో ప్రయాణించేవారు. ఇది వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, సంస్కృతి పరిధిని వివిధ ప్రదేశాలకు విస్తరించటానికి సహాయపడింది. నేడు ఒడిశా సముద్ర శక్తి 'వికసిత్ భారత్' సంకల్పాన్ని నెరవేర్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ●

ప్రత్యేక కథనం




## అవుట్ సోర్సింగ్ నుంచి అగ్రస్థానానికి

# భవిష్యత్ ప్రపంచ విప్లవానికి భారత్ 'జిసిసి'ల సారథ్యం

**భారత్ ప్రతి రంగంలోనూ సరికొత్త రికార్డులతో తన స్థానాన్ని నానాటికీ పటిష్ఠం చేసుకుంటోంది. సేవలకు సంబంధించి సాఫ్ట్ వేర్/సమాచార సాంకేతిక రంగాల్లో ఎగుమతులు వృద్ధిని నమోదు చేస్తున్నాయి. అలాగే అంతర్జాతీయ సాధికార కేంద్రాల (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్-జిసిసి) ప్రధాన కూడలిగా భారత్ ఎదగడంలో వాణిజ్య సేవల ఎగుమతులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశంలో 'జిసిసి'ల సంఖ్య వేగంగా పెరుగుతూ ఇక్కడి వాణిజ్య అనుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. భారత్ 'జిసిసి' కూడలిగా ఆవిర్భవించడమన్నది యాదృచ్ఛికం కాదు.. విస్తృత ప్రయోజనాల దిశగా అనుసరిస్తున్న సమర్థ వ్యూహం ఫలితమిది.**

అంతర్జాతీయ సాధికార కేంద్రాల (జిసిసి) రాజధానిగా భారత్ ఇప్పటికే తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ప్రపంచంలో సగానికి పైగా 'జిసిసి'లకు... అంటే– 1,800 కేంద్రాలకు నేడు ఆతిథ్యమిస్తోంది. వివిధ అంతర్జాతీయ కంపెనీల ప్రపంచవ్యాప్త కార్యకలాపాలను ఇవి సొంత కార్యాలయాల తరహాలో పర్యవేక్షిస్తాయి. ఇందులో భాగంగా విశ్లేషణలు, సాంకేతికత తోడ్పాటు, ఉత్పత్తుల రూపకల్పన, ఆవిష్కరణలు సహా విభిన్న బాధ్యతలను నిర్వహిస్తాయి. వీటిలో 19 లక్షల మందికిపైగా ఉపాధి పొందుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా ఉన్నత విలువగల సేవల ప్రదానంలో భారత్ సామర్థ్యం ఇనుమడిస్తోంది.ఈ రంగం

> **భారత్‌లోని బలమైన సమాచార సాంకేతిక ప్రతిభ, డేటా రక్షణ చట్టాలు, 'గిఫ్ట్' (జిఐఎఫ్‌టి) డేటా ఎంబసీ కార్యక్రమం వంటివి వాణిజ్య-వ్యాపారాలకు సురక్షిత డిజిటల్ అనుసంధానం కల్పిస్తాయి. మన దేశం ప్రధాన కంపెనీల అంతర్జాతీయ సాధికార కేంద్రాల (జిసిసి) స్థావరంగా మారిందంటే- యువతరం ప్రతిభే అందుకు కారణం.**
>
> **- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**







## అంతర్జాతీయ సాధికార కేంద్రాల (జిసిసి) గురించి తెలుసుకుందాం

ప్రపంచవ్యాప్త ప్రతిభానైపుణ్యాలు, వనరులు సద్వినియోగం కోసం వివిధ కంపెనీలు, కార్పొరేషన్లు విదేశాల్లో అంతర్జాతీయ సాధికార కేంద్రాల (జిసిసి)లను ఏర్పాటు చేసుకుంటాయి. సాధారణంగా ఇవి ఆయా భారీ/బహుళజాతి సంస్థలలో అంతర్భాగంగా ఉంటాయి. పరిశోధన-అభివృద్ధి, సమాచార సాంకేతిక సేవలు, వ్యాపార ప్రక్రియల అవుట్‌సోర్సింగ్, ఇంజనీరింగ్ సేవలు వంటి రకరకాల సేవలను ఇవి అందిస్తాయి. వైవిధ్యభరిత నైపుణ్యాలను అందిపుచ్చుకోవడం, ఖర్చులు తగ్గించడం, సామర్థ్యం మెరుగు సహా ప్రపంచమంతటా ఆయా సంస్థల ప్రభావ విస్తరణకు 'జిసిసి'లు ఎంతో కీలకం. ఈ కేంద్రాలను 'గ్లోబల్ ఇన్-హౌస్ సెంటర్స్' (జిఐసి), 'క్యాప్టివ్ సెంటర్స్' అని కూడా వ్యవహరిస్తారు. వీటిని ఏర్పాటు చేసుకునే సంస్థ మార్కెట్ పోటీ నుంచి ప్రయోజనం పొందగలుగుతుంది. అందుకే, అనేక ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు భారత్‌లో 'జిసిసి'లను ఏర్పాటు చేసుకుంటున్నాయి.

### సులభతర వాణిజ్యం

- 'జిసిసి'ల ఏర్పాటు కోసం భారత్ 'స్పైస్ ప్లస్' (SPICe+ సింప్లిఫైడ్ ప్రొఫార్మా ఫర్ ఇన్‌కార్పొరేటింగ్ కంపెనీ ఎలక్ట్రానికల్లీ) విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది కంపెనీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళతరం చేయడంవల్ల సమయంతోపాటు వ్యయప్రయాసలు తగ్గుతాయి.
- అలాగే నిబంధనానుసరణ భారం తగ్గింపు దిశగా 2024లో ప్రభుత్వం రూపొందించిన 'జన్ విశ్వాస్' (నిబంధనల సవరణ) చట్టం కూడా కీలక పాత్ర పోషించింది.
- ఈ చట్టం ద్వారా ప్రభుత్వం 19 మంత్రిత్వ శాఖల పరిధిలోని 42 కేంద్ర చట్టాల్లో 183 నిబంధనలను నేరరహితం చేసింది. ఆ మేరకు నిబంధనల సరళీకరణతో వ్యవస్థాపకులకు సౌలభ్యం కల్పించి, వాణిజ్య అనుకూల వాతావరణాన్ని ప్రోత్సహిస్తోంది.

### మేక్ ఇన్ ఇండియా

- భారత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) విధానం అనేక రంగాల్లో 100 శాతం పెట్టుబడులకు విదేశీ యాజమాన్యాలను అనుమతిస్తుంది. దీంతో 'జిసిసి'లు ఎంతో ప్రయోజనం పొందడమేగాక స్వతంత్రంగా పనిచేసుకునే అవకాశం కూడా లభిస్తుంది.
- ప్రత్యేక ఆర్థిక మండళ్లు (సెజ్), సాంకేతిక పార్కుల ఏర్పాటు ద్వారా కంపెనీలకు వ్యయం తగ్గింపు సహా తొలి ఐదేళ్ల ఎగుమతి లాభాలపై 100 శాతం ఆదాయపు పన్ను రాయితీ వంటి పన్ను మినహాయింపుల ప్రయోజనం పొందే వీలుంది.

### డిజిటల్ ఇండియా

- భారత యువతరానికి భవిష్యత్ సాంకేతిక నైపుణ్య శిక్షణ దిశగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషి సమన్వయానికి 2023లో ప్రభుత్వం 'స్కిల్ ఇండియా డిజిటల్' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది.
- అలాగే డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ ఉన్నతీకరణ కోసం ప్రైవేట్ రంగం-ఉన్నత విద్యా సంస్థలతో భాగస్వామ్యం కూడా ఏర్పరచుకుంది.
- ఈ చర్యలకు మరింత ఊపునిస్తూ కృత్రిమ మేధ (ఎఐ) వ్యవస్థ ఉన్నతీకరణకు మంత్రిత్వశాఖల స్థాయి కార్యక్రమాల సంఖ్య కూడా పెరిగింది.
- నియంత్రణల సడలింపు, ప్రోత్సాహకాలు, నైపుణ్య సమృద్ధ కార్మికశక్తి సమ్మేళనమే నేటి పోటీ ప్రపంచంలో భారత్ ముందంజకు దోహదం చేసింది.

**"విదేశీ కంపెనీలు భారత్‌లో 'జిసిసి'లను ఏర్పాటు చేసుకోవడం సర్వసాధారణం. అయితే, ఈ శక్తిమంతమైన విధానాన్ని ఇప్పుడు భారత సంస్థలు కూడా అనుసరిస్తున్నాయి. కార్యకలాపాల గరిష్ఠ విస్తరణ, విలువ పెంపు, వ్యూహాత్మక వృద్ధికి ఉత్తేజమిచ్చే 'జిసిసి' చట్రంలోని ప్రగతిశీల సామర్థ్యాన్ని ఈ మార్పు ప్రస్ఫుటం చేస్తోంది."**

**లలిత్ ఆహుజా, 'ఎఎన్ఎస్ఆర్' వ్యవస్థాపకుడు/సీఈవో, అక్టోబర్ 2024**

మార్కెట్ పరిమాణం 2014-15 నాటికి 19.6 బిలియన్ డాలర్లు కాగా, 2022-23లో 60 బిలియన్ డాలర్లకు పెరగడమే ఇందుకు నిదర్శనం. 'నాస్‌కామ్-కెపిఎంజి' నివేదిక ప్రకారం ఈ రంగంలో వార్షిక వృద్ధి 11.4 శాతంగా నమోదైంది. 'జిసిసి'లు ప్రతి డాలరు పెట్టుబడిపై 3 డాలర్ల బహుగుణ లబ్ధినిచ్చే శక్తిమంతమైన కేంద్రాలు. అంతేగాక ఇవి సృష్టించే ప్రతి ఉద్యోగానికీ స్థానిక ఆర్థిక వ్యవస్థలో 5 రెట్ల ఉపాధి లభించేలా తోడ్పడగలవు.

**వ్యయం ఆదాయే కాకుండా పోటీతత్వం... విలువ ప్రదానమే భారత్ ఎంపికకు మూలం**

భారత్‌లో 'జిసిసి'ల పోటీతత్వ ప్రయోజనం ఈ దశాబ్దంలో మరింత స్పష్టంగా కనిపిస్తోంది. పరిశోధన-అభివృద్ధి, మేధా సంపద సృష్టి వంటి ఉన్నత విలువగల కార్యకలాపాలపై ఇవి నిశితంగా దృష్టి సారించడమే ఇందుకు కారణం. తద్వారా అనతికాలంలోనే ఆవిష్కరణల కూడళ్లు, నైపుణ్య కేంద్రాలుగా రూపాంతరం చెందుతూ విలువ శ్రేణి వేగం పెంచే సామర్థ్యం సంతరించుకున్నాయి. అంతర్జాతీయ పోటీలో ఈ ముందంజ ప్రపంచ స్థాయి వేతన వ్యూహానికి దోహదం చేసింది. దీనివల్ల 'జిసిసి'లు ఖర్చు తగ్గింపు కేంద్రాల స్థాయి నుంచి లాభార్జన కేంద్రాలుగా మారుతున్నాయి.

**వ్యూహాత్మక భౌగోళిక విస్తరణ సౌలభ్యం**

దేశవ్యాప్తంగా 2, 3 అంచెల్లోగల అహ్మదాబాద్, కొచ్చి, విశాఖపట్నం, జైపూర్, కోయంబత్తూర్ వంటి అనేక నగరాలు నేడు బహుళజాతి కంపెనీల 'జిసిసి'లకు లక్షిత ప్రదేశాలుగా ఆవిర్భవించాయి. తక్కువ వ్యయంతో కార్యకలాపాల నిర్వహణపై ఆయా సంస్థల అవసరాలకు ఇవి అనుగుణమైనవి కావడమే ఇందుకు కారణం. అంతేగాక నాణ్యమైన, విభిన్న ప్రతిభాసామర్థ్యాల సద్వినియోగానికి అవకాశం ఉండటం మరిన్ని ఫలితాలిచ్చింది.

## భారత్‌లోని అంతర్జాతీయ సాధికార కేంద్రాలు

ఉపాధి సృష్టికర్తలు — బహుగుణ ఆదాయ జనకాలు




*మూలం: 2023 ఆర్థిక సంవత్సర నివేదిక, జెఎల్ఎల్ ఇండియా, 'నాస్‌కామ్-కెపిఎంజి' 2024 నివేదిక*

### 'జిసిసి'ల కూడలిగా భారత్ ఆవిర్భావం యాదృచ్ఛికం కాదు

'జిసిసి'ల సంఖ్య వేగంగా పెరగడం భారత వాణిజ్యానుకూల వాతావరణానికి నిదర్శనం. వాణిజ్య సౌలభ్యం, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు 'జిసిసి'ల అవసరాలను పూర్తిగా తీర్చగలవు. ఇక దేశవ్యాప్తంగా డిజిటల్ నైపుణ్యం కూడా పెరిగింది కాబట్టే, 'జిసిసి'ల స్థాపనలో భారత్ ప్రపంచ పోటీదారు దేశాలను అధిగమిస్తూ ప్రధాన గమ్యంగా మారింది. మరోవైపు అసమాన ప్రతిభకు, వాణిజ్య సౌలభ్యానికి నెలవు గనుక మన దేశం 'జిసిసి'ల ప్రపంచ కూడలిగా ఎదగడం యాదృచ్ఛికమేమీ కాదు. ఎంతో శ్రద్ధతో రూపొందించిన వ్యూహం ఫలితమిది!

### ఈ అవకాశాన్ని దేశ ప్రగతికి ఆలంబనగా మార్చుకున్న కేంద్రం

దేశంలో 'జిసిసి'లు శరవేగంగా విస్తరించడం భారత్‌లో వాణిజ్య హిత వాతావరణానికి నిదర్శనం. అలాగే వాణిజ్య సౌలభ్య కల్పన, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు 'జిసిసి'ల అవసరాలకు పూర్తి అనుగుణంగా ఉంటాయి. దీనికితోడు దేశంలో డిజిటల్ నైపుణ్యం కూడా ఇనుమడించింది.

### మలేషియా, వియత్నాం, ఫిలిప్పీన్స్ వంటి పోటీదారు దేశాలకన్నా భారత్ ముందంజకు కారణాలివే:

- 'జిసిసి'ల ఏర్పాటు రీత్యా మలేషియా, వియత్నాం, ఫిలిప్పీన్స్ ఇంకా ఎదిగే దశలోనే ఉండగా వాటితో పోలిస్తే బలమైన, వర్ధమాన వాతావరణ వ్యవస్థతో భారత్ ముందంజ వేసింది.
- హైస్పీడ్ ఇంటర్నెట్, అత్యాధునిక కార్యాలయ ప్రాంగణాలు సహా అత్యధునాతన భౌతిక-డిజిటల్ మౌలిక సదుపాయాలతో 'జిసిసి'ల అవసరాలు తీర్చేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉంది.
- మలేషియా, వియత్నాంలలో సానుకూలత చౌకైన కార్మిక వ్యయానికి మాత్రమే పరిమితం.
- ఇక ఫిలిప్పీన్స్ 'బిపిఒ' సేవలు అందించడాన్ని మించి ఎదగలేకపోతోంది.
- ప్రతిభాపాటవాల వృద్ధిలో మలేషియా, వియత్నాం సాపేక్షంగా భారత్‌తో సరితూగలేని స్థితిలో ఉన్నాయి.




ఈ వ్యూహం ఆయా నగరాల్లో స్థానిక ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా మారి వస్తుసేవల డిమాండ్ పెరగడానికి తోడ్పడింది. అంతేగాక ఆవిష్కరణ-అభివృద్ధికి శక్తిమంతమైన వాతావరణ సృష్టి ద్వారా ఉభయతారకంగా రూపొందింది.

ఈ పెరుగుదల స్థిరాస్తి, ఆతిథ్యం, చిల్లర వర్తకం, రవాణా రంగాల్లో వృద్ధికి కూడా ఉత్తేజాన్ని ఇచ్చింది. దీంతో ఈ ప్రాంతాలు వర్ధమాన వ్యాపార కేంద్రాలుగా రూపొందుతున్నాయి. అంకుర సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో భాగస్వామ్యం వంటివి ‘జిసిసి’లను స్థానిక వ్యవస్థల్లో అంతర్భాగం చేశాయి. ఇప్పుడివి ఆవిష్కరణలను-సమన్వయపూర్వక కార్యాచరణను కూడా ప్రోత్సహిస్తున్నాయి. ప్రతిభాపాటవాల సౌలభ్యంతోపాటు వ్యయ ప్రయోజనాలు, సహాయావరణం ఫలితంగా ఇవి వేగంగా ఏర్పాటు కావడం భారత్ ఆధిపత్యాన్ని పటిష్ఠం చేసింది.●

**“**

**భారత్‌లో ‘జిసిసి’ల వృద్ధి సంఖ్యకు మాత్రమే పరిమితం కాదు... వైవిధ్యం, వ్యూహాత్మక ప్రాముఖ్యం కూడా అందుకు కారణం. కాబట్టే, గడచిన ఐదేళ్లలో వీటిలో సగానికి పైగా కేంద్రాలు ఉన్నత ప్రభావశీల విధుల పరిధిని విస్తృతం చేశాయి. తద్వారా సంప్రదాయ సేవలందించే పాత్రకు మించి నిర్దిష్ట, ప్రగతిశీల కూడళ్లుగా పని చేయగల సామర్థ్యం సంతరించుకున్నాయి.**

**నాస్‌కామ్ శ్వేతపత్రం, నవంబరు 2024**




# ఆకలి, పేదరికంపై పోరాటానికి ప్రపంచ కూటమి

**సాంకేతికత, పర్యావరణం, సామాజిక సార్వజనీనత, ఆకలి, పేదరికంపై పోరాటం వంటి ముఖ్యమైన ప్రపంచ సమస్యలపై ప్రధాని నరేంద్ర మోదీ పలువురు ప్రపంచ నాయకులతో సమగ్ర చర్చలు జరిపారు. ఆయన నవంబర్ 16 నుండి 20 వరకు తన ఐదు రోజుల పర్యటనలో భాగంగా బ్రెజిల్‌లో నిర్వహించిన జి-20 శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. నైజీరియా, గయానా దేశాలను కూడా సందర్శించారు. ఆయా దేశాల అధినేతలకు భారతదేశం సాధించిన పురోగతిని ప్రపంచ సమస్యలపై భారతదేశ విధానాలను వివరించారు.**

ఐదు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ 19వ జి-20 సదస్సుకు హాజరయ్యారు. ట్రోకా సభ్యుని హోదాలో ఆయన ఈ సదస్సులో పాల్గొన్నారు. దీనితో పాటు నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఆ దేశాన్ని సందర్శించారు. గయానా అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు గయానాలో పర్యటించారు. ఈ రెండూ ఆయనకు ఆ దేశాల్లో మొదటి పర్యటనలు. గత 50 ఏళ్లలో ఈ దేశాల్లో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. రెండవ ఇండియా-కారికామ్ శిఖరాగ్ర సదస్సుతో సహా అనేక ఇతర కార్యక్రమాలకు కూడా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ పర్యటనలో, ప్రధాని నరేంద్ర మోదీని గయానా, డొమినికా, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ నైజీరియా దేశాలు తమ దేశ జాతీయ అవార్డులతో సత్కరించాయి.

నవంబర్ 18న నిర్వహించిన జి-20 ప్రారంభ సమావేశంలో 'సామాజిక సార్వజనీనత, ఆకలి, పేదరికంపై పోరాటం' అనే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారిస్తూ ఏర్పాటుచేసిన బ్రెజిల్ జి-20 ఎజెండాను ఆయన అభినందించారు. ఈ విధానం గ్లోబల్ సౌత్ దేశాల ఆందోళనలను ప్రత్యేకంగా పేర్కొన్నదని అన్నారు. అంతేకాదు, ఈ విధానం న్యూఢిల్లీ జి-20 శిఖరాగ్ర సదస్సులో వెలువడిన ప్రజల కేంద్రీకృత నిర్ణయాలను ముందుకు తీసుకెళ్లిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రియోలో జరుగుతున్న చర్చల్లో 'ఒకే ధరిత్రి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' అంటూ  జి-20 ప్రెసిడెన్సీలో భారతదేశం ఇచ్చిన పిలుపు కూడా ప్రతిధ్వనించింది. ఆకలి, పేదరికాన్ని ఎదుర్కోవటానికి భారతదేశం చేస్తున్న కృషి గురించి మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ, గత పదేళ్లలో భారత్ 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటపడేసిందని, దేశంలోని 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

ఆఫ్రికా, ఇతర దేశాల్లో ఆహార భద్రతను బలోపేతం చేసేందుకు

## ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న భారతీయుల పట్ల పెరిగిన గౌరవం

గత 10 సంవత్సరాలలో, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, దేశం వేగంగా అభివృద్ధి చెందింది. అంతేకాకుండా ప్రధాని అమలు చేస్తున్న విధానాలు, భారతదేశం సాధిస్తున్న పురోగతి అనేవి ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న భారతీయులకు తగిన బలాన్ని ఇస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో భారతీయులకు గౌరవం పెరుగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీకి ఏ దేశమైనా అత్యున్నత పౌర పురస్కారాన్ని ఇచ్చినప్పుడు, అది తనది కాదు, ప్రతి భారతీయుడిదీ అని చెబుతూ తాను స్వీకరించిన పురస్కారాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని నైజీరియా దేశం తమ జాతీయ అవార్డు 'గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ నైజర్'తో ఘనంగా సత్కరించింది. భారత్ , నైజీరియా రెండూ రెండు శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలు. ఈ రెండు దేశాలు తమ ప్రజల సంక్షేమం కోసం కలిసి పనిచేస్తున్నాయి. అలాగే, కోవిడ్ 19 మహమ్మారి సమయంలో డొమినికాకు భారతదేశం అందించిన మద్దతు రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఇందుకోసం ప్రధాని చేసిన కృషికి గుర్తింపుగా ప్రధాని నరేంద్ర మోదీని 'డొమినికా అవార్డ్ ఆఫ్ హానర్'తో సత్కరించారు.

స్టేట్ హౌస్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ప్రధాని నరేంద్ర మోదీకి నైజీరియా జాతీయ అవార్డు అయిన 'గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ నైజర్'ను ప్రదానం చేశారు. ప్రధాని రాజకీయ చతురతకు, భారతదేశం-నైజీరియాల మధ్య సంబంధాలను పెంపొందించడంలో ఆయన చేసిన విశిష్టమైన కృషికిగాను ఈ ఉన్నత పురస్కారాన్ని ఆయనకు అందించారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతతో కూడిన నాయకత్వం కారణంగా భారతదేశం ప్రపంచ శక్తిగా అవతరిస్తోందని ఈ అవార్డు ప్రదానం సందర్భంగా అందించిన పురస్కారపత్రంలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న ప్రగతిశీల పాలన ఐక్యతను, శాంతిని ప్రోత్సహిస్తోంది అని.. ప్రజలందరికీ శ్రేయోదాయకంగా ఉందని నైజీరియా ప్రశంసలు కురిపించింది.



1969 తర్వాత గయానా పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ నేత ప్రధాని నరేంద్ర మోదీ

గయానా అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రదానం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడని, అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను ప్రపంచ వేదికలపై రక్షిస్తున్నారని పేర్కొంటూ గయానా దేశం ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ప్రపంచ ప్రగతికోసం అసాధారణ సేవలందిస్తున్నారని, భారతదేశం-గయానా సంబంధాలను బలోపేతం చేయడం కోసం నిబద్ధతతో కృషి చేస్తున్నారని ఈ పురస్కారంతో గౌరవించారు. ప్రధాని నరేంద్ర మోదీ గయానా అత్యున్నత జాతీయ పురస్కారం పొందిన నాల్గవ విదేశీ నేతగా గుర్తింపు పొందారు

భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రధాని నరేంద్ర మోదీ సభ్యులకు వివరించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో కొనసాగుతున్న సంఘర్షణలవల్ల ఉత్పన్నమయ్యే ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభాల కారణంగా ప్రపంచ దక్షిణ దేశాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆకలి, పేదరికంపై పోరాటం చేయాలనే లక్ష్యంతో ప్రపంచ కూటమిని స్థాపించడానికి బ్రెజిల్ చూపుతున్న శ్రద్ధను ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. సుస్థిర అభివృద్ధి, ఇంధన మార్పు అనే అంశంపై ఏర్పాటు చేసిన జి-20 సమావేశంలో మాట్లాడుతూ సెషన్ థీమ్ చాలా సందర్భోచితమైనదని ప్రధాని అన్నారు. ఇది రాబోయే తరాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన జి-20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా, ఎస్‌డీజీలను వేగవంతం చేయడానికిగాను వారణాసి కార్యాచరణ ప్రణాళికను ఆమోదించారు. 2030 నాటికి పునరుత్పాదక శక్తిని మూడు రెట్లు పెంచాలని, ఇంధన సామర్థ్య రేటును రెట్టింపు చేయాలని తీర్మానం చేశారు. ఈ తీర్మానాలను బ్రెజిల్ ప్రెసిడెన్సీ కింద అమలు చేయాలనే విషయానికి ప్రాధాన్యత ఇచ్చారు. సుస్థిర అభివృద్ధి ఎజెండా పట్ల భారతదేశ నిబద్ధత, ప్రయత్నాలను ప్రధాని

> **ఆకలి, పేదరికంపై పోరాటానికిగాను ప్రపంచ కూటమిని ఏర్పాటు చేయడంలో బ్రెజిల్ చేసిన కృషికి భారతదేశం మద్దతు పలుకుతోంది. న్యూఢిల్లీ శిఖరాగ్ర సదస్సులో ఆమోదించిన ఆహార భద్రతపై దక్కన్ ఉన్నత స్థాయి సూత్రాల అమలులో ఇది ఒక ముఖ్యమైన అడుగు.**
>
> **– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

నరేంద్ర మోదీ అందరికీ వివరించారు. గత దశాబ్దంలో, భారతదేశంలో 4 కోట్లకు పైగా కుటుంబాలకు నివాస గృహాలను అందించడం జరిగింది. గత ఐదేళ్లలో 12 కోట్లకు పైగా ఇళ్లకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేశారు. 10 కోట్లకు పైగా కుటుంబాలకు స్వచ్ఛమైన వంట






ఇంధనం అందించడంతోపాటు 11.5 కోట్ల కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది. దాదాపు కోటి కుటుంబాలను ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ రూఫ్‌టాప్ ప్రోగ్రామ్‌తో అనుసంధానించడం జరిగింది. భారతదేశ ఆలోచనలు తన అభివృద్ధికే పరిమితం కాకుండా మొత్తం మానవజాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వుంటాయని ప్రధాని వివరించారు.

ప్రపంచ వృద్ధి రేటు కేవలం 3 శాతానికి పైగా ఉంది. ఈ శతాబ్దం ప్రారంభం నుండి తీసుకుంటే ఇప్పుడు కనిష్టంగా ఉంది. అయితే కరోనా మహమ్మారి వచ్చేంత వరకు ప్రపంచ సగటు వృద్ధి 4 శాతంగా ఉంది. అలాగే, సాంకేతికత చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని సరిగ్గా వినియోగించినట్లయితే, వృద్ధిని పెంచడానికి, అసమానతలను తగ్గించడానికి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డీజీలను) సాధించే మార్గంలో అడ్డంకులను తొలగించడానికి ఇది ఒక చరిత్రాత్మక అవకాశంగా ఉపయోగపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా మెరుగుపరిచిన, చక్కగా రూపొందించిన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ) అనేది ఆయా అభివృద్ధి కార్యక్రమాలకు డేటా ఉపయోగపడేలా పని చేస్తుందని, కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి, మెరుగైన ఆరోగ్యపరమైన, విద్యాపరమై ఫలితాలను అందించడానికి దోహదం చేస్తుందని తమ అనుభవాల ఆధారంగా పలు జి-20 దేశాలు సూచించాయి. జి-20 దేశాలు పెద్ద ఎత్తున వాటిని వినియోగించడం వల్ల పౌరుల జీవితాల్లో సమూలమైన మార్పును తీసుకురావచ్చు. ఈ మార్పు అనేది శక్తివంతమైన ప్రజాస్వామ్య సూత్రాలపై విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుంది.

**నిర్ణయాల దిశను నిర్ణయించే "హ్యూమానిటీ ఫస్ట్ (మానవతే ముఖ్యం)" విధానం**

గయానా పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. భారతీయుల తరపున పార్లమెంటు ప్రతినిధులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రయత్నాలతోపాటు నేటి ప్రపంచ పరిస్థితులపై కూడా నిరంతరం నిఘా ఉంచాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. భారతదేశం, గయానా దేశాలు స్వాతంత్ర్యం సాధించినప్పుడు, ప్రపంచం వివిధ రకాల సవాళ్లను ఎదుర్కొంది. నేడు కూడా 21వ శతాబ్దపు ప్రపంచం వివిధ రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత నిర్మించిన వ్యవస్థలు, సంస్థలు కుప్పకూలుతున్నాయి. ఈ పరిస్థితులలో, ఈ రోజు ప్రపంచం ముందుకు సాగడానికి బలమైన మంత్రం ప్రజాస్వామ్యానికి, మానవత్వానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే. అందరినీ కలుపుకొని పోవాలని, అందరి అభివృద్ధిలో పాలుపంచుకోవాలి అనే సూత్రాలను ప్రజాస్వామ్య స్ఫూర్తి మనకు బోధిస్తోంది. హ్యూమానిటీ ఫస్ట్ (మానవతే ముఖ్యం) అనేది మన నిర్ణయాలకు ఆధారం అయినప్పుడు, ఫలితాలు మానవాళికి కూడా అనుకూలంగా ఉంటాయి. గయానా అభివృద్ధికి భారత్ కూడా అన్ని విధాలా సహకారం అందిస్తోంది. మౌలిక సదుపాయాల ఏర్పాటుకోసం పెట్టుబడి అయినా లేదా సామర్థ్య నిర్మాణంలో పెట్టుబడి అయినా సరే అన్నిటిలోనూ భారతదేశం గయానా కలిసి పనిచేస్తున్నాయి. అది భారతదేశం అందించిన ఫెర్రీ అయినా లేదా విమానం అయినా, అవి గయానాకు బాగా ఉపయోగపడుతున్నాయి. పునరుత్పాదక ఇంధన రంగం, సౌర విద్యుత్ రంగంలో కూడా భారతదేశం సహాయం చేస్తోంది అని ప్రధాని పేర్కొన్నారు.

**గయానాతో భారతదేశ సంబంధాలకు 180 సంవత్సరాల క్రితమే పునాది**

గార్డెన్ సిటీ ఆఫ్ ది కరీబియన్‌గా పేరొందిన జార్జ్‌టౌన్‌లో ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. 56 ఏళ్ల తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇరు దేశాల మధ్య సంబంధాలలో ముఖ్యమైన మైలురాయి. 24 ఏళ్ల క్రితమే సాధారణ పౌరుడిగా గయానాను సందర్శించే అవకాశం వచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ గతాన్ని స్మరించుకున్నారు. ఆ సమయంలో భారతదేశం, గయానా మధ్య సంబంధాలు ఎంత చారిత్రాత్మకంగా, విస్తృతంగా ఉన్నాయనే విషయంపై నాకు అవగాహన ఉందని అన్నారు. ఈ సమావేశం రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడుతుంది అని ఇరుదేశాల అధినేతలు స్పష్టం చేశారు. దీనితో పాటు, అనేక నూతన కార్యక్రమాలను గుర్తించామని అన్నారు. వ్యవసాయ పరిశోధనా సంస్థలు, ఫార్మా, జన్ ఔషధి కేంద్రాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతికత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ల మధ్య సహకారాన్ని పెంచుకోవడంతోపాటు సహజ



**గయానాతో మా భాగస్వామ్యం ఇప్పుడు నూతన దశను చేరుకుంది. భారతదేశ ఇంధన డిమాండ్ వేగంగా పెరుగుతోంది. భారతదేశం కూడా తన వనరులను పెంచుకుంటోంది. ఇందులో, మేము గయానాను ఒక ముఖ్యమైన శక్తి వనరుగా పరిగణిస్తున్నాం. గయానాలో మరిన్ని పెట్టుబడులు పెట్టేలా వ్యాపార సంస్థలను ఒప్పించడానికి మేము నిరంతరం ప్రయత్నిస్తున్నాం.**

**– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

భాగస్వాములుగా ముందుకు సాగాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన అన్నారు.

180 సంవత్సరాల క్రితం, భారతదేశం నుండి గయానాకు వచ్చినవారు రెండు దేశాల మధ్య సంబంధాలకు పునాది వేశారని చరిత్రను ప్రధాని నరేంద్ర మోదీ గుర్తు చేశారు. గయానా అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీయే స్వయంగా భారతీయ కమ్యూనిటీకి పెద్ద బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. ఇక్కడ జరుపుకునే 'ఫాగ్వా' పండుగ వైభవం, గొప్పదనం అనేవి భారతదేశం, గయానా సంస్కృతుల అద్భుత సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

### భారతదేశ ప్రజలలో సంస్కృతి పట్ల గౌరవం

నైజీరియాలో నివసిస్తున్న భారతీయులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. పిల్లలు తమ వృత్తి, ఉద్యోగాల్లో ముందుకు వెళుతున్నప్పుడు, తల్లిదండ్రులు సంతోషిస్తారని, గర్వపడతారని అన్నారు. అదే సంతోషం, గర్వం తమకు కలుగుతున్నాయని ఆయన అన్నారు. నైజీరియాలో నివసిస్తున్న భారతీయులు సందర్భం మంచిదైనా, చెడుదైనా ఎల్లప్పుడూ నైజీరియాకు అండగా నిలుస్తున్నారని అన్నారు. అనేకమంది భారతీయ వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను స్థాపించారని, నైజీరియా అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. భారతీయులు తమ దేశ సంస్కృతి కారణంగా ఇక్కడ సంపాదించుకున్న గౌరవం ఈ దేశంలో ప్రతిచోటా స్పష్టంగా కనిపిస్తున్నదని ప్రధాని ప్రశంసించారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి మాతృమూర్తిలాంటిదని, ఆఫ్రికాలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నైజీరియాకు పేరుందని ప్రధాని వివరించారు. ప్రపంచంలో ఎప్పుడు ఏ సమస్య వచ్చినా భారతదేశం ముందుగా స్పందిస్తూ విశ్వ బంధువుగా సేవలందిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో కలకలం చెలరేగింది. ప్రతి దేశం వ్యాక్సిన్ కోసం ఆందోళన చెందింది. ఆ సంక్షోభ సమయంలో వీలైనన్ని దేశాలకు వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచాలని భారత్ నిర్ణయించింది. భారతదేశం వ్యాక్సిన్ల ఉత్పత్తిని పెంచింది. అంతేకాదు 150కి పైగా దేశాలకు మందులను, టీకాలను పంపిందని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశ కృషి కారణంగా నైజీరియా సహా అనేక ఆఫ్రికన్ దేశాల్లో వేలాది మంది ప్రాణాలు కాపాడుకున్నారని గతాన్ని వివరించారు. ●

## ప్రధాని విదేశీ పర్యటనలతో బలోపేతమైన ద్వైపాక్షిక సంబంధాలు

బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న జి-20 సమ్మిట్ సందర్భంగా ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో, ఇద్దరు నేతలు భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు హొరిజన్ 2047 రోడ్‌మ్యాప్, ద్వైపాక్షిక ప్రకటనల ద్వారా ద్వైపాక్షిక సహకారం, అంతర్జాతీయ భాగస్వామ్యం మొదలైన అంశాల్లో ఇరు దేశాలకు వున్న ఉమ్మడి దార్శనికత గురించి పునరుద్ఘాటించారు. రక్షణ, అంతరిక్షం, పౌర అణుశక్తి వంటి వ్యూహాత్మక రంగాలతో సహా వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సంబంధాలను బలోపేతం అవ్వడంపట్ల ఇరువురు నేతలు ప్రశంసలు గుప్పించారు.

ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధాని సర్ కీర్ స్టార్‌మర్‌తో సమావేశమయ్యారు. ఇద్దరు ప్రధానుల మధ్య ఇదే తొలి సమావేశం. భారతదేశం, యునైటెడ్ కింగ్ డమ్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తమకున్న నిబద్ధతను ప్రధానులిద్దరూ పునరుద్ఘాటించారు. ఇందుకోసం ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, నూతన, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిశోధనలు, ఆవిష్కరణలు, గ్రీన్ ఫైనాన్స్, ప్రజల మధ్య సంబంధాలు మొదలైన అంశాలపై దృష్టి సారించడం ద్వారా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. ప్రధాని నరేంద్ర మోదీ నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌ను కూడా కలిశారు. ఇరువురు ప్రధానులు ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించారు. వివిధ రంగాలలో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే మార్గాలపై చర్చించారు. పోర్చుగల్ రిపబ్లిక్ ప్రధాని లూయిస్ మాంటెనెగ్రోతో కూడా ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య ఇదే తొలి భేటీ. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సైన్స్, టెక్నాలజీ, పర్యాటకం, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలతో సహా వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారంపై ఇద్దరూ చర్చించారు. ఇండోనేషియా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రబోవో సుబియాంటోతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. ఇద్దరు నేతల మధ్య ఇదే తొలి భేటీ. రిపబ్లిక్ ఆఫ్ ఇటలీ మంత్రిమండలి అధ్యక్షురాలు జార్జియా మెలోనిని కూడా ప్రధాని నరేంద్ర మోదీ కలిశారు. గత రెండేళ్లలో ఇద్దరు ప్రధానుల మధ్య ఇది ఐదో సమావేశం. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తోనూ ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు.



# జమున నాయకత్వంలో కలప మాఫియా, నక్సలైట్లపై పోరాటం

జననం: 19 డిసెంబర్ 1980

**అసామాన్య ధైర్యం, ప్రకృతి పట్ల ప్రేమ ఉన్న ఒక సాధారణ గ్రామీణ మహిళ అతిపెద్ద అటవీ మాఫియాను సవాలు చేసింది. 'జంగిల్ బచావో' ఆందోళన చేశారు. ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు పొందిన జమున టుడును ప్రపంచం లేడీ టార్జాన్‌గా పిలుస్తోంది. ఎన్ని బెదిరింపులు వచ్చినా సరే ఆమె తన సంకల్పాన్ని వదల్లేదు. అడవిని రక్షించాలనే తన నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. 20 ఏళ్లుగా చెట్లకు రాఖీ కట్టే అపూర్వ సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ఆమె చెట్లను తన సోదరులుగా పరిగణించి వాటిని రక్షిస్తున్నారు.**

ఆమె తన ప్రాణాలు పోతాయనే విషయం తెలిసినప్పటికీ మాఫియా నుంచి అడవిని కాపాడుతున్నారు. మాఫియా బెదిరింపులు ఆమె ధైర్యాన్ని విచ్ఛిన్నం చేయలేకపోయాయి. అడవులు, పర్యావరణంపట్ల ఆమెకున్న ప్రేమ కాస్త కూడా తగ్గలేదు. చేతిలో విల్లు, బాణాలలాంటి కొద్దిపాటి వనరులున్నాసరే వాటి సహాయంతో ఆక్రమణదారులను వెనక్కి వెళ్లేలా చేశారు. ఆమె ఒంటరిగా, తానే ఒక సైన్యమన్నట్టుగా మాఫియాపై పోరాటం ప్రారంభించారు. ఇప్పుడు ఆమె వెంట అనేక మంది అటవీ రక్షకులతోకూడిన సైన్యం తయారైంది. ఆమె 'సమితి'లో చాలా మంది చురుకైన మహిళా సభ్యులు ఉన్నారు. వారు ప్రతి రోజూ మూడు షిఫ్టులలో అడవికి కాపలా కాస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఆ పని చేస్తున్నారు.. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించి వార్తల్లో నిలిచిన ఝార్ఖండ్ మహిళ జమున టుడుకు, సామాజిక సేవ–పర్యావరణ రంగం కింద 2019లో పద్మశ్రీ అవార్డును ప్రకటించారు.

కొన్నేళ్లుగా అటవీ మాఫియా అనేది ఝార్ఖండ్‌లోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలోని మాతుర్ఖం గ్రామం చుట్టూ ఉన్న దట్టమైన అడవులను కొల్లగొడుతూ వుంది. విలువైన కలపకోసం, అరుదైన జంతుజాలం కోసం అడవిని ధ్వంసం చేస్తూ వచ్చారు. రాయంగ్‌పూర్‌లో 1980 డిసెంబర్ 19న జన్మించిన జమున టుడు ఆ గ్రామానికి చెందిన వ్యక్తినే వివాహం చేసుకొని అక్కడే నివసిస్తున్నారు. మాఫియాకు చెందినవారు దేశ చట్టాలను, గిరిజన సంప్రదాయాలను ధిక్కరించి చెట్లను నరికివేయడాన్ని చూసిన ఆమె ఆగ్రహంతో రగిలిపోయారు. ఈ విధ్వంసంపై పోరాటం చేయాలని జమున టుడు బలంగా నిశ్చయించారు. ఆమె తన గ్రామానికి చెందిన 25 మంది మహిళలను ఏకం చేసి ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, వారికి విల్లులు, బాణాలు, కర్రలు, ఈటెల్లాంటి ఆయుధాలు అందించారు. అడవులను దోచుకుంటున్న చౌరబాటుదారులతో పోరాడటానికి అడవిలోకి వెళ్లారు. ఆ విధంగా అందరి సహకారంతో ఆమె చేసిన అవిశ్రాంత ప్రయత్నాలతో పలు ప్రమాదకరమైన పోరాటాల తర్వాత జమున, ఆమె ఏర్పాటు చేసిన వన సురక్షా సమితి సభ్యులు కలిసి అటవీ భూమిని, జంతువులను, వృక్షాలను రక్షించారు. ఆమె ధైర్యం, అడవులపట్లగల ప్రేమ, అడ్డంకులను ఎదుర్కొనే పట్టుదలను గుర్తించిన ప్రపంచం ఆమెను లేడీ టార్జాన్ అని ప్రేమగా పిలుస్తోంది.

జమున తుడుకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించిన తర్వాత, ప్రధాని నరేంద్ర మోదీ 24 ఫిబ్రవరి 2019న 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఆమె కృషిని ఘనంగా ప్రశంసించారు.. ఝార్ఖండ్‌లో 'లేడీ టార్జాన్'గా పేరొందిన జమున టుడు కలప మాఫియా, నక్సలైట్లను ఎదుర్కోవడం సాహసోపేతమైన చర్యని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అక్రమార్కులు అడవిని నాశనం చేయకుండా కాపాడడమే కాకుండా పది వేల మంది మహిళలను ఏకం చేసి, వారిలో స్ఫూర్తిని నింపి చెట్లను, వన్యప్రాణులను రక్షించారని ప్రధాని వివరించారు. జమునాజీ కృషి ఫలితంగానే ఈ రోజు అక్కడి ప్రజలు తమ కుటుంబంలో ప్రతి బిడ్డ పుట్టినప్పుడు 18 చెట్లు నాటుతున్నారు. అంతేకాదు ఆడపిల్లకు పెళ్లయినప్పుడు 10 చెట్లు నాటుతున్నారని ప్రధాని తన ప్రసంగంలో ఆమె పోరాటాన్ని ప్రశంసించారు. ●



**Narendra Modi**
@narendramodi

यह बाबासाहेब के संविधान से मिली शक्ति है, जिसकी वजह से आज जम्मू-कश्मीर में भी हमारा संविधान पूरी तरह लागू हुआ है।

#75YearsOfConstitution



**Rajnath Singh**
@rajnathsingh

India has achieved a major milestone by successfully conducting flight trial of long range hypersonic missile from Dr APJ Abdul Kalam Island, off-the-coast of Odisha. This is a historic moment and this significant achievement has put our country in the group of select nations having capabilities of such critical and advanced military technologies.



**Amit Shah**
@AmitShah

PACS के माध्यम से जल्द शुरू होगा लॉन्गटर्म फाइनेंस, जिससे किसान और सशक्त होंगे।



**Nitin Gadkari**
@nitin_gadkari

It fills us all with immense pride that our Hon'ble Prime Minister Shri @narendramodi Ji has been conferred with Dominica's highest honor, the Dominica Award of Honour.



**Piyush Goyal**
@PiyushGoyal

Make In India से मिल रही,
Manufacturing और Export-led Growth को गति।



**Bhupender Yadav**
@byadavbjp

Guyana's President confers the country's highest civilian honour, the 'Order of Excellence', on PM Shri @narendramodi ji for his exceptional service to the global community and his efforts in strengthening relations between the two nations.

# Constitution has been a 'guiding light': Modi

Emphasises on sentiment of 'nation first' on Constitution Day



PHOTO: X/ @NARENDRAMODI

(*From left*) Parliamentary Affairs Minister Kiren Rijiju, BJP chief JP Nadda, Prime Minister Narendra Modi, Vice President Jagdeep Dhankhar, President Droupadi Murmu, Lok Sabha Speaker Om Birla, Rajya Sabha's Leader of Opposition Mallikarjun Kharge, Lok Sabha's Leader of Opposition Rahul Gandhi, and Rajya Sabha's Deputy Chairman Harivansh Narayan Singh in the Samvidhan Sadan during Constitution Day celebration

# 3 big ticket rly projects get cabinet nod

MUKESH RANJAN @ New Delhi

THE government on Monday approved a slew of mega projects, including the National Mission on Natural Farming (NMNF), two railway lines and a new concept of 'One National One Subscription' of study resources for students and researchers.

Announcing these after the meeting of the Union Cabinet chaired by Prime Minister Narendra Modi, Information & Broadcasting Minister Ashwini Vaishnaw said the government has approved the launching of the NMNF as a standalone Centrally sponsored scheme under the Ministry of Agriculture and Farmers' Welfare with a total cost of ₹2,481 crore with the Central share of ₹1,584 crore and the state's share of ₹897 crore till the 15th Finance Commission (2025-26).

The minister said rooted in the traditional knowledge inherited from their forefathers, farmers will practise natural farming, which involves local livestock integrated natural farming methods and diversified crop systems. "The natural farming follows local agro-ecological principles rooted in local knowledge, location specific

**APPROVED**

**CONTINUATION OF ATAL INNOVATION MISSION**
**₹2,750 crore**
FOR A PERIOD TILL MARCH 31, 2028
Scheme to pilot new initiatives designed to fill gaps in the ecosystem and scaling successes through Central and state governments, industry, academia and community

**ONE NATION ONE SUBSCRIPTION**
**₹6,000 crore**
FOR 3 YEARS (2025, 2026 & 2027)
Establishment of Anusandhan National Research Foundation to boost research
30 major international journal publishers included in the scheme
About 13,000 e-journals published by these publishers to be accessible to more than 6,300 government HEIs and Central government R&D institutions

**3 MULTITRACKING RAILWAY PROJECTS**
**₹7,927 crore**
FOR 4 YEARS
Projects to improve logistical efficiency by increasing the existing line capacity of the sections and enhancing transportation networks



**NATIONAL MISSION ON NATURAL FARMING**
**₹2,481 crore**
(CENTRE: ₹1,584 CRORE, STATE: ₹897 CRORE)
Scheme aims to promote natural farming practices
Mission to support farmers to reduce input cost of cultivation and dependency to externally purchased inputs
Scheme to be implemented in 15,000 clusters in gram panchayats and reach 1 crore farmers

**TATO-I HYDRO ELECTRIC PROJECT IN SHI YOMI DISTRICT OF ARUNACHAL ₹1,750 CRORE** The project, in Shi Yomi district of Arunachal Pradesh, with an installed capacity of 186 MW (3 x 62 MW) to produce 802 Million Units of energy

sion, the cabinet also approved three multi-tracking projects across Indian Railways to provide connectivity and facilitate ease of travelling by minimising logistics cost and reducing oil imports leading to lowering CO2 emissions.

Vaishnaw said the total cost of three projects is ₹7,927 crore and will be completed in four years. They will generate direct employment for about a lakh Manmad 4th line (160 km), Bhusawal-Khandwa third and fourth line (131 km) and Prayagraj (Iradatganj)-Manikpur 3rd Line (84 km). The projects will improve logistical efficiency by increasing the existing line capacity of the sections and enhancing transportation networks, resulting in streamlined supply chains and accelerated economic growth, he said.

In another decision, the Un- providing country-wide access to scholarly research articles and journal publication to the students and researchers.

"The scheme will be administered through a simple, user-friendly and fully digital process. This will be a "One Nation One Subscription" facility for the government higher education institutions and R&D laboratories of the central government. A total of about Rs.6,000

# J&K celebrates Constitution Day for first time

**Srinagar:** The Union Territory of J&K marked a historic first since its accession to India in 1947 as it celebrated the Constitution Day on Tuesday to commemorate the adoption of the Constitution of India on Nov 26, 1950.

LG Manoj Sinha led senior officers in reading the Preamble in the civil secretariat.

The assembly speaker administered the Preamble pledge in the House to mark the occasion. PM Narendra Modi referred to the events in his speech at the Supreme Court, saying the Constitution had now been fully implemented in J&K. TNN

# Over ₹2k-crore natural farming scheme cleared

**HT Correspondent**
letters@hindustantimes.com

**NEW DELHI:** The Union Cabinet, chaired by Prime Minister Narendra Modi, on Monday approved a ₹2,481-crore national mission on natural farming, a programme to promote chemical-free agriculture,



The mission is designed to

# Viksit Bharat Quiz Challenge gets underway in 12 languages

EXPRESS NEWS SERVICE
NEW DELHI, NOVEMBER 27

A 'VIKSIT Bharat Quiz Challenge', an online quiz for those between the ages of 15 and 29, is now under way. This comes ahead of the 'Viksit Bharat Young Leaders Dialogue', which is scheduled to be held in January.

The quiz can be accessed on *https://quiz2.mygov.in/* and is meant to test the participant's "understanding and awareness of India's significant milestones and achievements". With 10 questions the quiz is to be completed within five minutes. The quiz can be taken in 12 languages — English, Hindi, Assamese, Bengali, Gujarati, Kannada, Malayalam, Marathi, Odia, Punjabi, Tamil and Telugu.

The quiz is the first part of a four-stage selection process for the dialogue. It will be followed by a 1000-word essay competition from December 8 to 15. The third stage will be the State-level presentations that will take place from December 20 to 26. In the final stage, participants will get to make their presentations before the Prime Minister on January 11-12.

While all the participants will be given a digital certificate of participation, the best performer will be given a cash prize of ₹1,00,000 and the second-best performer will be awarded with ₹75,000. The third-best performer will be given ₹50,000, and the next top 100 participants will get a cash prize of ₹2000 each. The next top 200 participants will receive ₹1000 each.

On the quiz, Modi posted on X on Wednesday: "My young friends, there is an interesting Quiz, which will ensure you can be a part of the historic 'Viksit Bharat Young Leaders Dialogue' on January 12, 2025. *https://mybharat.gov.in* This is...for letting your innovative ideas be heard by the topmost levels of Government. It will be your indelible contribution to achieving our goal of a Viksit Bharat."

# Young Leaders Dialogue on Jan 11 to connect them with politics: PM

EXPRESS NEWS SERVICE
NEW DELHI, NOVEMBER 24

A 'VIKSIT Bharat Young Leaders Dialogue' will be held on January 11-12 in Delhi to coincide with Swami Vivekananda's 162nd birth anniversary (January 12), Prime Minister Narendra Modi announced in the 116th episode of his monthly "Mann Ki Baat" radio broadcast Sunday and said the initiative was part of efforts to connect youths having no political background with politics.

The event, which the PM called "Maha Kumbh" of young minds, will be held at Delhi's



Prime Minister Narendra Modi during the Odisha Parba celebrations, in New Delhi on Sunday. PTI

to work in the fields and for other tasks. Today, people of Indian origin in Guyana are leading the country in every field — be it politics, business, education or culture. The President of Guyana, Dr Irfan Ali, is also of Indian origin and is proud of his Indian heritage," he said.

The PM said that just like Guyana, there are lakhs of Indians in dozens of countries across the world. "Their ancestors have their own stories of decades; even those over 200-300 years ago. Can you be on the lookout for such stories of how Indian immigrants made their mark in different countries?" he said.

అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశానికి
పెరుగుతున్న సామర్థ్యం, చైతన్యాలకు చిహ్నం

# ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు



నేడు భారతదేశం విశ్వ బంధువుగా ప్రపంచానికి సరికొత్త భరోసాను ఇస్తోంది. శాంతి, చర్చలు, దౌత్యం గురించి భారతదేశం మాట్లాడినప్పుడు, ప్రపంచం మొత్తం శ్రద్ధగా ఆలకిస్తోంది. ఏ దేశమైనా సంక్షోభాన్ని ఎదుర్కొంటే, ఆ దేశానికి అండగా నిలుస్తూ మొదటగా భారతదేశమే స్పందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రదర్శిస్తున్న ఈ దార్శనికతను ప్రపంచ దేశాలు గౌరవిస్తున్నాయి. గత కొన్నేళ్లలో 12కు పైగా దేశాలు ప్రధాని నరేంద్ర మోదీని తమ అత్యున్నత పురస్కారాలతో పాటు అనేక ఇతర గౌరవాలతో ఘనంగా సత్కరించాయి. ప్రధాని నరేంద్ర మోదీ 2023లో నాలుగు అత్యున్నత గౌరవాలు అందుకోగా, 2024లో 6 అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. ఈ పురస్కారాలు తనకు లభించిన గౌరవం మాత్రమే కాదని, భారతదేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు, వారి సంస్కృతి, సంప్రదాయాలకు లభించిన గౌరవం అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు..

**2016:** సౌదీ అరేబియా అత్యున్నత గౌరవాన్ని అందుకున్న మొదటి ముస్లిమేతర నాయకుడు.

**2016:** ఆఫ్ఘనిస్తాన్ అత్యున్నత పౌర గౌరవాన్ని పొందారు.

**2018:** పాలస్తీనా అత్యున్నత గౌరవాన్ని పొందారు.

**2019:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అత్యున్నత పౌర గౌరవాన్ని అందుకున్నారు.

**2019:** మాల్దీవుల దేశం తమ అత్యున్నత గౌరవం నిషాన్ ఇజ్జుద్దీన్‌తో సత్కరించింది.

**2019:** బహ్రెయిన్ దేశం తమ అత్యున్నత గౌరవంతో సత్కరించింది.

**2020:** అమెరికా ప్రభుత్వ లెజియన్ ఆఫ్ మెరిట్ పురస్కారాన్ని అందించింది.

**2021:** భూటాన్ అత్యున్నత పౌర గౌరవంతో సత్కరించింది.

**2023:** పాపువా న్యూ గినియా దేశం తమ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ లోగోహు గ్రాండ్ కంపానియన్'తో ప్రధాని నరేంద్ర మోదీని గౌరవించింది.

**2023:** రిపబ్లిక్ ఆఫ్ ఫిజీ అత్యున్నత గౌరవమైన 'ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ'తో ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించింది.

**2023:** ఫ్రాన్స్ తమ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ హానర్స్'తో ప్రధానిని సత్కరించింది.

**2023:** ఈజిప్ట్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ను అందించారు.

**2024:** భూటాన్ అత్యున్నత జాతీయ పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ద డ్రక్ గ్యాల్పో'ను ప్రధాని అందుకున్నారు

**2024:** రష్యా అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్స్'ను స్వీకరించారు.

**2024:** గయానా దేశం తమ అత్యున్నత జాతీయ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'తో ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించింది

**2024:** డొమినికా అత్యున్నత జాతీయ పురస్కారం 'డొమినికా అవార్డ్ ఆఫ్ హానర్స్'తో ప్రధానిని సత్కరించింది

**2024:** నైజీరియా దేశం తమ జాతీయ పురస్కారం 'గ్రాండ్ కమాండర్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ ది నైజర్'తో ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించింది.


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI No. : DELTEL/2020/78829 December 16-31, 2024

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2023-25, WPP NO U(S)-94/2023-25, posting at BPC, Market Road, New Delhi-110001 on 13-17 advance Fortnightly (Publishing December 02, 2024, Pages - 56)

Editor in Chief
Dhirendra Ojha
Principal Director General,
Press Information Bureau, New Delhi

Published & Printed by:
Yogesh Kumar Baweja,
Director General, on behalf of
Central Bureau Of Communication

Published from:
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003

Printed at
Kaveri Print Process Pvt. Ltd.
A-104 Sector-65,
Noida-201301 U.P.

Telugu
Vol. 5 Issue 12